ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(పన్నెండవ సమావేశము: ఇరవైనాల్గవ రోజు)

మంగళవారం, 21 మార్చి, 1989

(సభ ఉదయం 8–30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

## సభా కార్యక్రమము

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట) — మొన్న ఎగ్గికల్చరు మినిష్టరు గారు ఎగ్గికల్చరు స్టూడెంట్స్ విషయంలో ఒక స్టేట్‌మెంటు ఇస్తామని చెప్పారు. ఆ స్టేటుమెంటు ఇవ్వకముందే హాస్టల్ నుంచి వారిని తీసేస్తున్నారు. యూనివర్సిటీకి కూడా సంబంధం లేని ఇష్యూ. కొంచెం, ఆ స్టేటుమెంటు ఇచ్చేవరకు అయినా ఆపాలని చెప్పండి.

మిస్టర్ స్పీకర్ :— క్వశ్చన్ అవర్ తరువాత.

## ప్రశ్నలు—వాగ్రూప సమాధానములు

### జనతా వస్త్రాలు

221—

* 10026—సర్వశ్రీ పి. జనార్దన్ రెడ్డి (కైరతాబాద్) కె రాంభూపాల్‌రెడ్డి (పాణ్యం) :— చిన్నతరహా, నీటిపారుదల మరియు జవుళి శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) భారత ప్రభుత్వం ఊహించిన ప్రకారం జనతా వస్త్రాల సరఫరా ఆకు పచ్చ కార్డు కలిగియున్న వారికి మాత్రమే ఉద్దేశించింది కాదన్న విషయం వాస్తవమేనా;

(ఆ) 1988 వ జూన్ చివరకు ఆప్కోలో ఎంత పరిమాణంగల జనతా వస్త్రాల విల్వ వున్నది;

*An asterisk before the name indicates confirmation by the Member

(ఇ) ఆదాయ పరిమితితో నిమిత్తం లేకుండా వినియోగదారులందరికి జనతా వస్త్రాలను సరఫరా చేయుటకు ప్రభుత్వం యోచిస్తుందా ?

చిన్న తరహా సాగునీటి శాఖ, జవుళి శాఖ మంత్రి (శ్రీ జి. నాగిరెడ్డి):–

(అ) జనాభాలోని పేదవర్గాల వారికోసం చేనేత జనతా వస్త్రాలను ఉద్దేశించడం జరిగింది. కేంద్రప్రభుత్వం కూడా జనతా వస్త్రాలను ఆదాయం/భూపరిమితిని పరిగణనలోకి తీసుకొని ఉద్దేశించబడిన వారికే అమ్మాలని సూచించింది.

(ఆ) 30-6-1988 తేదీనాటికి ఆప్కోవద్దఉన్న జనతావస్త్రాల నిల్వ ఈ క్రింది విధంగా ఉంది

| | | |
|---|---|---|
| 1. | జనతా చీరలు | 8,46,933 |
| 2. | జనతా పంచెలు | 15,68,011 |

(ఇ) లేదండీ.

శ్రీ పి. జనార్థన్ రెడ్డి :–అధ్యక్షా, సెంట్రల్ గవర్నమెంటు తరపున ఇచ్చే జనతా బట్టలు ఎంత ఇన్‌కం సీలింగు ఉన్నవారికి ఇవ్వాలని ఉందని అడగడం జరిగింది. సరైన సమాధానం చెప్పలేదు. కేవలం గ్రీన్ కార్డు హోల్డర్స్‌కు మాత్రమే ఇస్తున్నారు. యెల్లో కార్డు వారికి ఇవ్వడం లేదు. అలాంటివి సెంట్రల్ గవర్నమెంటు నుంచి కండిషన్స్ ఉన్నాయా ? వీటిని ఆప్కో, సైడ్‌కాన్, హాకా, సివిల్ సప్లయిస్‌లో అమ్ముతున్నారు. ఎక్కడ ఎంత స్టాకు ఉన్నదో చెప్పలేదు. వాటి డిటేయిల్స్ ఇవ్వాలని మంత్రిగారిని కోరుతున్నారు. జనతా వస్త్రాల పథకం మొదలుపెట్టినప్పటి నుంచి మన రాష్ట్రప్రభుత్వానికి కేంద్రప్రభుత్వం కేటాయించిన బట్ట ఎంత ? ఈ కోటాను మొత్తం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉపయోగించిందా లేదా ? ఒక జత చీర ధోవతికి భారత ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ ఎంత ? రాష్ట్రప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ ఎంత ?

శ్రీ జి. నాగిరెడ్డి :–సార్, చేనేత కార్మికులకు తగిన ఉపాధి కల్పించడం తరువాత దారిద్ర్య రేఖకు దిగువనున్న పేదవారికి బట్టలు అందించడం వారి కొనుగోలు శక్తి లిమిట్స్‌లో ఇది కేంద్రప్రభుత్వం చేపినటువంటి సూచన. ఆ సూచన ప్రకారంగా రాష్ట్రప్రభుత్వం పేదవారికి .....

శ్రీ పి. జనార్దనరెడ్డి :–పేదవారు అంటే ఏమిటి ? సెంట్రల్ గవర్నమెంటు డిఫినిషన్ ఉన్నదా ? రూ. 500 ఆదాయం ఉన్నవారికి ఇవ్వాలని ఏమైన సెంట్రల్ గవర్నమెంటు చెప్పిందా ?..... ..

శ్రీ జి. నాగిరెడ్డి :–కేంద్రప్రభుత్వం నిర్దేశించింది. ఆదాయం–భూమి వారికి ఉన్న పరిమితులను బట్టి యీ జనతా గుడ్డలను సప్లయి చేయాలని నిర్దేశించింది. ఆ నిర్దేశిత సూత్రాల మేరకు రాష్ట్రప్రభుత్వం కూడా తన పాలసీని మార్చుకొని పచ్చ కార్డు వారికి మాత్రమే సప్లయి చేస్తున్నారు. భారత ప్రభుత్వం సబ్సిడి రు. 29.97 పైసలు జనతాబట్టలి మీద ఇస్తున్నది. రాష్ట్రప్రభుత్వం రు. 9.20 పైసలు జనతా మీద సబ్సిడి ఇస్తున్నది. పంపిణిలో రాష్ట్రప్రభుత్వం 2.48 పైసలు, నూలు మీద 2.50 పైసలు మొత్తం రాష్ట్రప్రభుత్వం రు. 14 సబ్సిడి ఇస్తున్నది. యావత్తు

దేశంలో జనతా బట్టలు, చీరలు డిస్ట్రిబ్యూషన్‌లో మనరాష్ట్రం ప్రథమ స్థానాన్ని ఆక్రమిస్తున్నది. ఈ సబ్సిడీ పథకం దేశంలోని ఇంకేరాష్ట్రంలో కూడా అమలు జరగడం లేదు. వెస్ట్ బెంగాల్‌వారు మూలు మీద కొంత సబ్సిడీ ఇస్తున్నారు. కర్నాటకలో ఇప్పుడు సబ్సిడీ యివ్వడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ పథకం మనరాష్ట్రంలో సక్సస్ అయింది. కేంద్రప్రభుత్వం కూడా ఆంధ్రప్రదేశ్‌లో అమలు పరిచిన విధానం బాగా ఉన్నదని చెప్పి దీనిని అనుసరించండని ఇతర రాష్ట్రాలకు డైరెక్షన్ ఇవ్వడం జరిగింది. కేంద్రం ఇస్తున్న సబ్సిడీతో, రాష్ట్రం ఇస్తున్న సబ్సిడీ ఎంత అనేది కాదు. అసలు కేంద్రం ఇస్తున్న సబ్సిడిని రాష్ట్రం పూర్తిగా వినియోగించుకుని ఈ పథకాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్నందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని అభినందించి చాల్సి ఉంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. జనార్థన్ రెడ్డి :–ఇప్పటివరకు సెంట్రల్ గవర్నమెంటు ఇచ్చిన సబ్సిడీ ఎంత? రాష్ట్రప్రభుత్వం దాన్ని ఎంత వినియోగించిందని అడుగుతున్నాను. తరువాత స్టాకు గురించి చెప్పడం జరిగింది. ఆప్కోవద్ద ఉన్న జనతా వస్త్రాల నిల్వ మాత్రమే చెప్పారు. పేడ్‌కాన్, హోకా, ఆప్కో, సివిల్ సప్లయిస్ వారి దగ్గర ఎంతెంత స్టాకు ఉన్నదని అడిగాను. ఇక్కడ స్టాకు సేల్స్ కాకముందే, కాంట్రాక్టర్సును, కెండర్స్‌ను, నామినల్ మీద ఇచ్చేసి గవర్నమెంటు అక్కడ షాపు దగ్గరికి స్టాకు పంపడం జరిగింది. ట్రాన్స్‌పోర్టులో కూడా కుంభకోణం ఉన్నది. స్టాకు అక్కడక్కడ షాపులలో ఉండగా పంపడం జరిగిందా, లేదా? సెంట్రల్ గవర్నమెంటు ఇచ్చిన సబ్సిడీని ఎంత మీరు వాడుకున్నారు?

శ్రీ జి. నాగిరెడ్డి :–ఆప్కోగాని, ఇతర అన్ని సంస్థల ద్వారా 1984–85లో 29 లక్షల 49 వేలు, 1985–86లో 40 లక్షల 44 వేలు, 1986–87లో 31 లక్షల 9 వేలు, 1987–88లో 38 లక్షల 32 వేలు, 1988–89లో 43 లక్షల 75 వేల జనతా బట్టలు అని నేను మీకు మనవి చేస్తున్నాను.

శ్రీ పి. జనార్థన రెడ్డి :–అధ్యక్షా, నేను అడిగిన దానికి సరియైన జవాబు రాలేదు.

మిస్టర్ స్పీకర్ :–మీరు ప్రశ్న ఒకసారి చదవండి, సరియగు జవాబు వచ్చింది.

శ్రీ పి. జనార్ధన రెడ్డి :–సెకండ్ క్వశ్చన్‌లో స్టాక్ గురించి అడిగాను.

మిస్టర్ స్పీకర్:–ఇప్పటికే 10 నిమిషాలు గడిసిపోయింది. ఇంకా క్వొశ్చన్ కావాలంటే ఎలా?

శ్రీ డి. కె. సమరసింహా రెడ్డి (గిద్దాలూర్) :–అధ్యక్షా, వారి ప్రశ్నలూ సమాధానానికి సమన్వయం కుదరడం లేదు.

మిస్టర్ స్పీకర్ :–ప్రశ్న ఒకసారి చదవండి.

Whether it is a fact that the supply of janatha cloth as envisaged by Government of India is not meant only for Green Card Holders, that he has answered. Then the quantity of stock of janatha cloth held by APCO, which he has answered. Then whether the Government consider to supply janatha cloth to all consumers irrespective of income ceiling .....

శ్రీ డి. కె. నరసింహా రెడ్డి :—అది ప్రశ్న. ఆదాయ పరిమితితో సంబంధం లేకుండా వినియోగదారులందరికి జనతా వస్త్రాల సరఫరాను ప్రభుత్వం అనుమతిస్తుందా? దానికి లేదండి అన్నారు. కేంద్ర ప్రభుత్వం యొక్క నిర్దేశిక సూత్రాల ప్రకారము అందరికి యివ్వండి అనే పద్ధతి వున్నది. ఆ డైరెక్షనును మీరు డివియేట్ చేస్తున్నా రనేది సభ్యుని ప్రశ్న. దానికి జవాబు చెప్పండి. రూ. 29 సబ్సిడి యిస్తే దాన్ని రూ 9 చేసి, యిష్టం వచ్చినట్లు రూల్సు మారుస్తే ఎట్లా?

Chief Minister (Sri N. T. Rama Rao):—Sir, it has been a known fact that the Government is giving sarees to weaker sections and others only to those whose income is less than Rs. 6,000 per annum. That has been the specified policy of the Government and they have been distributing accordingly — to the people eligible getting income less than Rs. 6,000 p.a.

(Interruption)

Mr. Speaker:—We are also running short of time. If you go on like this .....

శ్రీ పి. జనార్ధన రెడ్డి :—అధ్యక్షా, జవాబు సరిగా రాలేదు.

మిస్టర్ స్పీకర్ :—మీ దృష్టిలో జవాబు రాలేదు. మంత్రిగారి దృష్టిలో సమగ్రంగా జవాబు వచ్చింది.

శ్రీ పి. జనార్దన్ రెడ్డి :—మీ దృష్టిలో జవాబు వచ్చిందా?

Mr. Speaker:—One thing you should know is that we are running short of time. What is that important question please tell me? Every question is important here.

శ్రీ కె. ప్రభాకరరావు (అమలాపురం) :—అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న.

Mr. Speaker:—Every question is important.

శ్రీ కె. ప్రభాకరరావు :—అధ్యక్షా, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా డైరెక్షన్స్ ఏమిటి?

శ్రీ జి. నాగిరెడ్డి :—భారత ప్రభుత్వం యిచ్చిన నిర్దేశకత్వంలో ఆ వ్యక్తికి వున్న భూ పరిమితిని బట్టి లేదా ఆ వ్యక్తికి వున్న ఆదాయాన్ని బట్టి వేదవారికే ఈ సౌకర్యం కల్పించాలని వున్నది.

శ్రీ కె. ప్రభాకరరావు :—ఇన్‌కం ఎంత ఉండాలి?

శ్రీ జి. నాగిరెడ్డి :—వేదవారికే యివ్వాలనే పూర్తి నిర్దేశకత్వం కేంద్ర ప్రభుత్వం నుండి వున్నది. చేనేత పని వారికి పని కల్పించడం అనేది కూడా ఒక సూచన వేద వారికి మాత్రమే యివ్వాలనేది రెండవ సూచన. ఈ రెండు సూచనలకు కట్టుబడి రాష్ట్రప్రభుత్వం యొక్క పాలసీ రూపుదిద్దుకుంది.

Sri N. T. Rama Rao:—As per the Central Government directions, the State Governments should work out a time bound programme to ensure by the end of VII Plan period at least 70% of the janatha cloth is sold out to the target group in the rural areas and the rest in urban areas according to their holding income criteria. Keeping this in view, the State Government has decided to supply subsidy janatha sarees and dhoties to green card holders — bearly 99.22 lakhs whose annual income is less than Rs. 6,000, as I have already informed you. So, this is the fixed criteria — the same thing.

శ్రీ పి. జనార్ధన రెడ్డి :—అధ్యక్షా, సెంట్రల్ గవర్నమెంట్ ఫిక్స్ చేయ లేదు. స్టేట్ గవర్నమెంటే ఫిక్స్ చేసింది.

శ్రీ యన్. టి. రామారావు :—మాకు అనుమతి యిచ్చారు, మేము చేశాము.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి (కరూర్):— అధ్యక్షా, రాష్ట్రప్రభుత్వం జనతా చీరలన్నైన అయితేనేమి జనతా పంచల పైన అయితేనేమి యిస్తున్న సబ్సిడీ పథకాన్ని ఏ వుద్దేశంతో అయితే చేబట్టారో, అటువంటి పేదవారికి యివి అందడం లేదు. సభ దృష్టికి ఒక ముఖ్యవిషయం తీసుకు వస్తున్నాను. ప్రతి వారం లారీల లోడ్లకొద్ది పంచలు, చీరలు హర్యానా నుండి హైదరాబాదుకు వస్తూ హైదరాబాదు నుండి హర్యానా రాజస్థానులకు వెడుతున్నాయి. అక్కడి నుండి మనకు అవి లుంగీలు, బెడ్‌షీట్స్ రూపంలో, మదీనా హోటల్ వెనుక అమ్ముతున్నారనేది ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? చీరలు రాజస్థాన్ నుండి ప్రింట్ అయి వచ్చి డ్రెస్ మెటీరియల్‌గా మన రాష్ట్రంలో తిరిగి అమ్ముతున్నారు. రాష్ట్రం నుండి వారానికి లోడ్‌కు 7 వేల జతల పైన హర్యానా, రాజస్థాన్‌లకు పోతున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? నా దగ్గర ప్రూవ్ చేయడానికి తగిన సాక్ష్యాధారాలున్నాయి.

శ్రీ యన్. టి. రామారావు ;—అధ్యక్షా, వారి దగ్గర వివరాలు వుంటే, తమ ద్వారా యిస్తే, చూస్తాము గ్రీన్ కార్డు హోల్డర్సుకే జనతా చీరలు, పంచలు యిస్తారు. దురదృష్టవశాత్తు సంక్షేమ కార్యక్రమం దుర్వినియోగమైతే, మనందరి బాధ్యతగా, మీకు తెలుస్తే నాకు తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.కోఆపరేటివ్స్‌లో ఈ విధానం స్పెసిఫిక్‌గా ఏర్పాటు చేయబడింది. ఎవరైతే శ్రామికులు, కార్మికులు. మగ్గం మీద నేస్తున్నారో, మాస్టర్ వీవర్స్‌లో జోక్యం లేకుండా, వారికే పూర్తిగా ప్రతిఫలం అందబడాలి అనేది ప్రభుత్వ విధానంగా మన సభ్యులకు తమ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :—అధ్యక్షా, హైదరాబాదులోని * * *ముఖ్యంగా మిడిల్‌మెన్‌గా చేయడం జరుగుతోంది. ప్రతి వారం లారీల లోడ్లు వస్తున్నాయి. డూప్లికేట్ సీల్స్ తయారు చేస్తున్నారు. ఈ విషయంలో ఒక పెద్ద రాకెట్ వుంది.

Mr. Speaker:—Why do you say the entire community? You might say middle-men or blackmarketeers. So many things you can say.

Sri V. Ramabhupal Chowdary:—I will call it middle-men or black-marketeers. I am here to prove.

Mr. Speaker:—It should not go on record .....

*** Expunged as ordered by the Chair.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— అధ్యక్షా, ప్రతి వారం లారీ లోడ్‌లో, 7000 జతలపైన జనతా వంచలు, చీరలు హర్యానా, రాజస్థాన్ రాష్ట్రాలకు వెడుతూ, అనే తిరిగి అంగీలు, బెడ్‌షీట్స్ ఫారంలోను, శారీస్, డ్రెస్ మెటీరియల్స్ ఫారంలోను మన రాష్ట్రానికి వస్తే మనం కొంటున్నాము. ఈ విషయాలు ప్రభుత్వ దృష్టికి వచ్చాయా? పేదప్రజలకోసం ఏర్పాటు చేయబడిన ఈ పథకం, పేద ప్రజలకు అందడం లేదనేది ప్రభుత్వం గుర్తించిందా? ఇప్పటికైనా తగు ఎంక్వయిరీ చేయిస్తారా?

Sri N. T. Rama Rao:—Government will take appropriate steps

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :— అధ్యక్షా, సిబి సిఐడి ఎంక్వయిరీ వేయమనండి. ఇందులో పెద్ద రాకెట్ వుంది.

Mr. Speaker:—Government will enquire into all these things and how they have been distributed. Government has already stated that immediately the matter will be enquired into and those guilty will be punished.

శ్రీ పి. జనార్థన్ రెడ్డి :— ఇంత చెప్పినా, గవర్నమెంట్ కన్సిడర్ చేస్తుంది అంటే ఎట్లా?

శ్రీ కె. రాంభూపాల్ రెడ్డి :— అధ్యక్షా, భారత ప్రభుత్వం మూడు వంతులు సబ్సిడీ భరిస్తున్నప్పుడు, రాష్ట్ర ప్రభుత్వం తమ కార్యక్రమంగా ప్రకటించడంలో అర్థం ఏమిటి? మన రాష్ట్రంలో కోటికిపైగా ఆకుపచ్చ కార్డులు ఉంటే, 30 లక్షల మందికే పరిమితం చేయడానికి కారణం ఏమిటి? స్టాకు తగినంతగా వుండడం లేదా? రాష్ట్ర ప్రభుత్వం చేనేత వస్త్రాలకు ఏకౌంట్ వరకు నేరుగా ఇవ్వచ్చునని నిర్ణయించింది? ఈవిధంగా మన రాష్ట్రంలో ఎకౌంట్ వరకు ఉత్పత్తి జరుగుతున్నది? అందుకు కారణాలు ఏమిటి? ప్రస్తుతం ఏ కౌంట్ వరకు ఉత్పత్తి జరుగుతున్నది? కౌంట్‌ను 60 కి పెంచే విధానం వుందా? చేనేత కార్మికులకు ఉపాధిని కల్పించే ఆలోచన ప్రభుత్వం చేస్తుందా?

శ్రీ యస్. టి. రామారావు :— అధ్యక్షా, కేవలం మనం కేంద్రప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వం అనుకుంటున్నాము. కాని అన్నిప్రభుత్వాలూ దేశానికి సంబంధించినవే. రాష్ట్ర ప్రభుత్వాలు బలంగా వుంటేనే కేంద్రప్రభుత్వం బలంగా వుంటుంది. రాష్ట్రాలు బలహీనంగా వుంటే, కేంద్రం కూడా బలహీనంగానే వుంటుంది. కాబట్టి పేదరికం నిర్మూలించాలి అనేది కేంద్ర ప్రభుత్వ విధానమే కాదు, ఈనాడు రాష్ట్ర ప్రభుత్వ విధానం కూడా పేదరికం నిర్మూలించాలి. సమసమాజం స్థాపింప చేయాలి అనే ఉద్దేశంతో కృషి చేస్తున్నామని మనవి చేస్తున్నాము. కేంద్ర ప్రభుత్వం రూ. 12 కోట్ల 82 లక్షలు యిస్తే రాష్ట్ర ప్రభుత్వం రూ. 4 కోట్ల 65 లక్షలు, మేమూ ప్రజల సొమ్మే యిచ్చాము. కాబట్టి అమలు చేసే వారం మేము.

ఉ 8-50 ఇది మన స్కీము. ప్రజల స్కీము. ప్రజాస్వామ్య సిద్ధాంతపరంగా ప్రజలకు చెందేది కాబట్టి వారి వారసత్వం వారు ఇవ్వడం లేదు. మా వారసత్వం మేము ఇవ్వడం లేదు. దేశ ప్రజలకు అంకితం చేయబడిన పాపులర్ స్కీము ఇది. కనుక ప్రజలతోనే పంచుకోవడం జరుగుతుంది.

శ్రీ కె. ప్రభాకరరావు :— రాంభూపాల్‌రెడ్డి గారి ప్రశ్నకు సమాధానం రాలేదు. ఒక కోటి కార్డులు ఉంటే 30 లక్షల చీరలే సప్లయి చేయడం జరుగుతోంది. చీరలు లేకనా, లేక ప్రజలు తీసుకోకా?

(ఇంటరప్షన్)

శ్రీ జి. నాగిరెడ్డి :— ఉన్న ఉత్పత్తిని బట్టి పంపిణీ విధానం మలచబడుతుంది. 1989 ఫిబ్రవరినాటికి ఆప్కోలో కేవలం రు. 2 కోట్ల విలువ గల స్టాక్ మాత్రమే నిలువ ఉంది. 30–6–1988 నాటికి రు. 6.50 కోట్ల స్టాక్ ఉంటే, ఇప్పుడు రు. 2 కోట్ల విలువ గల స్టాక్ ఉందంటే స్టాక్స్ తగ్గిపోయినట్లు కాదా? సేల్స్ అనుకున్న దానికంటే ఎక్కువగా ఉన్నాయి. 1 కోటి మంది గ్రీన్ కార్డ్ హోల్డర్స్ ఉన్నారు. వారందరికి పంపిణీ చెయ్యాలంటే ఇప్పటికిప్పుడే సాధ్యం కాదు. వచ్చే సంవత్సరం 60 లక్షల మంది గ్రీన్‌కార్డ్ హోల్డర్స్‌కి జనతా చీరలు సప్లయి చేయాలనే టార్గెట్ ఈ ప్రభుత్వానికి ఉంది. ఒకటి, రెండు సంవత్సరాలలో కోటి మందికి సప్లయి చేయాలని ప్రభుత్వ ఉద్దేశము. ప్రభుత్వ అంతిమ లక్ష్యం పేద, బడుగు వర్గాల వారికి సహాయం చేయడమేనని తెలియ చేస్తున్నాను.

శ్రీ వి. శ్రీరాములు (వర్ధన్నపేట) :— ఈ జనతా వస్త్రాల విషయంలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు సబ్సిడీలు ఇస్తున్నాయి. లెక్కలు చూపారు. 1987–88లో కేంద్ర ప్రభుత్వం మనకు 50 మిలియన్స్ మీటర్లు జనతా వస్త్రాలకు గాను కేటాయిస్తే, మనం వాడుకున్నది 40 మిలియన్ మీటర్లు. అంటే 50 లక్షల జతలు తయారు చేయడానికి అనుమతిని ఇస్తే, 38 లక్షల జతలే తయారు చేశారు. ఒకవైపున పని లేక ఆకలి చావులు ఉన్నాయి. ఇచ్చిన స్కీము పూర్తిగా వినియోగించలేదు. దాంతో రు. 2 కోట్లు వేజెస్ మనం నష్టపడ్డాము. కేవలం సొసైటీల ద్వారా నేయించాలనే ఆలోచనతో చేస్తున్నారు. నాన్ సొసైటీలకు, హెక్కుసైల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కి, ఇండివిడ్యువల్ వీవర్స్‌కి ఇచ్చి నేయిస్తే ఇచ్చిన టార్గెట్‌ని ఉపయోగించుకోగలిగేవారము. ఉన్న వస్త్రాలను అమ్మలేకపోతున్నారు. ఇప్పుడు చౌకధర దుకాణాల ద్వారా అమ్ముతున్నారు. ఒక సంవత్సరం క్రితం ఆప్కో వారి వర్కర్స్ వెళ్లి మండల కేంద్రాలలో స్టాల్ పెడితే క్యూలో నిలబడి కొనుక్కునేవారు ఇప్పుడు చౌక ధరల దుకాణాలకు, ఇచ్చిన తరువాత అంతగా అమ్మకాలు లేవు. చౌక ధరల దుకాణాలకు బియ్యం, చక్కెరవంటి వాటికి వెడతారు కాని బట్టల కోసం ఎక్కువ వెళ్లరు. చౌక ధరల దుకాణంలో అమ్మకాలకు ఇచ్చిన తరువాత, వీటికి 8 శాతం కమీషన్ ఇస్తున్నారు. ఆప్కో వర్కర్స్‌కి 1 శాతము కమిషను యిచ్చేవారు 1 శాతం కమిషన్ ఇచ్చిన, క్యూలో నిలబడి బట్టలు కొనుక్కునేవారు. అదే 8 శాతం కమీషన్ ఉన్నా అమ్మకాలు సరిగ్గా లేవు. కనుక వున: పరిశీలించి తిరిగి ఆప్కో వారికే 2 శాతం కమీషన్ అన్నా ఇచ్చి ప్రోత్సహించి మండల కేంద్రాలలో స్టాల్‌ఫైం ఆప్కో పోరూంలను ఏర్పాటు చేస్తే సేల్స్ ఉంటాయి.

శ్రీ జి. నాగిరెడ్డి :— హెక్కుసైల్స్ కార్పొరేషన్ అయినా, ఏ సేల్స్ కౌంటర్స్ అయినా హెయిర్ ప్రైజ్‌షాప్స్ అయినా 8 శాతం కమీషన్ ఇస్తున్నాము. హెయిర్—

క్లైన్ షాప్స్‌కి ఎందుకు ఇచ్చామంటే, పేదల గుమ్మం వద్దకే అందించాలని. సెంట్రల్ గవర్నమెంటు స్టేట్ గవర్నమెంటు పాలసీ 75 శాతం జనతా స్టాక్స్ గ్రామీణ ప్రాంతాలలో అమ్మాలని ఉంది. గ్రామీణ ప్రాంతాలలో ఆప్కో సేల్స్ కౌంటర్స్ కాని మిగతా కౌంటర్స్ కాని అన్ని చోట్లా ఉండవు. కనుకనే చౌక దరల దుకాణాలకు ఇవ్వడమైంది. ఉపాధి గురించి శ్రీరాములుగారు అడిగారు. పేదప్రజానికం ఉపాది గురించి 40 వేల మగ్గాల మీద 1 లక్ష 20 వేల మంది జనతా వస్త్రాలను తయారుచేయడానికి అవకాశం కల్పించడం జరుగుతోంది. శ్రీరాములు గారు 1987–88 లో కేంద్రం 50 మిలియన్ మీటర్లకు అనుమతినిస్తే 40 మిలియన్ మీటర్లు మాత్రమే వాడుకున్నారని అన్నారు. కాని వారు చెప్పింది 1986 కి సంబందించి నేను ఈ సంవత్సరం గురించి చెబుతున్నాను. 51 లక్షలు జతలు యిస్తే మనం 60 లక్షలు జతలు తయారు చేశాము అంటే 9 లక్షలు జతలు ఎక్కువగా ఇచ్చామని గుర్తించాలి. వచ్చే సంవత్సరానికి ప్రభుత్వం లక్ష్యాన్ని చేరుకోగలదని విశ్వసిస్తున్నాము.

డా. ఎన్. చంద్రమోళి (చీరాల) :– చేనేత పరిశ్రమలో జనతా వస్త్రాల తయారీ రెండు రకాలుగా ఉపయోగిస్తుంది. చేనేత కార్మికులకు జీవనోపాధి పేదప్రజలకు చౌక దరలకు వస్త్రాలు అందచేయడం జరుగుతుంది. పేదప్రజలు తమకు ముతక రకాలు అందుతున్నాయి అనే భావన లేకుండా 60 నెంబరు వస్త్రాలు యివ్వాలి 60 నెంబరు మగ్గాలు ఏర్పాటు చేస్తే బాగుంటుంది. క్రొత్త డిజైన్స్ పెట్టి అందరిని ఆదుకోవాలని ఉద్దేశించినట్లు ముఖ్యమంత్రి గారు చెప్పారు. దానికి సెంట్రల్ గవర్నమెంటు క్లియరెన్స్ కావాలి అందుకు ప్రయత్నించారా ? 60 నెంబరు రకాలైతే బాగా అమ్ముడుపోతాయి.

శ్రీ జి. నాగిరెడ్డి :– వారి సూచన పరిశీలిస్తాము.

శ్రీ డి. కె. నమరసింహారెడ్డి :—దేశవ్యాప్తంగా పేదప్రజలందరికి కూడా జనతా వస్త్రాలు పంపిణీ చేసే విధానంలో ఇన్ని మీటర్లబట్ట రాష్ట్రప్రభుత్వాలు వాడుకొని పేదలకు సరఫరా చేస్తే, ఇంత సబ్సిడీ అని ముఖ్యమంత్రిగారు కాని. మంత్రి గారు కాని చెప్పిన ప్రకారం చీరెలకు, ధోవతులకు రు. 29 చొప్పున, కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం రు. 9 మరియు రు. 14 చొప్పున యిస్తుంది అన్నారు. ఆ వివరాలలోకి పోను. కాని ఇస్తున్న సబ్సిడి విషయంలో దుర్వినియోగం జరుగుతోంది. ఈ సబ్సిడి సక్రమంగా పేదలకు పంపిణి కావడం లేదు. ఈ రోజు ఇదే విషయంలో ఇక్కడ నుంచే తక్షణం ముఖ్యమంత్రి గారు సి. బి. సి. ఐ. డి. అధికారులను చార్మినార్ వెనుక గల మదీనా వద్ద జరిగే బాగోతం ఎంక్వయిరీ చేస్తే, ఆ బట్టలు ఎక్కడ నుంచి వస్తున్నాయి అనేది సభ ముగింపు లోగానే బయటపడే అవకాశం ఉంది. దానికి ముఖ్యమంత్రి గారు సిద్ధపడి వెంటనే సి. బి. సి. ఐ. డి. వారిని ఆదేశించమనండి.

శ్రీ ఎన్. టి. రామారావు :—ఏదయినా వరే కరప్షన్ ఎక్కడయినా ఉంటే నిరోధించడమే మన ఆదర్శం. కొబట్టి గౌరవ సభ్యులు చెప్పినట్లుగా సి. బి. సి. ఐ. డి. వాళ్ళారా తక్షణమే పరిశీలన చేసి చర్య తీసుకుంటాము.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి ;— అఫ్‌గ్రేడ్ సర్. మేము అడిగినట్లుగా మీరు పి: బి. సి. ఐ. డి. ద్వారా పరిశీలన చేయిస్తానడం చాలా సంతోషంగా ఉంది.

మిస్టర్ స్పీకర్ ;— అది కూడా తక్షణమే.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి ; — వెరి గుడ్. వుయ్ వుడ్ లైక్ ఇట్ సర్. కాని వారు స్టాక్సు గురించి చెప్పారు. ఒక్క ఆస్పో వాళ్ళి దగ్గర ఉన్న స్టాకు గురించి మంత్రిగారు చెప్పారు. ఫెడ్‌కాక్, సివిల్ సప్లయిస్, మిగాతా కొన్ని కొన్ని సబ్సిడీ వస్త్రాల పంపిణీ వ్యవస్థలలో ఉన్న నిలువల సంగతి ఏమిటి? అలాగే హాకాలో కూడా కొన్ని నిలువలున్నాయి. ఈ నిలువలకు సంబంధించి ఏ ఎకౌంట్‌కు సంబంధించినవి ఎన్నెన్ని ఉన్నాయి? చంద్రమవుళి గారు వేసిన ప్రశ్న చాలా సమంజసమయింది. 60 కౌంట్‌కు పైచి యుతక నూలు అనే మాట లేకుండా పెంచి చేయడానికి ప్రభుత్వం ఏమయినా చర్య తీసుకుంటుందా?

మిస్టర్ స్పీకర్ ;— డిటెయిల్స్ అన్ని టేబుల్ మీద పెట్టండి. ఫైన్ క్వాలిటీ గురించి ఆలోచిస్తున్నారా?

శ్రీ జి. నాగిరెడ్డి ;— క్వాలిటీ గురించి ఇప్పుడు చాలా సమర్థవంతంగా నిర్వహించబడుతోంది. క్వాలిటీ పెరిగింది కాబట్టే సేల్స్ పెరిగింది. స్టాక్స్ తరిగిపోయాయి. క్వాలిటీ తప్పకుండా మెయిన్‌టెయిన్ చేస్తానని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీమతి పి. మణెమ్మ (పెనుగొండ) ;— జనతా వస్త్రాల గురించి వాటి పైన మేము చాలా మాట్లాడాలి అనుకొన్నాము.

మిస్టర్ స్పీకర్ ;— ఈరోజు చర్చలలో మీకు అవకాశం ఉంది. చాలా క్షుణ్ణంగా మాట్లాడండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నకిరేకల్) ;— ఇప్పుడు మంత్రిగారు చెప్పిన దానిలో నాకు ఒక విషయం అర్థం కాలేదు. 29 రూపాయలు కేంద్ర ప్రభుత్వం ఒక జత దోవతుల మీద ఇస్తున్నది. మీరు 14 రూపాయలు ఇస్తున్నారు. మొత్తం 43 రూపాయలు అయింది. ఈ 43 రూపాయలకు ఉచితంగా ఇవ్వవచ్చు కదా? మీరేదో సగం ధర అని చెబుతున్నారెందుకో నాకు అర్థం కావడం లేదు. 43 రూపాయలకు ఒక దోవతి లేక చీర ఇవ్వలేకుండా ఉన్నాము ఎందుకు కోటి కార్డులకు నేయించవలసి ఉండగా, 43 లక్షలకు నేయించిన దానిలో 8లక్షల చీరలు దోవతులు ఎందుకు నిలువ ఉన్నాయి? ఆప్కో నేయించినటువంటి జనతా దోవతులకు దాదాపు 15 రూపాయలు ఇస్తున్నది. హెక్స్‌టైల్ కార్పొరేషన్ నేయించిన వాటికి 18 రూపాయల కూలీ ఇస్తున్నది. ఈ రెండిటి మధ్య మూడు రూపాయల వ్యత్యాసం ఉండడానికి కారణం ఏమిటి?

శ్రీ జి. నాగిరెడ్డి ;— ఈ 14 రూపాయలు స్టేట్ గవర్నమెంటు ఇచ్చేది, రు. 29.97 సెంట్రల్ గవర్నమెంటు ఇచ్చేది కలిపితే వచ్చే మొత్తం ఈ అర రేటుకు సరిపోతుంది. ఒకటి, అలా మిగిలితే పబ్లిసిటీకి, పంపిణీకి వీటన్నిటికి ఉపయోగించుకొనే పరిస్థితి సరిపోతుంది. పోతే ఈ 15 రూపాయలకు చీర, పంచెకు

9 రూపాయలు లక్ష్మల్లాల కార్పొరేషన్ వాళ్ళు ఇస్తున్నారు. దాన్ని కూడా సద్వినియోగం చేసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఏరియాలను చేస్తున్నామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :– ఇప్పుడు ప్రభుత్వం స్త్రీలకేమో చీర ఇస్తున్నది. జాకెట్ ఇవ్వడం లేదు. పురుషులకు దోవతి ఇస్తున్నది. షర్ట్ ఇవ్వడం లేదు. హాఫ్ ఎ ఫ్యాబిటి ఏమయినా ఎంకరేజ్ చేస్తున్నారా ఈ ప్రభుత్వం? అవి కూడా ఇవ్వడానికి ఏమయినా ఆలోచన చేస్తారా?

మిస్టర్ స్పీకర్ :– మీ సజెషన్ చాలా బాగుంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :– షర్ట్ ఇవ్వకుండా దోవతి ఇవ్వడం, స్త్రీలకు జాకెట్ లేకుండా చీర ఇవ్వడం ఏమిటి? ఇవ్వడానికి తప్పని ఆలోచన చేస్తారా?

మిస్టర్ స్పీకర్ :– ఇటీజ్ వర్త్ కన్సిడరేషన్.

Sri Nagi Reddy ; – We will consider it.

గన్నవరంలో ఎలక్ట్రానిక్ ఏన్సిల్లరీ యూనిట్లకై భూమి కేటాయింపు

222–

* 10218 – సర్వశ్రీ టి. సీతారాం (ఆముదాలవలస) కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం) టి. బుద్ధియ్య (పాలకొండ) :–దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(ఆ) ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్ సంస్థ యొక్క ఎలక్ట్రానిక్ ఎన్సిల్లరీ విభాగాలను గన్నవరం మరియు తిరుపతిలో నెలకొల్పుటకు ఎంత ఎకరాల భూమిని ప్రతిపాదించిన విషయం వాస్తవమేనా ;

(ఆ) ఐనచో, యింతవరకు ఎన్ని విభాగాలను ఎలకొల్పినారు : వాదరు భూమిలో ఎంత భూమిని వినియోగించినారు. నిర్దానంగా పని జరుగుటకు గల కారణము లేవి?

Minister for Small Scale Industries (Sri Basheeruddin Babu Khan):–

(a) Andhra Pradesh State Electronics Development Corporation Ltd. acquired land of 202.75 acres at Gannavaram and 268.07 acres at Tirupathi for development of Industrial Estates for Electronic Units.

(b) 2 Units at Gannavaram and 3 Units at Tirupathi, utilising an extent of 123 acres and 12 acres respectively have been established. The Industrial Estates normally take a few years before becoming fully functional The entire estate is not being developed at a time but development is being regulated keeping in view the actual demand in order to ensure that large amount of money is not locked up. The proposed Colour Picture Tube Project at Vijayawada which was expected to generate demand from ancillaries is still pending clearance at Government of India. Entreprenuers are preferring to set up their units around big Industries which have been located in and around the State Capital

శ్రీ కె. ఎర్రన్నాయుడు :— తిరుపతి, గన్నవరంలో 5 యూనిట్లు ఎలక్ట్రానిక్స్ కెపాసిటెన్స్ కార్పొరేషన్ వారు విడిభాగాలు తయారు చేయడానికి స్థాపించారు అవేమయినా కని ప్రారంభించాయా? లేకపోతే కారణాలు ఏమిటి? ఎప్పటినుంచి పని ప్రారంభిస్తాయి? విజయవాడ కలర్ ట్యూబ్ ఫ్యాక్టరీ వస్తుంది కాబట్టి అనుబంధంగా ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ పెట్టామని అయితే కేంద్ర ప్రభుత్వం నుంచి పర్మిషన్ రాలేదని మంత్రిగారి సమాధానంలో చెప్పారు. ఒకవేళ ఆ కలర్ ట్యూబ్ ఫ్యాక్టరీకి కేంద్ర ప్రభుత్వం పర్మిషన్ ఇవ్వకపోతే మీరు నెలకొల్పిన 5 యూనిట్లు కూడా మూత పడే అవకాశం ఉన్నదా? కేంద్ర ప్రభుత్వంమీద వత్తిడి తీసుకు వచ్చి పర్మిషన్ తీసుకు రావడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలు ఏమిటి? వెనుకబడిన జిల్లా అయిన ప్రకాశంలో కొన్ని యూనిట్లు పెట్టడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్న మాట నాస్తవమా? అయితే దాని వివరాలు ఏమిటి?

Sri Basheeruddin Babu Khan:—The units established at Tirupathi Growth Centre are (1) M/s. GML Chip Components Limited and the project cost is Rs. 670 lakhs (2) M/s. Envirotech India Limited, and the project cost is Rs. 212 lakhs (3) Dr. B. N. Satyan (Monitor and T V picture Tubes Black and White) project and the project cost is Rs. 317.94 lakhs. The total cost is Rs. 12 crores. Two units have been established at Gannavaram Growth Centre. They are (1) M/s. Deflection Components Private Limited. The project cost is Rs. 31 lakhs. (2) M/s. Datta Electronics Private Limited and the project cost is Rs. 50 lakhs. Totally it is Rs. 91 lakhs.

శ్రీ కె. ఎర్రన్నాయుడు :—అసలు ప్రొడక్షన్ ప్రారంభించాయా? లేదా? ఒకవేళ కలర్ ట్యూబ్ ఫ్యాక్టరీ విజయవాడలో కేంద్ర ప్రభుత్వ పర్మిషన్ ఇవ్వకపోతే మూత పడే ప్రమాదం ఉన్నదా? లేదా? కేంద్ర ప్రభుత్వం నుంచి పర్మిషన్ తేవడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం మీద వత్తిడి తీసుకు రావడానికి ఏమి చర్యలు తీసుకొంటున్నారు?

M. Speaker:—If the Central Government does not permit, there is likely closure of the entire Unit. What steps the Government has taken.

Sri Basheeruddin Babu Khan:—These are the growth centres that are identified in electronic industry. The matter is still being pursued with the Government of India. We hope to get this project. I have already stated that. I have mentioned in my earlier answer about colour tubes. The matter is before the House. I have already informed them.

శ్రీ సిహెచ్. విట్టల్ రెడ్డి (నర్సాపూర్) :— గన్నవరం, తిరుపతులలో నెలకొల్పుతున్న ఎలక్ట్రానిక్ సంస్థయొక్క అనుబంధ విభాగాల యొక్క ఎస్టిమేటు ఎంత? కేంద్రం అనుమతికి పంపారా? ఎందుకు జాప్యం అవుతున్నది? దానికి కావలసిన పరికరాలు నిర్ణయం చేశారా? ఆ పరికరాల వివరాలు తెలుపుతారా?

శ్రీ ఎన్. టి. రామారావు :— తిరుపతి, వరంగల్, గన్నవరం లలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. కలర్ ట్యూబ్‌కు సంబంధించి నేను ఇదివరకే మనవిచేశాను, మన కంటే ముందుగా అప్లికేషన్ పెట్టిన యు. పి. రాష్ట్రానికి రెండు కలర్ ట్యూబ్ ఫ్యాక్టరీలు ఇచ్చారు. మనం నోచుకోలేదు. మనకు ఇవ్వలేదని మనవిచేస్తున్నాను. ఇన్ ప్రొడక్షన్ ఎలక్ట్రికల్ కార్పొరేషన్ చూస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామికంగా

నిర్వహించేది లేదు. వచ్చేపారిశ్రామికవేత్తలకు పదుపాయాలు కల్గించి ప్రోత్సహించ జరుగుతుందని మనవి చేస్తున్నాను, ఇక ప్రభుత్వ పరంగా ఆడియో మిని కాంప్లెక్స్ సంబంధించినవి గన్నవరం ఆవరణలో జరుగుతున్నాయి. ఎవరు ముందుకు వచ్చి ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేస్తామన్నా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని మనవి చేస్తున్నాను.

డా. కె. వీరయ్య (వేమూరు) :– గత మూడు సంవత్సరాలుగా ఫిలిప్స్ హాలెండ్ వారు ఎం. ఓ. యు. మీద మీద మీద చేస్తూ వస్తే, రియల్ ఇంప్లిమెంటేషన్ ఏ టూబ్స్ ఉత్పత్తి చేయడానికి ఏర్పాటు చేయమని ఇప్పటి వరకు 10 యూనిట్లు ఉత్పత్తి చేయటానికి పర్మిషన్ ఇచ్చారు, వాళ్ళకు ఇన్స్టిట్యూషనల్ ఫైనాన్సింగ్ పున్నారని వాళ్ళ కేంద్రాన్ని ఎడిగిన మాట నిజమేనా?

శ్రీ ఎన్. టి. రామారావు :– ఫిలిప్స్ లేక హాలెండ్ వారు ముందుకు వచ్చి కేంద్రం వారు [illegible] మించలేదు. 93లో ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ కూడా దరఖాస్తు పెట్టటం, 1985 లో హాలెండ్ వారు ఎలిసి పారిపాలించగా నిర్ణయం చేయడ జరిగింది. 1986 87 88 సంవత్సరాలలో [illegible] ప్రధాన మంత్రిగారికి ఉత్తరాలు వ్రాయడం జరిగింది. వారు మనకై నవలి తల్లి ప్రేమ చూపుతూ ఏమీ ఇవ్వలేదని మనవిచేస్తున్నాను.

మనకంటే ఎమిక అప్లయి చేసిన యు. పి. వారికి రెండు కలర్ ట్యూబ్స్ ఫ్యాక్టరీలు ఇవ్వడం జరిగిందనేది గౌరవ సభ్యులు గుర్తించాలని మనవిచేస్తున్నాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :– పర్మిషన్ ఇచ్చిన వాటిలో మన వారు సహకరించక పోవడం వల్ల బయటకు పోతున్నాయని.....

శ్రీ కె. ఎర్రన్నాయుడు :–మనం ఒక తీర్మానం పాస్ చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపుతాము.

Sri K. Venkateswara Rao (Kollapur):—Mr. Speaker, Sir, this Government has been shedding tears for Mahaboobnagar district, day in and day out because of its backwardness, its notorious backwardness in industrial activity. Is there any specific proposal from State Electronic Development Corporation to develop infrastructure facilities in Mahaboobnagar district to establish an electronic industry? Will the Government consider establishment of any electronic industry in Mahaboobnagar district?

శ్రీ ఎం. టి. రామారావు :– పరిశ్రమలో, వ్యాపారులలో ప్రత్యేకమైన ఇన్ ఫ్రాస్ట్రక్చర్ను డెవలప్ చేయడం జరిగింది. ఎవరైనా ముందుకు వచ్చి .....

శ్రీ కె. వెంకటేశ్వరరావు :– మేమంతా బాధ్యత మహబూబ్‌నగర్ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ..

Sri N. T. Rama Rao:—I share the feelings of the Hon. Member. If any person come forward to start any industry in Mahaboobnagar, I will be the first person to give support.

[illegible] ప్లేట్ స్కాట్లులో గవర్నమెంట్ ఎందుకు [illegible]

శ్రీ ఎన్. టి. రామారావు :— గౌరవసభ్యులు ఎంతో ఆదుర్దాగా అడిగారు మెహబూబ్‌నగర్ జిల్లాకు ఇదీవరకే ఇవ్వడం జరిగింది. సింక్రెసైజు టి. వి. యూనిట్ రూ. 50 లక్షల వ్యయంతో అక్కడ ఏర్పాటు చేయడం జరిగింది.

**Sri K. Prabhakara Rao:—This electronic industry, being more power-based, what exactly is the preparation made by the Government for the supply of electricity to these units? What are the special efforts that the Government would take in regard to power supply to these power-based units? What are the other units which have come up in Vijayawada complex?**

**Sri Basheeruddin Babu Khan:—I have already stated that in Gannavaram .... ....**

**Mr. Speaker:—There is already shortage of power and these industries are power oriented and what are the steps taken for augmentation of power supply to these units? That is his question .....**

శ్రీ ఎన్. టి. రామారావు :— ఎలక్ట్రానిక్ ఇండస్ట్రీస్‌కు సంబంధించినవన్నింటికీ వారికి విద్యుత్ సరఫరా చేయడం. వారికి కన్సెషన్ ఇవ్వడం జరుగుతున్నది. కొత్త వారు పరిశ్రమను స్థాపిస్తే వారికి నష్టం రాకుండా వుండడానికి వారికి సౌకర్యమయినంత వరకూ పవర్ కట్ నిర్వహించకుండా చూస్తున్నాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—మనకు లోన్ శాంక్షన్ అయినా సుమారు గవర్నమెంటు సహకరించనందువల్ల రూ. 70 కోట్లు ఒరిస్సా గవర్నమెంటుకు పోయి అక్కడ ఏర్పాటు చేయడం జరిగింది. గత వెలలోనే ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగారు శంకు బోత్సవం కూడా చేశారు. ఇక్కడున్నది ఆ రాష్ట్రానికి పోవడానికి కారణం ఏమిటి?

శ్రీ ఎన్. టి. రామారావు :— ఐ యామ్ సారి సర్. That was not true. అటువంటిది ఏమీ జరగలేదు. ప్రత్యేకంగా నేను శ్రద్ధ తీసుకుంటున్నాను. We are extending all the help and support to the entrepreneurs.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— నేను అయినా తప్పు చెప్పాలి లేకపోతే ముఖ్యమంత్రి గారిచ్చిన ఇన్ఫర్మేషన్ అయినా తప్పు కావాలి. ఇద్దరం తప్పుచెప్పలేం. అది మీరే చెప్పండి.

**Sri N. T. Rama Rao:—If the Hon'ble Member is having any details, I will give information on that. I will place it on the Table of the House.**

శ్రీ పి. రామచంద్రారెడ్డి (సంగారెడ్డి) :— ఎలక్ట్రానికల్ కార్పొరేషన్ ఎ.పి. ఐ.డి.సి. వ్యవహారాలపై ఒక హౌసు కమిటి వేయడం జరిగింది. దానికి గౌరవసభ్యులు రాఘవరెడ్డిగారు అధ్యక్షులుగా వున్నారు. ఆ కమిటి ఒక రిపోర్టు కూడా సబ్మిట్ చేసింది. అదిక్కడ ఇచ్చివుంటే ఇంకా ఎక్కువ ఇన్ఫర్మేషన్ వుండేది. అది సభకు ఎప్పుడు ఇస్తారు ?

**These are the growth Centres for Electronic industry. As far as Tirupathi and Gannavaram, you are taking up of construction of sheds without any conditions or applications. But, as far as Warangal is concerned, the Electronic Development Corporation is insisting that unless the**

applications of enterpreneurs are there, they are not going to construct the sheds. Why this discrimination?

Sri N. T. Rama Rao:—We have provided land. Even in Hyderabad whatever the Government has to do, we are doing. The Government is welcoming the industries. We are providing the infrastructural facilities.

Sri P. Ramachandra Reddy:—Please hear me, Sir. In Tirupathi and Cannavaram, even if the applicants are not coming forward, without any conditions, construction of sheds is going on. But in case of Warangal, as far as Warangal is concerned, the E.D.C is putting condition that unless the enterprenuer are coming forward, they are not going to construct any sheds.

శ్రీ యన్. టి. రామారావు :— దీని విషయంలో అందరికీ కొంచెం... వీదో మన యిష్టం వచ్చినట్లు షెడ్లు కడితే యిండస్ట్రీస్ పెట్టడానికి అట్రాక్టివ్‌గా వుండవచ్చు, వీకపోవచ్చు. కాబట్టి ఎవరైనా మాకు ఈ మధ్యలో కొంచెం ఓపెనింగ్ ఇస్తే ఇవ్వకుండా నిర్ణయం చేయబడుతుంది.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:— వారి నమోదాలాన్ని మీరు పరిశీలించండి ముఖ్యమంత్రి గారూ. ఈ రాష్ట్రంలో మూడు భాగాలు వున్నాయి. వాటన్నింటిమీద రాష్ట్ర సమైక్యత ఆధారపడి వుంది. ఈ మూడు ప్రాంతాలూ ఎడ్వాన్స్‌డ్‌గా డెవలప్ అయితేనే సమైక్యత వుంటుంది. గన్నవరం, తిరుపతిలో ఎంటర్‌ప్రెన్యూర్స్ రాకున్నాగాని షెడ్స్ కడతారు. వరంగల్‌లో ఈ కండిషన్ ఎందుకు పెట్టారు? వీ మూడు ఇండస్ట్రియల్ గ్రోత్ సెంటర్స్ వున్నాయి మీరు తిండిలు, నీళ్ళు లాంటి అస్సెంట్స్ వున్నా లేకున్నా కడుతున్నాము. వరంగల్ విషయంలో అస్సెంట్స్ వుంటే కడతారు అని అన్నారు. వరంగల్‌లో ఇంతవరకు పెట్టలేదు. ఈ ప్రాంతాన్ని ఆనిక్వల్‌గా చూస్తున్న భావన వస్తుంది. రాష్ట్ర సమైక్యత దెబ్బతింటుంది.

Sri N. T. Rama Rao:—I am very sorry, Sir, I have already stated that in Mahaboobnagar district, all the infrastructure facilities will be provided and in Hyderabad also, the Government will do it.....

(Interruption)

Sri P. Ramachandra Reddy: I am referring about Warangal district and Warangal, [illegible]

Let the Hon. Chief Minister, hear me

తమ ద్వారా ముఖ్యమంత్రి గారు వినవలసి వున్నది. వినమనండి సర్.

Mr. Speaker:—I will explain.

(Interruption)

శ్రీ యన్. టి. రామారావు:— అధ్యక్షా, యింకొకసారి తమ ద్వారా మనవి చేస్తున్నాను. No extra sheds are construct[ed] either at Tirupathi or at Cannavaram

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి) : అధ్యక్షా, అక్కడ అప్లికేషన్స్ ఎక్స్‌పెక్ట్ చేస్తున్నారు, వరంగల్ విషయంలో అప్లికేషన్స్ కావాలని కండిషన్ పెడుతున్నారు. ఈ డిస్క్రిమినేషన్ ఏమిటి?

శ్రీ ఎన్. టి. రామారావు:— అధ్యక్షా, కండిషన్ ఏమీ లేదు. సర్వత్రా ఒకటే. పూర్తిగా బ్యాక్‌వర్డ్ డిస్ట్రిక్ట్స్ ఎక్కడ వుంటే అక్కడ ఎంకరేజ్‌మెంట్ యివ్వడం జరుగుతున్నది. ఎవరైనా గౌరవనీయులైన సభ్యుల ద్వారా నా దృష్టికి వస్తే నేను పూర్తిగా. . . . . .

శ్రీ పి. రామచంద్రారెడ్డి:— అధ్యక్షా, ఖమ్మం మంత్రిగారిని యిండస్ట్రియల్ డిమాండ్ మీద చర్చ సందర్భంగా పురమాయించండి. ఇండస్ట్రీస్ వారి సబ్జెక్ట్. ఎవరికో చెందగొట్టి పొమ్మనకా పుండపెట్టమనండి. ఎలక్ట్రానిక్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వారి తీరమ్మాడు చూపిస్తాము.

భూకంపములు సంభవించు కారణాలపై అధ్యయనంకోసం నీలంపల్లెకు

ఇంజనీర్ల బృందం పంపుట

223—

*10543—సర్వశ్రీ ఎన్. జనార్ధనరెడ్డి (మహబూబాబాద్) కె. ఆదెన్న (ఎస్.సి.రిజర్వుడు): ప్రభుత్వంత్రి చూపించి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) శాటివల్ల భూభవించిన భూకంపంలో ఒక చిన్న కొండ దెబ్బతినటం గూర్చిన వైజ్ఞానికాధ్యయనం చేయుట కొరకు ప్రభుత్వం సీనియర్ ఇంజనీర్ల బృందాన్ని కరీంనగర్ జిల్లా, మహదేవ్‌పూర్ మండలంలోని నీలంపల్లి గ్రామానికి పంపినదా;

(ఆ) నిర్మించతలపెట్టిన బహుళ ప్రయోజక అంతరాత్మ ఇచ్చంపల్లి ప్రాజెక్టుపై సదరు ఎన్నడు ప్రభావమున్నదా;

(ఇ) ఐనచో, ఆ సీనియర్ ఇంజనీర్ల బృందపు నివేదిక వివరాలేమి?

శ్రీ జి. నాగిరెడ్డి:—

(అ) ప్రతిపాదిత ఇచ్చంపల్లి డాము ఎగువ తట్టున 2 ½ కి.మీ. వద్ద కొండచరియలు విరిగిపడటంపై అధ్యయనంచేసి, నివేదిక సమర్పించటానికి వరంగల్లునుండి ఇచ్చంపల్లి ఇన్వెస్టిగేషన్ సర్కిలు సూపరింటెండింగు ఇంజనీర్ను ఇంజనీర్ల బృందాన్ని పంపారు. ఆ పరిణామం వాతావరణ పరిస్థితులు, వర్షపాతం వల్ల జరిగిందేకాని ఏదైనా భూగర్భ/భూకంప వత్తిడుల కార్యరూపంగా సంభవించినది కాదని వారి అధ్యయనంలో భూగర్భ జలాగర్భ శాస్త్రవేత్తలు, జాతీయ భూభౌతిక పరిశోధనా సంస్థలు అభిప్రాయం వెలుబుచ్చాయి.

శ్రీ జి. నాగిరెడ్డి:—అధ్యక్షా, 5-8-1988 తేదిన మహదేవపురం మండలంలో వున్న నీలంపల్లి గ్రామంలో ఏదో ఒక అనిశ్చిత పరిస్థితి, భయంకర పరిస్థితి ఉద్భవించిన వర్షం వల్ల వచ్చిందని వార్తాపత్రికల్లో వచ్చిన వార్తను అనుసరించి యిన్‌వెస్టిగేషన్ నిమిత్తం సూపరింటెండింగ్ ఇంజనీరు గారు ముగ్గురు యింజనీర్లను పంపించడం జరిగింది. వారు నివేదికను సమర్పించారు. కావాలంటే సభ ఎందు వుంచుతాను. అంగోకటుండా ఆ చుట్టూ జియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా వారు అక్కడ సర్వే చేశారు. పరిశీలించారు. వారు కూడా అనిశ్చిత పరిస్థితి కాదు. ఇచ్చంపల్లి డ్యాంకు ప్రమాదం లేదు. అని చెప్పడం జరిగింది. ఆ తరువాత కలెక్టరు గారి కోరిక మీద మళ్ళీ జి ఆర్ ఐ వారు ఆ ప్రదేశానికి వెళ్ళి క్షుణంగా పరిశీలించి ఇది కేవలం ఉద్భవించిన గాలి తాకిడి, సుడిగాలి కురిసిన వర్షం వల్ల రాళ్ళు దొర్లి చెట్లు విరిగిపోవడం వలన ఏర్పడిన అనిశ్చిత పరిస్థితే తప్ప వేరు కాదు అని చెప్పడం జరిగింది. రాళ్ళు దొర్లిపడి చెట్లు విరగడం వల్ల బిలం ఏర్పడిందే తప్ప భూకంపం కాదనేది స్పష్టంగా నివేదికలో తెలియపర్చడం జరిగింది.

శ్రీ డి. శ్రీపాదరావు (మంథని):— అధ్యక్షా, మహదేవపురం మండలంలో నీలంపల్లి గ్రామం వుంది. నా నియోజకవర్గమే కనుక వారు తెలుసు. నేను ప్రత్యక్షంగా అక్కడికి వెళ్ళి చూశాను. వర్షపాతంవల్ల గాని, గాడ్పు దుమారంవల్ల గాని పోయింది కాదు. పేపర్లలో కూడా వచ్చింది. ప్లానింగ్ బోర్డులో చర్చకు వచ్చిన విషయం ఇప్పుడు మంత్రిగా వున్న ఆనందరావు గార్కి కూడా తెలుసు. ఇది ఉదయం పేపర్ నుండి అన్నిటిలో 'భూకంపమే లాగా' కూడా కొంత వచ్చింది, ఆవి పేపర్లలో వచ్చింది. దీనిలో సగం గుట్ట పగిలింది. ఆ ప్రదేశం వల్ల నీలంపల్లి గ్రామానికి నష్టం జరుగుతుందని పేపర్‌లలో వస్తే గాలి దుమారం వల్ల రాళ్ళు దొర్లిపడి గుట్ట పగిలిందని అంటున్నారు. బృందం వారు ఈ గుట్ట పగిలింది వాస్తవమే అని ఒప్పుకున్నట్లు పేపర్లలో వచ్చింది మీరు చెప్పింది వాస్తవమా? సైంటిఫిక్ బృందం చెప్పింది వాస్తవమా? మీరే చెప్పాలి. రెండు—ఇచ్చంపల్లి ప్రాజెక్టు నిర్మాణంలో వున్నదా? నిర్మాణంలో వున్నది కనుక నష్టం వాటిల్లదు అని రిపోర్టు యిచ్చారా అవి అడుగుతున్నాను.

శ్రీ జి. నాగిరెడ్డి:—దీన్ని జియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా వారు ఒకసారి తరువాత యన్ జి ఆర్ ఐ వారు ఒకసారి, రెండుసార్లు జియాలాజికల్ నిపుణులు పరిశీలించడం జరిగింది. ఒక దఫా సివిల్ ఇంజనీర్సు పరిశీలించడం జరిగింది. ఇంజనీర్సు పరిశీలించినా, జియాలాజికల్ నిపుణులు పరిశీలించినా 'ఇది భూకంపం కానే కాదు కేవలం ఉద్భవించిన వర్షం, ఉద్భవించిన గాలి తీవ్రత వల్ల ఏర్పడిన ఒక భయంకరమైన పరిణామం, అనిశ్చితమైనస్థితి. ఆ స్థితిలో రాళ్ళు దొర్లుకుంటూ రావడం జరిగింది. కొండచరియ నుంచి రాళ్ళు దొర్లుకుంటూ రావడం జరిగింది. అందువల్ల చెట్లు విరిగి పడడం జరిగింది. ముందు నుండి అక్కడ ఒక నాలా వుంది. ఆ నాలాలో రాళ్ళు దొర్లి పడడం వల్ల వెడల్పుగా అయి లోయలాగా ఏర్పడింది. దీనివల్ల యితరత్రా ప్రమాదం ఏమీ లేదు, అని నివేదిక వెల్లడిస్తూ వుంది. యావత్ భారత దేశంలోనే యన్ జి ఆర్ ఐ ఆక్యుపైన్ ది ఫార్‌మోస్ట్ రోల్. అటువంటి యన్‌జిఆర్ఐ రిపోర్టును నమ్మకపోతే చేయగలిగింది ఏమీ లేదు. ఆ నివేదిక కావాలంటే పబ్బునికి అందజేస్తాను. అటువంటి పరిణామం భవిష్యత్తులో సంభవిస్తే ఏ పరిస్థితుల్లో కూడా

ప్రతిపాదిత యిచ్చంపల్లి ప్రాజెక్టుకు ఏ మాత్రం ప్రమాదం లేదని నివేదికలు వెల్లడి చేస్తున్నాయి. దీని విషయంలో సభ్యులు ఆందోళన చెందవసరం లేదని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:—ప్రశ్న నం. 224 *10068 మరియు ప్రశ్న నం. 225 *10921, 25- 3-1989 తేదికి పోస్ట్‌పోన్ చేస్తున్నాను.

ఖమ్మం దాసులో బహిరంగ మార్కెటులో మొక్కజొన్నల విక్రయం

226—

*10534-సర్వశ్రీ ఎన్. వేణుగోపాలచారి (నిర్మల్), ఎన్. జనార్దనరెడ్డి, కె. ఆదెన్న, సి. రామచంద్రారెడ్డి (అదిలాబాదు):—ఆటవీ, పశుసంవర్ధక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా;

(అ) కోళ్ల పెంపక కేంద్రాలకు సరఫరా చేయబడు ఆహారమునకు సప్లై చెప్పుచూ మ్మదాసు ఓడరేవు వద్ద బహిరంగ మార్కెటులో 10,000 టన్నులమొక్క జొన్నలను విక్రయించిన శ్రీ కె. ప్రభాకరరెడ్డి పై ఏదైనా చర్య గైకొనబడిందా;

(ఆ) లేనిచో, అందుకు కారణాలేమి?

ఆడవులు, పశుసంవర్ధక శాఖ మంత్రి (శ్రీ కె. సురేందర్ రెడ్డి):—

(అ) (ఆ) జాతీయ వ్యవసాయ సహకార మార్కెటింగ్ సమాఖ్య (నాఫెడ్) ద్వారా దిమగుతి చేసుకొని, భారత క్రిషిక్ సమాజుకు కేటాయించిన మొక్కజొన్నలను అధిక లాభాలకు ప్రయివేటు వ్యక్తులకు విక్రయించారని ఆరోపిస్తూ ఫిర్యాదులు అందాయి. వీటిపై విచారణ జరిపేందుకు ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది. విచారణ నివేదిక అందినమీదట సముచిత చర్యను తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—పోయిన అసెంబ్లీ సమావేశంలో కూడా విచారణ చేస్తామని అన్నారు. ఇప్పుడు విచారణ చేస్తున్నామని అంటున్నారు. అప్పటినుంచి ఉ 9-30 విచారణ చేయలేదా? ఇప్పుడూ విచారణ చేస్తున్నామని అంటే ఎన్ని సంవత్సరాలు చేస్తారు విచారణ? విచారణ ఎప్పుడు మొదలు పెట్టారు? విచారణ చేసే అధికారి ఎవరు?

శ్రీ కె. సురేందర్ రెడ్డి:—నాఫెడ్ భారత ప్రభుత్వ సంస్థ. భారత్ కృషిక్ సమాజ్ అనేది రైతుల ప్రయివేటు సంస్థ

శ్రీ పి. వెంకటపతి (సత్తెనపల్లి):—అధ్యక్షా, ఈ విధంగా సమాధానాలు చెప్పినవి చాలా పెండింగులో ఉన్నాయి. రేపు మీకు నేను ఆ లిస్టు సబ్‌మిట్ చేస్తాను. వాటన్నింటికి ఈ మంత్రులతో సమాధానం చెప్పించండి. ఇదివరకు వాయిదాపై విచారిస్తున్నాము, విచారిస్తున్నాము అని చెబుతున్నారు. దీనికి మన సభ విచారించవలసి ఉంటుంది.

మిస్టర్ స్పీకర్:—దీనిమీద విచారించడం జరుగుతుందని లాస్ట్ సెషనులో కూడా ఎస్యూరెన్సు ఇవ్వడం జరిగింది. 6 మాసాలకన్నా ఎక్కువ అయింది.

[illegible] శ్రీ కె. సురేందర్ రెడ్డి [illegible] రెడ్డి ఫిర్యాదు మీద పోలీసులు కేసు రిజిస్టర్ చేయడం జరిగింది అక్కడనుంచి రిపోర్టు రాలేదు. కేంద్ర ప్రభుత్వానికి మేము లేఖ వ్రాయడం జరిగింది భారత్ క్రిషిక్ సమాజ్ ప్రసిడెంటు సంగతి. ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేదు వారికి ఇమ్మని ప్రభుత్వం ఎప్పుడూ చెప్పలేదు. వారికి డైరెక్టుగా నామినేట్ చేయడం ఇవ్వడం జరిగింది. అందులో సిబిసిఐడి ఎంక్వైరీ చేయడం జరుగుతున్నది.

మిస్టర్ స్పీకర్:—క్రైంకు స్టేట్‌కు సంబంధం లేదు. The State is not concerned so far as the crime is concerned. స్టేట్ ద్వారా జరిగిందా అనేదానికి దీనికి సంబంధం లేదు. [illegible] కేసు సిబిసిఐడికి ఎన్‌క్వైరీ చేసిన [illegible] కాలయాపన ఎందుకు జరిగింది? 8 మాసాలు అయింది. అయినా ఇంకా మీకు రిపోర్టు రాలేదు, ఇంత [illegible] పట్టింది [illegible] I am postponing this question. You must get the reply before the end of the present Session.

కిరోసిన్ అమ్మకానికి [illegible] న్యాయం పంపక హక్కులను పౌరసరఫరాల

విభాగానికి కల్పించుట

227—

*9583-సర్వశ్రీ బి ఎస్. ఎస్. శివాజీ (సోంపేట), కె. సత్యవారాయణ (ఇబ్రహీంపట్నం) ఎస్. వేణుగోపాలచారి, కె. ఎర్రన్నాయుడు:—ఆహారము, పౌర సరఫరాల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలియపరచగలరా;

[illegible] (అ) మధ్యవర్తులు కొనుగోలుదారుల వద్దకు వెళ్ళి గ్రామాలలో కూడా కిరోసిన్ అమ్మకాలను ప్రకటించి విక్రయాలు జరుగునట్లు చూచుటకు వీలుగా పౌరసరఫరాల విభాగానికి టోకు వ్యాపార పంపిణీ హక్కులను ఇవ్వవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించినదా;—

(ఆ) అయినచో, కేంద్ర ప్రభుత్వము యొక్క ప్రతిస్పందన ఏమి?

[illegible] పౌరసరఫరాల శాఖ మంత్రి (శ్రీ జి. నారాయణప్ప):—

(అ) అవునండీ

(ఆ) కేంద్ర ప్రభుత్వం డీలరు షిప్పుల ఎంపిక కోసం నిర్ణయించిన [illegible] విధానం నుంచి రాష్ట్ర కార్పొరేషన్‌ను మినహాయించలేదు. అయితే, దీనిని ప్రత్యేక విషయంగా పరిగణించి ఆయిలు కార్పొరేషన్ వారు వార్షిక ఆదాయం, నివాసం, మల్టీపుల్ డీలరుషిప్పులకు సంబంధించిన నిబంధనలను ఆ కార్పొరేషన్‌కు వర్తించవచ్చని తెలియజేసింది.

[illegible] రెవిన్యూ మండలాలలో పంచాయతీల విలీనము

228 [illegible]

[illegible] సర్వశ్రీ వి. రాంభూపాల్ చౌదరి, కె. ఆదెన్న:— రెవిన్యూ [illegible] ఈ క్రింది విషయములు తెలియపరచగలరా:

(అ) [illegible] ప్రతిపాదికపై రెవిన్యూ, పంచాయతీ [illegible] మండలాలలో విలీనం చేసి [illegible]

(ఆ) ఐనచో, వాటి పని నిర్వహణ సంతృప్తి కరంగా ఉన్నదా;

(ఇ) ఇతర మండలాలకు కూడా ఆ పద్ధతిని విస్తరింపజేయుటకేదేని ప్రతిపాదన కలదా?

రెవిన్యూ శాఖ మంత్రి (శ్రీ డి. వీరయ్యచౌదరి :– (అ) 1-5-1987 తేదీ నుండి అన్ని జిల్లాలలోని ఆదర్శ మండలాలలో ప్రయోగాత్మక చర్యగా గ్రామ స్థాయిలో కర్తవ్యాలను సమ్మిళితం చేయాలని ఉత్తర్వు చేయడమైంది.

(ఆ) ఆ పని తీరును నిర్ధారించడానికి ప్రభుత్వం 30–6–1988 తేదీన

(ఇ) ఒక సంఘాన్ని నియమించింది. సంఘం ఇటీవల తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. ఈ నివేదిక పరిశీలనలో ఉంది.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :– అధ్యక్షా, నివేదిక పరిశీలనలో ఉందని అన్నారు.

Mr. Speaker:—It is already answered.

శ్రీ కె.హెచ్. నిరంజన్‌రెడ్డి :– ఆ నివేదిక సభలో పెట్టమనండి అధ్యక్షా.

శ్రీ డి. వీరయ్యచౌదరి:– ఆ నివేదిక మార్చి మొదటి వారంలో వచ్చింది. ప్రభుత్వం ప్రొసీజరు ప్రకారం దానిని ఎగ్జామిన్‌చేసిన తరువాత సభలో ఏ పద్ధతిలో పెట్టాలో ఆ పద్ధతిలో పెడుతుంది.

మిస్టర్ స్పీకర్ :– సెషను ఉన్నప్పుడు పెడితే బాగుంటుంది. దాని ఇంపాక్టు ఉంటుంది.

శ్రీ డి. వీరయ్య చౌదరి :– డెఫినిట్‌గా పెడతాం.

అదిలాబాద్ జిల్లా వాహనములను మహారాష్ట్ర రాష్ట్రంలో నమోదు చేయుట

229—

*1096—శ్రీ ఎ. గోవిందనాయక్ (ఖానాపూర్) :– రవాణా శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) అదిలాబాద్, ఆర్. టి. ఓ. కార్యాలయంలో ప్రబలమైన అవినీతి వలన, ఆ జిల్లాలో నడుస్తున్న చాలామంది వాహనాలు మహారాష్ట్ర రాష్ట్రంలోని వాండేడ్, యవత్మాల్, చంద్రాపూర్‌లలో నమోదు చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) అదిలాబాదులో కేవలము 12,000 మోటారు వాహనములు నమోదు చేయగా పొరుగు మహారాష్ట్ర రాష్ట్రంలో నమోదు చేయబడిన అంతకు రెండింతల సంఖ్యలో వాహనాలు పదరు జిల్లాలో నడుస్తున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) ఐనచో, అదిలాబాద్ ఆర్. టి. ఓ. కార్యాలయంలో అవినీతి చర్యలను అణచివేయుటకు తీసికొన్న చర్యలేవి?

రవాణా శాఖ మంత్రి (శ్రీ టి. సుబ్బారావు) :–

(అ) కాదండి.

(ఆ) కాదండీ. ప్రతి సంవత్సరం అంచనా వేసిన ప్రకారం ఆదిలాబాదు జిల్లాలో వాహనాల సంఖ్య పెరుగుతున్నది.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఎ. గోవిందనాయక్ :– అధ్యక్షా, ఆదిలాబాద్ జిల్లాలోని వాహనాలను మహారాష్ట్రలోని వాండేడ్, ఏట్‌మల్, చంద్రాపూర్‌లలో రిజిస్టరు అవుతున్న మాట వాస్తవం. మంత్రిగారు కాదని అన్నారు. మేము ఆదిలాబాద్ జిల్లాలో ఉండేవాళ్లకు మాకు తెలుసు కనుక ఈ విషయం మంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఆదిలాబాద్‌లోని ఆర్. టి. ఓ. కార్యాలయంలో అతి లంచగొండితనం కారణంగానే ఆ జిల్లాలోని వాహనాలన్నీ మహారాష్ట్రలోని వాండేడ్, ఏటమల్, చంద్రాపూర్‌లలో రిజిస్ట్రేషను చేయించుకొంటున్నారనే విషయం వాస్తవం. అది అరికట్టడానికి ఏమైనా చర్యలు తీసుకుంటారా?

శ్రీ టి. సుబ్బారావు :– గౌరవ సభ్యులు చెప్పినట్లు ఆర్ టి ఓ కార్యాలయాలలో కరప్షన్ ఉన్నదనేది యదార్థమే. కాని వారు చెప్పింది మాత్రం యదార్థం కాదు. అక్కడ రిజిస్ట్రేషన్సు ఎక్కువగా వుండడం వల్లనే అక్కడ రెవిన్యూ ఎక్కువగా వస్తున్నది. అందుచేత గౌరవసభ్యులు చెప్పిన మాట యదార్థం కాదు. ప్రత్యేకంగా ఏదైనా విషయం గురించి చెబితే వారిమీద తప్పకుండా చర్య తీసుకొనడానికి సిద్ధంగా ఉన్నామని మనవిచేస్తున్నాను.

ప్రయివేటు పాలిటెక్నిక్‌లను స్వాధీనం చేసుకొనుట

230—

*10188–శ్రీ కె. ఆదెన్న :– విద్యాశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రయివేటు పాలిటెక్నిక్‌లను ప్రభుత్వం స్వాధీనం చేసుకొనుటకేదైని ప్రతిపాదన ఉన్నదా;

(ఆ) ఐనచో, అందుకు సంబంధించిన వివరాలేవి?

విద్యాశాఖ మంత్రి (శ్రీమతి వై. సీతాదేవి) :–

(అ) లేదండీ, అట్టి ప్రతిపాదనలు ఏమి లేవు.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ కె. ఆదెన్న :– అధ్యక్షా, ఈ ప్రయివేటు పాలిటెక్నిక్‌లలో ప్రాక్టికల్స్ చేసుకొనడానికి సరైన సదుపాయాలు లేనికారణంగా ఎక్కడికో దూరప్రాంతాలలో ఉన్న పాలిటెక్నిక్‌లకు తీసుకొని వెళుతున్న మాట వాస్తవమా? పాలిటెక్నిక్ కాలేజీలలో కాపీలు ఎక్కువ అవుతున్న మాట వాస్తవమా? ఉదాహరణకు ప్రకాశం జిల్లా కంభం పాలిటెక్నిక్ కాలేజీలో 1986 వ సంవత్సరం మార్చిలో రెండు సూట్‌కేసుల కాపీలు పట్టుకున్నారు. దానిమీద ఎంక్వయిరీ చేస్తే దానిని హుషప్ చేశారు. ఈ [illegible]

వేటు పాలిటెక్నిక్ కాలేజీలలో కాపీలు చేయడం ఎక్కువగా ఉంటున్నది. ప్రాక్టికల్స్ చేసుకొనడానికి సదుపాయాలు లేవు. ఈ రెండింటిమీద మంత్రిగారు సమగ్రంగా దర్యాప్తు జరిపిస్తారా?

శ్రీమతి వై. సీతాదేవి :– కొన్ని ప్రయివేటు పాలిటెక్నిక్కులలో ప్రాక్టికల్స్‌కు అప్‌టు మార్క్‌గా ఎక్విప్‌మెంట్స్ అన్నీ పెట్టలేదనేది వాస్తవం. వాటికి సంబంధించి మెంటు పాలిటెక్నిక్కులలో సక్రమంగా ప్రయోగాలు ఇచ్చే సౌకర్యం ఏర్పాటుచేయడం జరిగింది. ఆ మేనేజిమెంటువారు విద్యార్థులను అక్కడికి పంపించి ప్రయోగాలు ఇప్పించిన అనంతరం ఉంది. కనుక అది తప్పకుండా అమలు చేస్తామని మనవిచేస్తున్నాను. కాపీయింగు విషయం మాకు రాలేదు. అది నా దృష్టికి రాలేదు. మీ దృష్టికి వచ్చినట్లయితే కుంటామని, ఆ విషయం వారికి తెలియజేస్తానని మనవిచేస్తున్నాను.

## 4–2–89 వ తేదీ నుండి బాయిదాపడిన ప్రశ్న

ఆబ్కారీ కాంట్రాక్టర్ల పై ఆదాయం పన్నును ముందుగా వసూలు చేయుట

39–

*9810–సర్వశ్రీ బి. వెంకటేశ్వరరావు (మదిర), పి. రామయ్య (నిడమానూరు), ఎన్. రాఘవరెడ్డి, ఎం. రాంకిషన్‌రావు (ఖమ్మం) :– ఆబ్కారీ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలియజేయగలరా:

(అ) భారత ప్రభుత్వం ఆదాయం పన్నును ముందుగానే వసూలు చేయుట వలన ఆబ్కారీ కాంట్రాక్టర్ల నుండి రాష్ట్రానికి రావలసిన రాబడులపై ప్రతికూల ప్రభావం పడుతున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, రాష్ట్ర ఖజానాకు కలుగుతున్న నష్టము అంచనా వేయగా; సదరు రాబడి నష్టాన్ని నివారించుటకు తీసికొన్న చర్యలేవి?

ఆబ్కారీ శాఖ మంత్రి (శ్రీ ఆర్. ఎస్. డి. పి. అప్పలనరసింహారాజు) :– ఉ. గి

(అ) అవునండీ.

(ఆ) ఖచ్చితంగా ఎంత నష్టం వస్తుందో ఈ దశలో తెలపడానికి సాధ్యం కాదు. కేంద్ర ప్రభుత్వం ఆదాయం పన్ను చట్టంలో సెక్షను 44–ఎ–సి మరియు 206 ప్రకారం ఆదాయం పన్నును, సర్‌చార్జిని 1–6–1988 నుంచి వసూలు చేయడం జరుగుతున్నది. కాంట్రాక్టరులే మొత్తం చలానాల ద్వారా బ్యాంకులలో జమచేస్తున్నారు. అయితే 17–3–1988 న ముఖ్యమంత్రిగారు ప్లానింగ్ బోర్డు ఆదాయపు పన్ను చట్టం సవరణ బిల్లు పై సెక్షను 44–ఎ–సి పరిధి నుండి ఆదాయపు పన్ను ఎడ్వాన్సు పన్ను వసూళ్ళు రాష్ట్ర ప్రభుత్వం రాబడుల పై ప్రతికూల ప్రభావం చూపుతుందని కేంద్ర ఆర్థిక మంత్రికి లేఖ ద్వారా తెలియజేశారు. అవసరమైతే ఆడిటర్ జనరల్‌ను కూడా సంప్రదించారు. సెక్షను 206–సి విభాగంలో ఎక్కువ శాతాన్నుగా రాష్ట్ర ప్రభుత్వం పన్నులు వసూలు చేయాలని నిర్బంధం వహిస్తున్నందున, ఈ విభాగం ప్రకారం కూడా పన్ను చెల్లింపుదారు మాత్రం సరిగా చేయివచ్చు గాని రాష్ట్ర ప్రభుత్వం కాదని తెలిపియున్నారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :– ఎంత నష్టం వచ్చేది? ఖచ్చితంగా చెప్పలేము అంటున్నారు. నష్టం అన్నది ఏ రూపంలో ఏడింది దాని ప్రభావం ఏమిటి–ఏమి అంచనా కట్టారు–దానిని అధిగమించడానికి ఏమి ప్రయత్నం చేస్తున్నారు?

శ్రీ ఆర్. ఎన్. డి. పి. అప్పల నరసింహారాజు :– సారాపై ఆదాయం పన్ను వసూలు చేయడానికి వ్యతిరేకంగా సారా కంట్రాక్టర్లు వేసిన రిట్ దరఖాస్తు పై విచారణ జరిగిన పిమ్మట 7-3-1989 న హైకోర్టు వారు ఆదాయం పన్ను చట్టంలో ఈ సెక్షన్లు చట్ట సమ్మతమైనవే అని ఉత్తర్వులు జారీ చేశారు. ఈ తీర్పు ప్రకారం సారా కంట్రాక్టర్లు అందరూ లీటరు 30 పై. పి. పై రు. 9-05పై 15 శాతంను వారు ఆదాయపు పన్ను కడుతున్నారు. ఈ శాతం సర్‌చార్జి క్రింద కడుతున్నారు. ఎవరైతే లైసెన్సు తీసుకున్నారో వారే కడుతున్నారు కాబట్టి ఆరకంగా కట్టింది కూడా 1-6-1988 నుంచి 1989 వరకు సారా కంట్రాక్టర్లు కేంద్ర ప్రభుత్వానికి కట్టింది 11 కోట్ల 32 లక్షల రూపాయలు. లైసెన్సు తీసుకున్న వారే నేరుగా చలాన్ల ద్వారా కేంద్ర ప్రభుత్వానికి కడుతున్నారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :– ఇప్పుడు తాలూకావారీగా కాకుండా విలీనమైనట్లుగా చేశారు. చిన్న కంట్రాక్టర్లకు అన్యాయం కాదా? ఇది వారికి వర్తించదు కదా?

మిస్టర్ స్పీకర్ : ఇన్‌కమ్ టేక్స్–చట్టబద్ధంగా పన్ను చెల్లించకపోతే– How the Central Government keep quite? The State Government will not come into the picture. ఇన్‌కమ్ టేక్స్ ఎక్కువైనా తగ్గినా అనుకొన్న వ్యక్తి అపీల్ చేసుకోవచ్చు. That is all.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి: ఇది ఎడ్వాన్స్ టేక్స్...

మిస్టర్ స్పీకర్:–ఎడ్వాన్స్ టేక్స్ చట్టాలని ఇన్‌కమ్ టేక్స్ చట్టంలో ఉంది– ఆ ప్రకారం ఇన్‌కమ్ టేక్స్ ఆఫీసర్లు నోటీసు ఇవ్వడం, ఎత్తివేసి డబ్బు కట్టమని చెప్పడం జరుగుతుంది–ఇందులో రాష్ట్ర ప్రభుత్వం ప్రమేయం ఏమీ లేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :– రాష్ట్ర ప్రభుత్వానికి నష్టం వస్తున్నది కదా? ఇది వరకు పాడేవాడు వెనక్కుపోయే పరిస్థితి వచ్చింది

మిస్టర్ స్పీకర్:నష్టం ఎన్నుకున్న సార్లమెంట్ సభ్యులు దిల్లీలో సార్లమెంటులో– అక్కడ చట్టాలు మార్చించాలి కాని మనం చేసేది ఏమీ లేదు.

## స్వల్ప వ్యవధి ప్రశ్న–వాగ్వాదం సమాధానములు

నెల్లూరు సమీపానగల నల్లపాడు ప్రభుత్వ పాలిటెక్నిక్‌కే ప్రధాన అధ్యాపకుడిపై దాడి:

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 220–ఎ, 11061–ఎల్

సర్వశ్రీ ఆర్. వెంగారెడ్డి (నగరి)
టి. చెంచురెడ్డి (శ్రీకాళహస్తి)
డా. సం. వి. సుబ్బారెడ్డి (కమలాపురం)
ఆర్. రామోదరకృష్ణారెడ్డి (తుంగతుర్తి)

డా. వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి (పులివెందుల)
డి. కె. సమర సింహా రెడ్డి
ఎం. రామిరెడ్డి (తిరుపతి)

గౌరవనీయులైన హోంశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) గుంటూరు దగ్గర నల్లపాడు ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్‌పై 21-2-1989న దాడి జరిగిన విషయం నిజమేనా,

(ఆ) అందులో ప్రిన్సిపాల్‌కు రెండు బుల్లెట్ గాయాలు విరిగిన విషయం కూడా నిజమేనా ?

(ఇ) ఈ కేసులో నేరస్థులను పోలీసులు గుర్తించారా;

(ఈ) ఎందుకట్లయితే, ఈ విషయంలో ఏమి చర్య తీసుకున్నారు ?

హోం శాఖమంత్రి (శ్రీ ఎ. మాధవరెడ్డి) :—

(అ) అవునండి.

(ఆ) ప్రిన్సిపాల్ రెండు బుల్లెట్ గాయాలు విరిగాయి.

(ఇ) ఇంతవరకు ఎవ్వరిని గుర్తించలేదు. అరండల్‌పేట పోలీసు స్టేషనులో ఐ.పి.సి 34 రెడ్‌విత్ పాటు 324, 307 సెక్షన్ల క్రింద నేరం నెం. 98/89 గా కేసును రిజిస్టరు చేయడమయింది. అది దర్యాప్తులో ఉంది.

(ఈ) నేరస్థులను కనుగొనడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది.

శ్రీ ఆర్. వెంగారెడ్డి :— ప్రిన్సిపాల్ మీద దాడి జరిగింది 21-2-89న తేదీ అయితే ఈ రోజు 2-3-1989 సుమారు ఒక మాసం అయినప్పటికి యింకా మనుష్యులను గుర్తించ లేదంటే లర్థం లేదు. ఎందుకంటే విద్యార్థులు కాపీ కొట్టి నప్పుడు తనని ప్రిన్సిపాల్ పట్టుకుంటే ప్రిన్సిపాల్‌ను నీ ఎండ్ చూస్తానని విద్యార్థి బెదిరించాడు, ఆ విద్యార్థి గురించి ప్రయత్నం చేసి ఎముకలు విరగగొట్టించడం జరిగింది. కానీ సమాధానంలో రెండు చేతుల ఎముకలు విరిగాయంటే ప్రాణం పోలేదు అన్న మాటేనా ? ఒక మాసం అయితే ఇంతవరకు నేరస్థులను పట్టుకోలేదంటే దీనిలో ఎవరు ఇన్‌వాల్వ్ అయ్యున్నారు ? దీనిలో ఎవరు ఇన్‌వాల్వ్‌మెంట్ పర్సన్స్ ఉన్నారు ? పోలీసుకు వీక్షను తీసుకోలేదు ? 307 సెక్షన్ ఎటెంప్ట్ టు మర్డర్—ఆ విద్యార్థి చనిపోయి వుంటే ఎవరి బాధ్యత ఉన్నది ?

చూపించాము. వ్యవసాయశాఖ మంత్రిగారికి చెప్పడం జరిగింది. అక్కడ వర్షము నీరు తీయడానికి 10, 15 రోజులు పైము పడుతుంది. కాబట్టి వెంటనే దీని మీద అక్కడ విచారణ చేయిస్తే మంచిదని చెప్పాము. కాని యిపుడు మంత్రిగారు చదివిన రిపోర్టు చూస్తే 300 ఎకరాలు మాత్రం నష్టం అయిందని రెవిన్యూ మంత్రిగారు తప్పుడు రిపోర్టు యిచ్చారు. రైతులు నష్టపడి ఎం. ఆర్. ఓ ఆఫీసుకు వెళ్ళి ఆయనను చూడండి మాకు 6000 ఎకరాలు తోటలు నష్టమయినాయి అని చెప్పాము. ఇపుడు ఎకరానికి 3,000 రూపాయలు బంగారు వస్తువులు తాకట్టు పెట్టి నష్టం పడ్డాము అని ఎం. ఆర్. ఓ.గారు వచ్చి చూస్తే సరైన రిపోర్టు యిస్తారని వారు అడిగితే ఎం. ఆర్. ఓ. గారు జీపు లేదని అన్నారు. చీరాలలో మేము జీపు

ఉ. 10-30 యిస్తాము అంటే ఎం. ఆర్. ఓ. గారు పైరు లేదు అంటున్నారు. అటువంటి అధికారులమీద తక్షణమే చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. ముఖ్యంగా ఆరోజున జరిగిన విషాద సంఘటన చూస్తే అక్కడ పంటనష్టం ఏమీ లేదు కాని వ్యవసాయానికి నష్టం జరిగింది, వేరుశనగ విత్తనాలు చాలా కుళ్ళిపోయాయి. నష్టం గురించి తప్పుడు రిపోర్టు ఇచ్చారు. నేను, మా ప్రాంతం ఎం. పి. చిమటా సాంబుగారు, అక్కడి ప్రైమరీ ఎగ్రికల్చర్ కో ఆపరేటివ్ సొసైటీ ప్రెసిడెంట్. ఆ గ్రామాల సర్పంచులు-అందరం కలిసి 19వ తారీఖున దాదాపు 4, 5 గంటలపాటు ఆ ప్రాంతంలో తిరిగి రైతులను కలిసి మీ కష్టనష్టాల గురించి ప్రభుత్వానికి తెలియజేసి తప్పనిసరిగా సహాయం అందేట్టు చూస్తామని వారిని ఓదార్చడం జరిగింది. అక్కడ మొక్కలు పెరిగే దశలో విత్తనాలు కుళ్ళిపోయి చండాలపు వాసన వస్తోంది. ఇప్పుడు గనక అంచనా వేస్తే నష్టం 98 శాతం వరకు వుంటుంది. ఈ రిపోర్టు ప్రకారం 25 నుంచి 50 శాతం మాత్రమే నష్టం జరిగిందని అనడం హాస్యాస్పదంగా ఉంది. 6 వేల ఎకరాలలో 98. 99 శాతం దాకా పంట నష్టం జరిగింది. లేబెన్స్టాగా అంచనా వేయించండి, ఎంత నష్టం జరిగిందో తేలుతుందని మనవిచేస్తున్నాను.

ఇక మరొక విషయం ఏమిటంటే రైతులు చాలా నష్టపోయారు, జి. ఓ. నెం 947 లో నష్టపోయిన రైతులకు హెక్టారుకు అంటే 21/2 ఎకరాలకు 200 రూపాయల చొప్పున సహాయం చేస్తామన్నారు. పంట పూర్తిగా నష్టం జరిగింది కాబట్టి ఈ సహాయం ఏమాత్రం సరిపోదు. ఇక ఈ పరిస్థితులలో రైతులు కట్టవలసిన పన్ను బకాయిలను కూడా చెల్లించమని అడుగుతున్నట్టు తెలుస్తోంది. వారు చెల్లించవలసిన శిస్తులను; బాకీలను రద్దుచేయాలని మనవి చేస్తున్నాను. అదేవిధంగా జి. ఓ. ద్వారా ఎకరాకు 200 రూపాయలు సహాయం ప్రకటించారు, అది సరిపోదు కాబట్టి జి. ఓ. ను సవరించి ఎకరాకు 500 రూపాయలకు తక్కువ కాకుండా సహాయం చేయాలని కోరుతున్నాను. ఇక మరొక ముఖ్యమైన విషయం ఏమిటంటే, అక్కడ వున్నటువంటి డ్రైనేజీ సిస్టం సరిగా పనిచేయడంలేదు, డ్రైనేజీ సిస్టానికి సంబంధించిన కార్యక్రమాలు చురుగ్గా సాగడంలేదు. అక్కడ అంబాడి డ్రైయిన్ అని ఉంది. దాని సెకండ్ రీచ్ పూర్తిదాన్నివు వుంటుంది, సెకండ్ రీచ్‌లో వర్క్స్ మొదలుపెట్టక ఫస్ట్ రీచ్ లో వర్క్స్ మొదలుపెట్టినందున వర్షానికి నీరు నిలిచిపోయి.

దుర్భరంగా తయారైంది. ఇక అక్కడ తోటవారిపాలెం పంపింగ్ స్కీమ్ ఉంది, 15వ తారీఖు తరువాత నీళ్ళు రావని మొదలే నీళ్ళు ఇచ్చారు, వాళ్ళ దురదృష్టం కొద్దీ 10వ తారీఖున విపరీతమైన వర్షం కురిసింది. ఈ పంటలు వేసే రైతులను నేషనల్ ఆయిల్ సీడ్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం క్రింద ఎంకరేజ్ చేయవలసివుంది. అందువల్ల పంటలు నష్టపోయిన రైతులకు హెక్టారుకు 500 రూపాయలకు తక్కువ కాకుండా సహాయం చేయాలని, ఇతర రాయితీలు కల్పించాలనీ, నష్టపోయిన పంట విషయంలో తిరిగి ఎస్టిమేట్ వేయించాలని రెవిన్యూ మంత్రిగారికి, వ్యవసాయ శాఖా మంత్రిగారికి విజ్ఞప్తిచేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— అధ్యక్షా, ఎప్పుడో మాంధాతల కాలంలో బ్రిటిష్ వాళ్ళు చేసిన చట్టాలతోటే మన ప్రభుత్వాన్ని నడుపుకొంటున్నాం. దానివల్ల ఇబ్బంది వస్తోంది. రైతులకు ఎగగొట్టాలనే ఉద్దేశంతో బ్రిటిష్ ప్రభుత్వకాలంలో చేసిన చట్టాలు ఇవి. ఇందులో నేచురల్ కెలామిటీస్‌లో వడగళ్ల వానను చేర్చలేదు. నష్టపోయిన రైతులకు హెక్టారుకు 200 రూపాయలు ఇస్తారట. ఇది దేనికి అవుతుందో ఆలోచించండి. ఈనాడు 200 రూపాయలకు ఏమి విలువ ఉంది? ఏదో 20 రూపాయలు చేతికి ఇచ్చి పంపినట్టు ఉంటుంది. అనంతపురంలో ఎన్ని హెక్టార్లలో నష్టం జరిగిందో వివరాలు ఇచ్చారు. ఇళ్ళు పోయాయి. పంటలు పోయాయి, తమలపాకు తోటలు పోయాయి. పశువులు పోయాయి, అలాంటప్పుడు మీరు ఇచ్చే 200 రూపాయలు దేనికి సరిపోతాయి? ఇక మహబూబ్‌నగర్ జిల్లాలో 56 లక్షల 981 రూపాయల మిళువచేసే పంట నష్టం జరిగిందని అతి కష్టంగా అంచనా వేశారు. ఈ అంచనా కొసిరి కొసిరి కట్టిన అంచనా, నష్టం అంతకంటే చాలా ఎక్కువగా వుంటుంది. అట్లాగే ప్రకాశం జిల్లా విషయం చెప్పారు. అదీ అట్లాగే ఉంది. ఇక నల్లగొండ జిల్లా సంగతి అసలు చెప్పలేదు. నల్లగొండ జిల్లాలో వర్షం పడనే లేదా లేక పడినా మీ దృష్టికి రాలేదా? వర్షం ఇంకెక్కడెక్కడ పండిందో ఒక సమగ్రమైన రిపోర్టు సభముందు పెడితే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఇక ప్రకృతి వైపరీత్యాలలో వడగండ్ల వానను కూడా చేర్చి రైతులకు సహాయంచేసేందుకు పూనుకోవాలని కోరుతున్నాను. వరదలు తదితర ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఏ విధమైన సహాయంచేస్తారో వడగండ్ల వానవల్ల నష్టపోయినవారికి కూడా ఆ విధమైన సహాయం చేయవలసిన అవసరం ఉంది. అందుకు కేంద్ర ప్రభుత్వం ఒప్పుకొంటుందో లేదో అన్న ప్రశ్న వస్తుంది, కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించే ప్రయత్నం చేయాలి. కాని రాష్ట్ర ప్రభుత్వం తన వంతు బాధ్యతను నిర్వహించాలి. గత నాలుగు సంవత్సరాలుగా వరుసగా కరువుకు గురిఅయిన రైతులు, ఈసారైన ఏదో పంట వస్తున్నది. బ్రతుకుదామనుకొంటున్న తరుణంలో వడగళ్ల వాన వలన నష్టం అయ్యారు. ఈ రకంగా రైతులు నష్టంవల్ల బాధపడుతోంటే మరోవైపున మాంధాతల కాలంనుంచి ఇచ్చిన అప్పులు వసూలు చేయాలనుకొంటే వారి పరిస్థితి ఏమిటి? వారికి పంట వస్తే నేమి, రాకుంటే నేమి అని నిజాం కాలంలో మాదిరిగా రైతులను గోడ వెంబడి నిలబెట్టి వంగదన్నిట్టి నెత్తిన బండ పెట్టి బకాయిలు

రూలు-394 కింద ప్రత్యేకాంశము దృష్టికి తీసుకు వచ్చిన విషయములు:
రాష్ట్రంలో 10-3-1989 వ తేదీన వచ్చిన వడగళ్ళ వాన వలన జరిగిన వినాశనాన్ని గూర్చి.

వసూలుచేసే పద్ధతి మంచిది కాదు. బకాయిలు వసూలుచేయడానికి కాయెర్సివ్ మెథడ్స్ ఉపయోగించి బకాయిలను వసూలుచేయడం ఆపి రైతులకు సహాయం చేయడానికి పూనుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

(శ్రీ హెచ్. బి. నర్సెగౌడ (మడకసిర):— అధ్యక్షా, అనంతపురం జిల్లాలో గాని లేక ఇతర ప్రాంతాలలోగాని 10వ తేదీన జరిగిన ఈ భీభత్సం కనీ వినీ ఎరుగనిది. ఇంతకుముందు ఇలాంటిది జరగలేదు, ఇకముందు జరగదు. దీనివల్ల రైతులకు నష్టం జరగడమే కాకుండా విద్యుత్ స్తంభాలు, టెలిఫోన్ స్తంభాలు పడిపోవడం, భవనాలు కూలి పోవడంవల్ల ప్రభుత్వ ఆస్తులకు కూడా నష్టం వాటిల్లింది. ఆనాడు రాత్రి హిమాలయ పర్వతమే వచ్చి అనంతపురంలో పడిందా అన్న విధంగా వడగండ్లు పడ్డాయి. రాత్రి 8 గంటలకు పడిన వడగండ్లు ఉదయం వేలాది మంది వచ్చి చూసినా ఆలాగే ఉన్నాయి. రైతులు విపరీతంగా నష్టపోయారు, వారిని ఏవిధంగా ఆదుకోవాలనేది ఆర్థం కాకుండా ఉంది. ఒక ప్రక్కన వారి పశువులు పోయాయి, మరొక వైపున విలువైన తోటలు పోయాయి. ఒక ఎకరా ద్రాక్షతోట 5 లక్షల రూపాయలు విలువ చేస్తుంది, అలాంటి తోటలు పోయాయి. అదేవిధంగా ప్రపంచ నలుమూలలకూ అనంతపురం జిల్లానుంచి నారింజ పండ్లు ఎగుమతి చేయబడతాయి. అలాంటి నారింజ తోటలు పోయాయి. చిన్న చిన్న కాయలు కూడా పూర్తిగా నాశనం అయ్యాయి. అదేవిధంగా దానిమ్మగానీ, ఇతర ఫలవృక్షాలుగానీ పూర్తిగా దెబ్బతిని ఇవి బ్రతికున్న చెట్లా, ఎండిపోయినవా అనేవిధంగా తయారయ్యాయి. ఇలా నానా భీభత్సం జరిగింది. ఈ పరిస్థితిలో రైతులను ఏ విధంగా ఆదుకోవాలో ఆలోచించవలసిన సమయం ఆసన్నమైంది. అయితే సంవత్సరాదాయం ఆరు వేల రూపాయలకు మించి వున్న రైతులకు సహాయం చేయడం జరగదని, సంవత్సరాదాయం ఆరు వేల రూపాయల లోపు వున్న రైతులకు హెక్టారుకు 200 రూపాయల చొప్పున సహాయం చేస్తామని చెప్పడం సముచితం కాదు. అందువల్ల ప్రభుత్వం ఈ నార్మ్స్‌ను పునఃపరిశీలించాలని కోరుతున్నాను. ఈ కండిషన్స్ పెట్టకుండా రైతులను ఆదుకోవలసిన అవసరం ఉంది. అదేవిధంగా జరిగిన నష్టాన్ని తిరిగి అంచనా వేయించవలసిన అవసరం వుందని కూడా మనవిచేస్తున్నాను. ఎందుకంటే అనంతపురం జిల్లా కలెక్టరు వంటి నివేదిక ప్రకారం కేవలం 30, 40 లక్షల రూపాయలమేరకే నష్టం జరిగిందంటున్నారు. అది తప్ప ఒక్క అనంతపురం చుట్టుపట్ట ప్రాంతంలోనే 5, 6 కోట్ల రూపాయల మేరకు నష్టం వాటిల్లింది. అందువల్ల జరిగిన నష్టాన్ని తిరిగి అంచనా వేయించాలని కోరుతున్నాను. ఇక రైతులను ఆదుకొనేదుకు ఈ సందర్భంలో కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను. జరిగిన నష్టాన్ని తిరిగి అంచనా వేయించాలి; అదేవిధంగా రైతులు ప్రభుత్వంనుంచిగాని, కో ఆపరేటివ్ రంగంనుంచి కాని తీసుకొన్న అప్పులకు వడ్డీ మాఫీ చేయాలి. 6 వేల రూపాయలు ఆదాయం కంటే తక్కువ ఉన్నవారికే మేము ఇస్తామనే

A. 10-40 దాన్ని సడలించాలని కోరుతున్నాను. నేను ఒకటి చెప్పుతున్నాను—వారిండ చెట్టు వుంటే 5 వేల రూపాయలు ఇస్తామని, ఆదేవిధంగా ద్రాక్ష చెట్టు వుంటే 10 వేల

రూపాయలు [illegible]. అంటే ఏ కాలంలో [illegible] నష్టపోయినవారికి ఒక రూపాయి కూడా [illegible] కి [illegible] లు కాలం. అటువంటి నారమ్స్‌ను ఎత్తివేసి రైతులు ఆదుకోవడం తగదు. [illegible] సుంకరి సహృదయంతో మళ్లీ ఆలోచించి నష్టపోయిన మిగతా చోట్లకూడా మళ్లీ గ్రామాల్లో తోటలు పెంచాలంటే ఆర్థిక సహాయం కావాలని, ఇటువంటి ఆదుకు సహాయం చేయడానికి ప్రభుత్వం [illegible] రావాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రభుత్వం వారి కష్ట సుఖాలను చూడకుండా [illegible], [illegible] కొన్ని [illegible] చేస్తున్నారు. తప్పకుండా రెవిన్యూమంత్రి దీన్ని పరిశీలించి [illegible] కోరుతున్నాను. [illegible] వ్యక్తి చనిపోయాడు. అతనికి రు 2 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇస్తామని [illegible] కాకుండా రు. 10 లక్షలు ఇవ్వాలని మనవి చేస్తున్నాను.

డా. ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:— అధ్యక్ష, ఈ అకాల వర్షం వల్ల శాశ్వత కరువు జిల్లాగా గుర్తించబడిన అనంతపూర్, మహబూబ్‌నగర్ జిల్లాలకు పెద్ద ఎత్తున నష్టం జరిగింది. ఇదో కొద్దోగొప్పో మిగతా జిల్లాలకు మొదలుపడితే జరగవచ్చు. కరువు జిల్లాలు మూడు పెద్ద ఎత్తున నష్టానికి గురి అయ్యాయి. మా జిల్లా వరకు వస్తే నా నియోజకవర్గంలో వడ్డేపల్లి మండలంలో 120 ని. మీ వర్షం నమోదు అయింది. ఒక్క అర్ధగంటలో పడిన ఈ వడగండ్ల వాన వల్ల పెద్ద ఎత్తున నష్టం జరిగింది. ఎన్నో కోళ్ల ఫారాలు దెబ్బతిన్నాయి. మామిడి తోటలు సర్వనాశనం అయ్యాయి. అధికారుల రిపోర్టులో తెలిపింది ఏమిటంటే–ఒక గ్రామానికి నష్టానికి గురి అయిందని చెప్పడం జరిగింది. వాస్తవంగా ఆ గ్రామంలో మామిడి 12 గ్రామాలు సర్వనాశనం అయ్యాయి. వేలాది రైతులు పూర్తిగా సర్వనాశనం అయ్యారు. వడ్డేపల్లి గ్రామంలో కోళ్లఫారాలు శాంతిసాగర్‌లో ఎత్తుగా షెడ్లు అంతా కూలిపోయి బర్డ్స్ అన్నీ చనిపోవడం జరిగింది. అదే విధంగా ఇతర 15 గ్రామాలలో 500 ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. 50 ఇళ్లు పూర్తిగా సర్వనాశనం అయ్యాయని మనవి చేస్తున్నాను. అధికారులు తప్పుడు అంచనాల రిపోర్టు ఇవ్వడం జరిగింది. వాస్తవంగా వీరు చెప్పిన దానికన్నా రెండు, మూడు వంతుల నష్టం ఎక్కువ జరిగింది. నష్టం 280 ఎకరాలు అని చెప్పడం జరిగింది. కాని 500 ఎకరాలలో నష్టం జరిగింది. పాడి 1120 ఎకరాలు చెప్పడం జరిగింది. కాని దీనికి రెండు వంతులు అధికంగా నష్టం జరిగింది. వీరి రిపోర్టులో కోళ్లు చనిపోయినట్లు చెప్పలేదు. 6, 7 గ్రేడులు చనిపోయాయని చెప్పారు. ప్రతి గ్రామంలో 100 గ్రేడులు మేకలు చనిపోయాయి. వారు తప్పుడు రిపోర్టు సమర్పించడం జరిగింది. కర్నూలు నివాసి, వడ్డేపల్లి జాతరకు వచ్చి ఆ జాతరలో వడగండ్లవానకు గుడ్డి మరణించడం జరిగింది ఆ వ్యక్తి పేరు తెలియదు. ఈ విధంగా ఆ వడ్డేపల్లి మండలంలో ఇంకా మృతి సంభవించింది. ప్రభుత్వం హడావుడిగా రు. 200 హెక్టారుకు సహాయం ఇస్తామంటున్నారు. అది ఎందుకు పనికి వస్తుంది? కంటి నీరుమున్ను తుడుచుకోవడానికి గుడ్డలకు పనికి వస్తుంది మనవి చేస్తున్నాను. దీన్ని మీరు పెంచండి సహాయం ఎక్కువ

రూలు–304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయము: రాష్ట్రంలో 10–3–1989 వ తేదీన వచ్చిన వడగళ్ల వాన వలన జరిగిన వినాశనాన్ని గూర్చి.

మొత్తంలో ఇచ్చేటట్లు ఏర్పాటు చేయండి? ఇందులో నష్టపోయింది చిన్నకారు, సన్నకారు రైతులని మనవి చేస్తున్నాను. రుణాలను మాఫీ చేయండి? రుణాలు అధికంగా ఇవ్వడానికి బ్యాంకు ముందుకు రావాలి. రుణాలు ఇచ్చే ఏర్పాటు చేయండి. ఇళ్లు కూలిపోయినవారికి, వారి స్వంత స్థలాల్లో ఉన్నా కట్టుకోవడానికి మీరు రుణ సౌకర్యం కలిగించండి? ప్రభుత్వం యీ విధంగా ఆలోచించి చేస్తే వీరికి మనం సహాయం అందించినట్లు అవుతుంది. వన్నులు మాఫీ చేసి, రుణాల వసూళ్లను ఆపుచేసి, తిరిగి రుణసౌకర్యం ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను.

డా. ఎ. బాలకృష్ణయ్య (వనపర్తి):-- అధ్యక్షా, నాది వనపర్తి కాన్‌స్టిట్యూయెన్సీ–మహబూబ్‌నగర్ జిల్లా, సభ్యులుమాట్లాడిన ప్రకారం అనంతపూర్, మహబూబ్ నగర్ జిల్లాలు చాలా నష్టాలకు గురి అయ్యారు. చిన్నప్పుడు చూశాను–వడగండ్లు పడితే బయటకు పోయి నోట్లో వేసుకునేవారను. ప్రస్తుతము పడిన వడగండ్ల వాన ఎప్పుడూ చూసి ఎరుగలేదు. ముఖ్యంగా, నా కాన్‌స్టిట్యూయెన్సీలో మొన్న ఆదివారం పొయినప్పుడు చూశాను. ఇక్కడ ఉండగానే వార్త వచ్చింది. 4, 5 గ్రామాలు తీవ్రంగా నష్టపోయినట్లు వార్త వచ్చింది. తక్షణమే రెవిన్యూమంత్రిగారిని కలిసి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. కలెక్టరుగారితో మాట్లాడే అవకాశం కలుగలేదు. తక్షణమే కలెక్టరుతో మాట్లాడి ఏమి చేయాలో చెస్తామన్నారు. నిన్ననే నా నియోజకవర్గానికి వెళ్లడం జరిగింది. 10 రోజులు అయినా ఇప్పటికి వారు 2 లారీలలో వడగండ్లను ఒక్కొక్కటి 10–15 కిలోల బరువు గలవి తీసుకుని వచ్చారు. ఇప్పటివరకు కరగకుండా ఉన్నాయి. చాలా పంటలు నష్టం జరిగింది. వేరుశనగ పంట పూర్తిగా నష్టం అయింది. ఆక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో 200 మంది రైతులు పాల్గొన్నారు. సమావేశంలో ఎంపి, డిసిసి అధ్యక్షులు (శ్రీ గోపాలరెడ్డిగారు) ఉన్నారు. రైతుల పరిస్థితి చూస్తుంటే చాలా దయనీయంగా ఉంది. తీర్చలేని పరిస్థితి ఉన్నది. ఎట్లాగైనా, సహాయం చేయాలని డిసిసి చైర్‌మెన్‌గారిని కోరడం జరిగింది. నా చేతుల్లో ఉన్నంతవరకు నేను సహాయం చేస్తానని సమావేశంలో వారికి తెలియచేశారు. అక్కడికి వచ్చిన ఒక సర్పంచ్ విపరీతంగా విలపిస్తూ రిప్రజెంటేషన్ ఇచ్చారు మీకు ఆ రిప్రజంటేషన్ పంపిస్తున్నాను. ఇంత తీవ్ర నష్టానికి గురైన రైతులను ఆదుకోవలసిన అవసరం ఉంది. ఇటువంటి వడగండ్ల వాన కనీ వినీ ఎరుగనిది–ఎప్పుడూ చూడలేదు. ఇప్పటికి 10 కిలోలవి కరగకుండా పడి ఉన్నాయి. రెండు ఫీట్ల ఎత్తున పడి ఉన్నాయి. ఇప్పటికి వారు ఎత్తుకుని లెస్తున్నారు. మా కలెక్టరుగారికి, స్థానిక మంత్రిగారికి–శ్రీ పి. చంద్రశేఖర్‌గారికి లారీలతో వడగండ్లను తీసుకుని వచ్చి వారి కష్టాలను విన్నవించుకోవడం జరింగింది. కేవలం రు. 200 ఇస్తామంటే, వారి బాధలు తీర్చేవారము కాము. దీని విషయంలో పునరాలోచించి–శ్రీ రాఘవరెడ్డిగారు చెప్పినట్లు పాత బకాయీలు ఉన్నప్పటికి, లోన్స్ ఇచ్చి ఆదుకోవడం ప్రభుత్వం యొక్క ముఖ్య ధర్మమని భావిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:— అధ్యక్షా, ముఖ్యంగా, 10వ తేది రాత్రి మొత్తం రాయలసీమలో అకాల వర్షం, వడగండ్ల వాన పడడం జరిగింది. కర్నూలు జిల్లాలో ముఖ్యంగా ఓర్వకల్లు మండలంలో ఎక్కువ పంట నష్టం జరిగింది. మేకలు, కోళ్ళు లాంటివి చాలా చనిపోవడం జరిగింది. అక్కడ ఉన్నటువంటి రైతులు ఈ సంవత్సరం ఏదో పంటలు బాగా ఉన్నాయనే దశలో యీ వర్షాలు పడడంతో వారి ఆశలు అడియాసలు అయ్యాయి. కె. సి. కెనాల్ ప్రాంతంలో ఉన్నటువంటి పొగాకు కూడా పూర్తిగా దెబ్బతిన్నదని మిమ్మల్ని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. ముఖ్యంగా విజ్ఞప్తి చేసేది ఏమిటంటే—అక్కడ సమావేశంలో ఉన్నాము. అక్కడ ఉన్నటువంటి జిల్లా యంత్రాంగంతో జిల్లా అభివృద్ధి సమీక్షా సుందరి సమావేశాన్ని ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఇప్పుడు ఎంఎల్ఏలు పార్టిసిపేట్ చేసి ఎసెస్‌మెంటు చేసి ప్రభుత్వానికి ఒక నివేదిక ఇస్తే చాలా బాగుంటుంది. ఇంకొంచెం ప్రభుత్వం ముఖ్యంగా దృష్టిలో పెట్టుకోవాలి, మొన్న పడ్డ వర్షాన్ని పరిగణనలోకి తీసుకోకుండా మనం డ్రాట్‌ను పరిగణనలోకి తీసుకోవాలి. ఒక్క రాత్రి, కొన్ని గంటలు పడిన భయంకరమైన వర్షపాతాన్ని పరిగణనలోకి తీసుకోవడమే కాకుండా, డ్రాట్‌ను కూడా ఎసెస్ చేయాలని కోరుతున్నాను.

నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని యుద్ధ ప్రాతిపదిక మీద చేయవలసిన అవసరం ఎంతయినా వుందని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. 10-50

శ్రీ కె. జయరాం (సింగనమల) :— అధ్యక్షా, 10-3-1989 వ తేదీన నేను అనంతపురం లోనే వున్నాను. సాయంత్రం ఐదున్నర గంటల ప్రాంతంలో విశేషమైన గాలి, వర్షం ప్రారంభమైంది. వర్షం అర్ధగంటే కురిసినా, వర్షపాతం 43 నుండి 100 యం యం దాకా వచ్చింది. అనేక చీనీ, నిమ్మ, తమలపాకు తోటలకు అపారమైన నష్టం సంభవించింది. చీని చెట్లు కాయలు పడిపోయాయి. చిన్న పిందెలు పగిలిపోయాయి. అవి తిరిగి కాయలై రైతులకు ఉపయోగపడవు. అదే విధంగా జొన్న, వరి, సన్‌ఫ్లవర్ వీటికి కూడా చాలా నష్టం సంభవించింది. అనేక టెలిఫోన్ పోల్స్ పడిపోయాయి పెద్ద పెద్ద చెట్లు కూడా వేళ్ళతో సహా కూలి పోయాయి. ఈ జిల్లాలో ప్రజలు అనుకుంటున్న మాటలను బట్టి ఇటువంటి నష్టం గత 80 సంవత్సరాల్లో ఎప్పుడూ రాలేదట. ఈ సందర్భంలో ప్రభుత్వం వారు సముచితమైన సహాయం చేయాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. రైతులు అనేకమైన అప్పులు తీసుకున్నారు. వాటిని మాఫీ చేయాలి. చెల్లని కారణంగా మందులు, ఎరువులు, పిటన్నింటిని సబ్సిడీ రేట్లకు రైతులకు అందించి, వారికి వడ్డీ లేని అప్పులను యిచ్చి ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవాలి. ఈ ప్రభుత్వం చూకు అండగా వుంది అనే భావన ప్రజల్లో కలిగించాల్సిందిగా నేను కోరుతున్నాను. ఈ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలను తెలియజేస్తూ ముగిస్తున్నాను.

రెవిన్యూ శాఖా మంత్రి (శ్రీ ఓ. వీరయ్య చౌదరి) :— అధ్యక్షా, గౌరవ సభ్యులు 10 వ తేదీ నాటి వడగండ్ల వాన వలన, అధికంగా కురిసిన వర్షం వలన

రూలు -304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయము:
రాష్ట్రంలో 10-3-1989 వ తేదీన వచ్చిన వడగళ్ళ వాన వలన జరిగిన వినాశనాన్ని గూర్చి.

రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో జరిగినటువంటి నష్టం గురించి గౌరవ సభ్యులు వారి వారి అభిప్రాయాలను వెల్లడించడం జరిగింది. అదే సమయంలో యింతకముందే ఆయా జిల్లా కలెక్టర్లు ఇచ్చిన నష్టాన్ని అంచనా వేసి ప్రత్యేకంగా కూడా గౌరవ శాసన సభకు ఇవ్వడం జరిగింది. అయితే ఎచనాలో కొన్ని లోపాలు వున్నట్లు గౌరవసభ్యులు వెలిబుచ్చడం జరిగింది. ఈ దృష్ట్యా రానటువంటి విషయాలు ఏవయినా వుంటే తిరిగి వాటిని సమగ్రంగా చేసి నివేదిక ఇవ్వమని చెప్పి ఆయా జిల్లాల కలెక్టరులకు, అందరికి కావలసిన సదుపాయాలను కల్పించవలసిందిగా కోరడం జరిగింది. ముఖ్యంగా రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాలలో గదవ తారీఖు నాడు గురిసినటువంటి అధికవర్షం, వడగండ్ల వాన వల్ల నష్టం కలిగింది. ఆ జిల్లాలు అనంతపురం, కర్నూలు మహబూబ్‌నగర్, నిజామాబాదు, వరంగల్, మెదక్, నల్గొండ, ప్రకాశం మరియు రంగారెడ్డి, రఘునాథరెడ్డి గారు నల్గొండ లేదని అన్నారు. కాని వుంది.

శ్రీ మహమ్మద్ జానీ:— గుంటూరు విషయం లేదు.

శ్రీ డి. వీరంజనేయ చౌదరి :— నష్టం వుందేమోగాని, నష్టం గురించి సమాచారం అందలేదు. నష్టం జరగలేదనే అనుకుంటాను. నేను కూడా గుంటూరు జిల్లా వాడినే కదా. ప్రస్తుతం ఈ జిల్లాలలో జరిగిన నష్టాన్ని గురించి ఆయా జిల్లా కలెక్టర్లు నష్టాన్ని మదింపు చేసి సంకలించిన సమాచారం ప్రకారం గౌరవ సభ్యులకు ఈ ద్వారా తెలియజేస్తాను. అధ్యక్ష, ప్రస్తుతం అనంతపురం జిల్లాలో దీనివల్ల 13 గ్రామాల్లో నష్టం కలిగింది. దీనిలో 219 గృహాలు నష్టపోవడం జరిగింది. వాటిలో 138 గృహాలు పూర్తిగా నష్టపోవడం, 81 గృహాలు పాక్షికంగా నష్టపోవడం జరిగింది. ఈ 219 గృహాల్లో కూడా 209 మందివే అర్హత కలిగినవారుగా గుర్తించడం జరిగింది, మిగిలిన 10 మందిని అనర్హులుగా గుర్తించడం జరిగింది. అదే విధంగా ఇండ్ల నష్టానికి సంబంధించి కూడా ఇదివరకే ప్రభుత్వం ఆదేశాలు యివ్వడం, పూర్తిగా నష్టపోయిన వారికి రూ. 500, పాక్షికంగా నష్టపోయిన వారికి రూ. 200 యివ్వడానికి ఆయా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకుంటున్నారని తమద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. అదే విధంగా తోటలు ఫైర్లు, హార్టీకల్చర్, విమ్మ, బత్తాయి, యింకేవయినా తోటభూములలో వున్న పంటలు ఆ జిల్లాల్లో 212.15 ఎకరాల్లో పంట నష్టం జరిగింది. ఈ పంట నష్టం రూ. 22 లక్షల 37 వేల రూపాయలుగా కూడా కలెక్టర్ గారు సమాచారం అందించడం జరిగింది. దీనిలో కూడా మార్జినల్, స్మాల్ ఫార్మర్స్‌వి 30 మందిని గుర్తించడం, మిగతా 45 మందిని బిగ్ ఫార్మర్స్‌గా గుర్తించడం జరిగింది. మొత్తం 75 మందిలోను 25 మంది రైతులను అనంతపురం డివిజన్ లోను 50 మంది రైతులను ధర్మవరం డివిజన్ లోను గుర్తించడం జరిగింది.

[illegible] అనంతపురం డివిజన్‌లో ఒక వ్యక్తి రెండు ఎకరాలు [illegible] జరిగింది. స్మాల్ ఫార్మర్స్‌కు కలిగిన నష్టం రూ. 8 [illegible] జరిగింది. ధర్మవరం డివిజన్‌లో ఎకరాకు పదిహేను

80 మంది. 400 ఎకరాల్లో వ్యాడి సాగుచేస్తున్నారు. మీరు 80 మందిని స్మాల్ ఫార్మర్స్‌గా గుర్తించడం జరిగింది. 80 మందికి సంబంధించిన నష్టాన్ని రూ. 8 లక్షల 40 వేల రూపాయలుగా గుర్తించడం జరిగింది. అదే విధంగా పదిమందికి సంబంధించిన నష్టాన్ని 2 లక్షల 80 వేల రూపాయలుగా గుర్తించడం జరిగింది. ఈ పంటలకు సంబంధించి టోటల్‌గా రూ. 11 లక్షల 20 వేలు నష్టంగా గుర్తించడం జరిగింది. గౌరవసభ్యులు అన్నట్లు ఆ జిల్లాలో వ్యక్తుల ప్రాణ నష్టం ఏమీ జరుగలేదు. వచ్చిన సమాచారం ప్రకారం. ఏదైనా వుంటే వారు తెలియజేస్తే.....

శ్రీ జె. పి. దివాకర రెడ్డి :— అధ్యక్షా, ఒక వ్యక్తి చనిపోయాడు. మీకు అధికారులు చెప్పిందే కరెక్టు అనుకుంటే ఎట్లా?

శ్రీ డి. వీరయ్య చౌదరి :— నేను కరెక్టు అనలేదు. మీరు చెప్పిన సమాచారం పున: పరిశీలన చేసి చర్య తీసుకుంటాము. ప్రాణ నష్టం జరిగిన దాని గురించి కలెక్టర్ వెరిఫై చేసి, మిగతా వారితో బాటు ఆ కుటుంబానికి సదుపాయం కల్గజేయడానికి ప్రయత్నం చేస్తాము.

ప్రకాశం జిల్లాకు వచ్చేసరికి, వేటపాలెంలో తోటపాలెం పంపింగ్ స్కీము అని లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము ఉంది. కొంత మెట్ట, మాగాణి భూమి ఉంది. కలెక్టరు గారు పంపిన సమాచారం ప్రకారం 2,350 హెక్టార్ల భూమి ఆ లిఫ్ట్ క్రింద సాగు చేస్తున్నారు. వేరుశెనగ పంట వేస్తారు. సుమారు 140 హెక్టార్లలో పంట ఈ వర్షం వల్ల దెబ్బతిందని కలెక్టరు పంపిన సమాచారం వల్ల తెలిసింది. ఎం. ఆర్. వో. ఇన్‌వైంలో రమ్మంటే పనులు ఉన్నాయని అన్నారని చెప్పారు దాని మీద కలెక్టరు ద్వారా ఎంక్వయిరీ చేయించి తగిన చర్య తీసుకోవడానికి సంబంధిత కలెక్టరుకు ఆదేశాలివ్వడం జరుగుతుంది ఇంకా ఎక్కువ నష్టం జరిగింది, ఈ సమాచారం కరెక్టు కాదు అన్నారు. కనుక మళ్ళీ ఒకసారి పరిశీలన చేయించి, వాస్తవ నష్టాన్ని అంచనా వేయాలని కలెక్టర్లకు ఆదేశాలివ్వడం జరుగుతుంది.

మహబూబ్‌నగర్ జిల్లాలో కూడా నష్టం సంభవించిందని గౌరవ సభ్యులు ఆందోళన చెందారు. ఇక్కడ ఎఫెక్ట్ అయిన గ్రామాలు 8. వీటిలో ఇళ్లన్నీ కూడా పార్షియల్‌గా ఎఫెక్ట్ అయినట్లు సమాచారంలో ఉంది. 232 గృహాలు సాక్షికంగా నష్టపడినట్లు రిపోర్టులో తెలిపారు. రూ 9,443 లక్షలు మొత్తంగా అంచనా వేశారు. పార్షియల్‌గా దెబ్బతిన్న గృహాలకు 1 రూ. 200 నష్ట పరిహారం చెల్లించడానికి జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకున్నారు.

ఎగిక్యూటివ్ (కర్నూలు) — జడ్చర్లలో 286 ఎకరాలలో పంట దెబ్బతింది. వరి పంట 1100 ఎకరాలలో దెబ్బతింది, 18 ఎకరాలలో చెరకు పంట 24 ఎకరాలలో ఇతర పంటలు దెబ్బతిన్నాయి. మొత్తం అంచనా వేసిన నష్టం రూ. 56,981. 7 మేకలు, 60 గొర్రెలు, 7 దూడలు చనిపోయినట్లు తెలిసింది. మొత్తం పశు నష్టం రూ. 30 వేలు.

రూలు–304 క్రింద ప్రభుత్వము దృష్టి తీసుకు వచ్చిన విషయము: రాష్ట్రంలో 10–3–1989 వ తేదీ; వచ్చిన వడగళ్ల వాన వలన జరిగిన వినాశనాన్ని గూర్చి.

కర్నూలు జిల్లాలో ఒక మహిళ చనిపోయింది. నలుగురు బాలికలు చనిపోయారు. వారిలో ముగ్గురికి ఎక్స్‌గ్రేషియా పొందడానికి అర్హత లేదని అన్నారు. దీని విషయంలో వాస్తవాలు వేరే ఉంటే, గౌరవ సభ్యులు చెపితే, తిరిగి ఎంక్వయిరీ చేయించి, అర్హత ఉంటె ఇప్పించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. ఇళ్ల విషయంలో పూర్తిగా నష్టం అయినవి 5, పార్షియల్‌గా నష్టపడినవి 54, మొత్తం నష్టం రు. 55 వేలు అని అంచనా వేశారు. 3,082 గొర్రెలు, ఒక గేదె, చనిపోగా మొత్తం నష్టం రు. 9 లక్షల 36 వేల 400గా పరిగణించడం జరిగింది.

వరి పంట 173.60 ఎకరాలో నష్టపడింది. దానిలో 109.77 ఎకరాలు స్మాల్ ఎండ్ మార్జినల్ ఫార్మర్స్‌కి చెందినవి. రు. 3 లక్షలు మొత్తం అంచనా వేశారు. కర్బూజా, పుచ్చకాయలు 522 ఎకరాలలో సాగు చేయడమైంది. తుంగభద్ర రివర్ బెల్ట్‌లో ఆక్రమణ చేసి కొందరు పేద రైతులు వేసుకున్నారు. ఇది ఆక్రమణ భూమి. కనుక నష్టపరిహారం ఇవ్వలేదని తమ ద్వారా మనవి చేస్తున్నాము.

శ్రీ జె. సి. దివాకరరెడ్డి :– వారు చాలా పేద వారు. వారు నష్టపడితే ఇవ్వక పోతే ఎట్లా?

శ్రీ డి. వీరయ్య చౌదరి :– ఏదయినా ఉంటే చెప్పండి. ప్రభుత్వపరంగా వీలుంటే చూద్దాము. అనుమతి లేకుండా ప్రభుత్వ భూమిలో సాగు చేశారు. ఉన్న విషయం చెప్పాను.

నిజామాబాద్‌లో ఒక వ్యక్తి చనిపోయాడు. ఇళ్ల నష్టం ఏమీ లేదని అన్నారు. రెండు ప్రభుత్వ ఆఫీసుల రేకులు గాలికి పోయాయి. పశునష్టం జరిగింది. 8 ఆవులు, 7 దూడలు, 10 గొర్రెలు, 10 మేకలు నష్టపడినాయి.

హార్టీకల్చర్‌కి సంబంధించి ముఖ్యంగా మామిడిచెట్లు నష్టపడినాయి సుమారు 50 శాతం పంట కూడా నష్టమైనట్లు నివేదికల వల్ల తెలిసింది.

వరంగల్ జిల్లాలో ఒక పెద్ద వ్యక్తి చనిపోయాడు. నష్టపడిన పశువులు 571గా అంచనా వేశారు. వాటి విలువ ఇంకా రిపోర్టులో రాలేదు.

మెదక్ జిల్లాలో 22 ఇళ్లు పాక్షికంగా నష్టపడినట్లు తెలిసింది. నష్టం రు. 12 వేలుగా నిర్ణయించడం జరిగింది. పశు నష్టాలు రు. 184.87 వేలుగా నిర్ణయించడమైంది. సన్‌ఫ్లవర్ పంట 92 ఎకరాలలో నష్టపోయినట్లు. 182 ఎకరాలలో ఇతర పంటలు దెబ్బతిన్నాయని తెలిసింది. నష్టం రు. 5.96 లక్షలు. ఉద్యాన పంటలు నష్టం 274 ఎకరాలలో నష్టపడినట్లు చెప్పడం జరిగింది.

[illegible] జిల్లాలో 869 ఎకరాలలో నష్టపడినట్లు తెలిసింది. [illegible] రంగారెడ్డి జిల్లాలో ఇద్దరు పెద్దవాళ్లు [illegible] ఇళ్లు పాక్షికంగా నష్టపడినాయి. 20 పశువులు నష్టపడ

నాయి. వరి పంట 236 ఎకరాలలో నష్ట పడింది. 153 ఎకరాలలో వేరుశెనగకు నష్టం వచ్చింది. రు. 58.51 లక్షలు ఈ జిల్లాలో నష్టంగా అంచనా వేశారు.

ఇప్పడున్న నిబంధనల మేరకు ప్రభుత్వం ఈ విధంగా ఆర్థిక సహాయాన్ని అందించడానికి జిల్లా కలెక్టర్ల ద్వారా చర్యలు తీసుకుంటుంది.

ఒక వ్యక్తి చనిపోతే రు. 5 వేలు ఎక్స్‌గేషియాగా అర్హత కలిగిన వారికి ఇవ్వడం జరుగుతుంది. పిల్లలు చనిపోతే రు. 2 వేలు ఎక్స్‌గేషియాగా ఇస్తారు. అనంతపూర్‌లో ఒక వ్యక్తి చనిపోయినట్లు దివాకర రెడ్డిగారు చెప్పారు. ఈ విషయం వెంటనే పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాము. ఇళ్లు పూర్తిగా నష్టపడితే రు. 500. పాక్షికంగా నష్టపడితే రు. 200 ఇవ్వడం జరుగుతుంది. అర్హత గల వారికి ఒక హెక్టారు భూమిలో పంట దెబ్బతింటే రు. 200 ఆర్థిక సహాయం ఇవ్వడం జరుగు ఉ. 11-10
తుంది. కాకపోతే వారి ఆదాయం రు. 6 వేలకు మించరాదు. ఈ చర్యలన్నీ కలెక్టర్ల ద్వారా తీసుకుంటామని మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులు మరికొన్ని అంశాలను చెప్పడం జరిగింది. ఇంతకు ముందే దివాకరరెడ్డి గారు చెప్పిన విషయాలను కూడా ప్రాణ నష్టం, పశు నష్టం జరిగిందని వారన్నారు. రిపోర్టులో పశు నష్టం గురించి రాలేదు. ఆ విషయం కూడా పరిశీలించి గౌరవ సభ్యులకు తెలియజేస్తాను. ఎందుకంటే అక్కడ జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి కలెక్టర్లుకు అధికారాలున్నాయి. ఆ విధంగా వారికి చెప్పడం జరిగింది. రాఘవరెడ్డిగారు ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగే నష్ట పరిహారం ఈ వడగళ్ల వానకు సంబంధించి ఇవ్వాలని చెప్పడం జరిగింది. ఇదివరకే 17-10-1987 జి. ఒ. ద్వారా ఉత్తరువులు ఇవ్వడం జరిగింది, దీనిని దానిలో చేర్చడం జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- వరద నష్టానికి ఏ విధంగా ట్రీట్ చేస్తారో దీనికి కూడా అదే విధంగా ట్రీట్ చేయాలని చెప్పాను. ఆ విధంగా చేర్చమని కేంద్ర ప్రభుత్వాన్ని కోరవలసిన అవసరం ఉంది. ఎందుకంటే చెట్టు ఆకులు కూడా రాలిపోయి, చెట్టు కూడా పనికి రాని పరిస్థితి వస్తున్నది కనుక వరద నష్టాలకు ఏ విధంగా కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తాయో అదే విధంగా దీనికి కూడా భరించాలి. గ్రాంట్‌గా ఇవ్వవలసిన అవసరం ఉంటుందని నేను చెప్పాను.

శ్రీ డి. వీరయ్య చౌదరి:-మీరు చెప్పిన సూచన మంచిదే. మీరు చెప్పినట్లుగా చేర్చడానికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు ప్రాస్తాము. ఒక ప్రక్క రైతులు నష్టపోయారని బాధ పడుతున్నాము, బకాయి పడిన పన్నులను, రుణాలను వసూలు చేస్తున్నారని సభ్యులు అన్నారు. సహజంగా మానవతా దృష్ట్యా విపత్తులు, ఆపదలలో ఉన్నప్పుడు ఇటువంటి చర్యలు తీసుకోరు. ఎక్కడయినా తీసుకొంటే అటువంటిదీ నిలుపుదల చేస్తాము. వారిని ఇబ్బంది పెట్టకుండా ఈ నష్టానికి గురయిన వాతి వసూళ్లను వాయిదా వేస్తాము. అర్హత లేని వారికి ఇచ్చే అవకాశం నిబంధనల మేరకు లేదు. కాబట్టి ఇటువంటి వారికి సంబంధిత అధికారులతో సంప్రదించి రుణ సౌకర్యం ల్పించడానికి, తిరిగి వ్యవసాయం చేపట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొంటుంది.

రూలు–304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయము: రాష్ట్రంలో 10–3–1989 వ తేదీన వచ్చిన వడగళ్ళ వాన వలన జరిగిన వినాశనాన్ని గూర్చి.

శ్రీ మహ్మద్ జానీ:–మంత్రిగారు చెప్పిన సమాధానం విన్న తరువాత అనంతపురంలో, కర్నూలు ఇంకా తెలంగాణా ప్రాంతంలో కొన్ని జిల్లాలలో మరి దానితో బాటుగా గుంటూరు, ప్రకాశం జిల్లాలలో కూడా విపరీతమైన నష్టం జరిగింది. దురదృష్టవశాత్తు గుంటూరును ఒమిట్ చేసారు. ప్రకాశం జిల్లా గురించి చెప్పారు. ఏరకంగా ఎకరా నష్టం జరిగిన దానికి హెక్టారుకు రెండు వందల రూపాయలు ఇస్తే ఏ మేరకు సరిపోతుంది, రైతును ఏవిధంగా ఆదుకొన్నట్లు? కనీసం వెయ్యి రూపాయలు సహాయం చేసినట్లయితే అది సహాయం అనబడదు. దేనికి ఆ రెండు వందలూ సరిపోదు. దానిని ఎన్‌హాన్స్ చేయడానికి మంత్రిగారు నిర్ణయం తీసుకోవాలి. గుంటూరు జిల్లాలో మిర్చికి ఎంపిందించి–రైతులు కల్లాల్లో మిర్చి ఎండబెట్టిన పరిస్థితిలో లక్షలాది రూపాయలు మిర్చి పాడైపోయిన సంగతి మీ దృష్టికి వచ్చిందా? ఆసియాలో చాలా పెద్ద మార్కెట్ అయిన గుంటూరు అగ్రికల్చర్ మార్కెట్–కోట్లాది రూపాయల మిర్చి రైతులు అమ్మకోవడానికి తెచ్చిన సందర్భంలో విపరీతమయిన వాన వల్ల లక్షలాది రూపాయల మిర్చి పాడైపోయారు. ఆ సంగతి మీ దృష్టికి రాలేదా? ఆ రైతులను మీరు ఏవిధంగా ఆదుకోబోతున్నారు?

శ్రీ ఉ. వీరయ్య చౌదరి;– మిర్చి కల్లాల్లో ఆరబోసుకొన్నప్పుడు వర్షం వల్ల తడిచి నష్టం జరిగింది అంటే–మరి ఇటువంటి విషయాలు వచ్చినప్పుడు ఇంకా కొన్ని అదనంగా ఎంక్వయిరీ చేస్తాము. ఈ పరిధిలో జరిగినప్పుడు అదనంగా చాలా కన్సిడరేషన్స్ వస్తాయి. అదనపు భారం పడుతుంది. అలాగే వర్షం వచ్చినప్పుడు రైతు పక్షంగా మనకు మనం జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటాము. అలాగే ఇటుక రాళ్ల సంగతి. వర్షం వచ్చినప్పుడు–ఎవరయితే దానిలో భాగస్వాములుగా ఉన్నామో–అప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవలసిన బాధ్యత, అవసరం రైతుకు ఎంతయినా ఉంది.

శ్రీ మహ్మద్ జానీ :– అంతేనంటారా? రైతుకు నష్టం జరగలేదు అంటారా? లేకపోతే రప్పు రైతుందని చెప్పి వాళ్ళ మీద .....

శ్రీ ఉ. వీరయ్య చౌదరి;– నష్టం జరగలేదని చెప్పడం లేదు. మనం కూడా బాధ్యత వహించాలి.

శ్రీ మహ్మద్ జానీ :– మిగతా జిల్లాలలో జరిగిన నష్టం గురించి కలెక్టర్లను మీరు అడిగినప్పుడు గుంటూరు జిల్లాలో నష్టం ఉన్నదా? లేదా అని అడగరా? ఇప్పటికయినా ఆ చర్య తీసుకొంటారా? గుంటూరు జిల్లా కలెక్టరు ద్వారా.....

శ్రీ ఉ. వీరయ్య చౌదరి;– మొదటే చెప్పాను. గుంటూరు నుంచి సమాచారం రాలేదని. ఇపుడు కలెక్టరును అడుగుతాను.

శ్రీ మహ్మద్ జానీ :– రాలేదు, అనలేదు నష్టం జరగలేదని అన్నారు. కనీసం ఇప్పుడయినా సమాచారం తెప్పిస్తారా?

రూలు–304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేవలసిన వచ్చిన విషయము:
రాష్ట్రంలో 10–3–1989 వ తేదీన వచ్చిన వడగళ్ళ వాన వలన జరిగిన వినాశనాన్ని గూర్చి.

శ్రీ డి. వీరయ్య చౌదరి :– కలెక్టర్సుని మనం అడగవలసిన అవసరం లేదు. ఏదయినా ఇటువంటి విపత్తులు సంభవించినప్పుడు, ప్రభుత్వానికి సమాచారం అందజేయడం వారి బాధ్యత, కర్తవ్యం... .....

శ్రీ మహ్మద్ జానీ ;– గుంటూరు జిల్లా కలెక్టరు తమ బాధ్యతను నిర్వహించలేదు.

శ్రీ డి. వీరయ్య చౌదరి :– నన్ను చెప్పనివ్వండి. ప్రభుత్వానికి, అధికారులకూ కూడా కొన్ని బాధ్యతలుంటాయి. ఇటువంటి నష్టం జరిగినప్పుడు జిల్లా కలెక్టరు తగు చర్యలు వెంటనే తీసుకొని, ప్రభుత్వం అనుమతి తరువాత తీసుకోవచ్చు. స్టేండింగ్ ఆర్డర్సు ఉన్నాయి. కాని కలెక్టరు తెలియజేయలేదు. కొన్ని పరిమితులు, విధులు అవసరం అనుకొంటే వారు నిర్వర్తించవచ్చు, ఏదయినా ఉంటే నా దృష్టికి కూడా రాలేదు. నేను 10 వ తేది తరువాత గుంటూరు మూడు సార్లు వెళ్ళాను. చాలా మంది రైతులు వచ్చారు. ఏ రైతూ కూడా నష్టం విషయం గురించి రిప్రజెంటు చేయలేదు.

శ్రీ మమహ్మద్ జానీ ;– కలెక్టరు చర్య తీసుకోలేదు ఇప్పటి కయినా గుంటూరు జిల్లా నుంచి సమాచారం తెప్పిస్తారా ?

శ్రీ డి. వీరయ్య చౌదరి :– 12 వ తేదీన జిల్లా అభివృద్ధి సమీక్షా మండలి మీటింగు జరిగినప్పుడు నేను వెళ్ళాను. ఆ రోజు ఏ సభ్యుడూ ఈ విషయాన్ని ప్రస్తావించలేదు.

శ్రీ మహ్మద్ జానీ :– ఇప్పటికయినా తెప్పిస్తారా ?

శ్రీ డి. వీరయ్య చౌదరి :– ఆ రోజున మీరు కూడా ఉన్నారు. మీరు కూడా చెప్పలేదు.

చైర్మన్ :– 10 వ తేదీన ఇన్సిడెంట్ జరిగింది. 12వ తేదీన ప్లానింగ్ బోర్డు మీటింగు జరిగింది. అందరు సభ్యులూ ఆ రోజున అక్కడ ఉన్నారు.

శ్రీ మహ్మద్ జానీ :– సభ్యులందరూ ఇక్కడే ఉన్నారు.

శ్రీ డి. వీరయ్య చౌదరి ;– 12 వ తేదీ ఆదివారం, జానీ గారు కూడా వచ్చారు కాని వారు కూడా ఆ రోజు రెయిజు చేయలేదు.

శ్రీ మహ్మద్ జానీ ;– మీరు కలెక్టరు గారిని అడుగుతారా ? గుంటూరు జిల్లా కలెక్టరు గారిని ఆదేశిస్తారా ? లేదా ? నష్టం జరిగిన విషయం గురించి.

శ్రీ డి. వీరయ్య చౌదరి :– ఆదేశించవలసిన అవసరం ఏ మాత్రం లేదని నేను భావిస్తున్నాను. ఆరోజు మీరు కూడా వచ్చారు. శాసన సభ్యులు చాలా మంది సమావేశానికి వచ్చారు. నేను పట్టుదలకు కాదు. ఏ రైతూ కూడా వచ్చి చెప్పలేదు. 12 వ తేదీన వెళ్ళాను. ఈ మధ్య కూడా ఇంకొకసారి వెళ్ళడం జరిగింది.

రూలు–304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయము: రాష్ట్రంలో 10–3–1989 వ తేదీన వచ్చిన వడగళ్ళ వాన వలన జరిగిన వినాశనాన్ని గూర్చి.

ఆ రోజు ఏ శాసన సభ్యుడూ ఈ విషయం గురించి చెప్పలేదు. కలెక్టరు ఉన్నారు జిల్లా అధికారులు ఉన్నారు. ఎవరూ రెయింజు చేయడం జరగలేదు, నష్టం జరగ లేదని నేను అనుకొన్నాను. వాళ్ళు చెప్పినట్లు మరలా అడుగుతాను. ఏమి పోయిందినిలో. అయితే నేను ఏమంటున్నానంటే వర్షం వచ్చి తడిసిన ప్రతి దానికి ప్రభుత్వం బాధ్యత వహించి, నష్టం పోయిన దానిని చెల్లించాలంటే ప్రభుత్వానికి సాధ్యం అయ్యే విషయం కాదు.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :– అధ్యక్షా, ఒక్కవక్క ప్రకృతి వైపరీత్యం వల్ల ఇంత నష్టం జరిగిందని మేము ఒకటే బాధపడుతున్నాము. ప్రకృతి వైపరీత్యంతో ప్రజలు బాధ పడుతున్నారు. ఈ వ్యవస్థ ఉందని మేము చెబుతున్నాము. మంత్రి గారి జవాబు, ఈ ప్రభుత్వ వైపరీత్యంతో మాకు ఏమి చేయాలో అర్థం కావడం లేదు. అటు ప్రకృతి వైపరీత్యం, ఇటు ప్రభుత్వ వైపరీత్యం కనిపిస్తోంది. వాస్తవానికి జరిగిన నష్టానికి, దినికి హస్తిమశకాంతం బేధం ఉంది. ఈ రిపోర్టు మంత్రిగారు తయారు చేసారని నేను అనను. ఏ దామాషాలో తయారవు తున్నాయో నేను చెప్పడం లేదు.వచ్చిన రిపోర్టులు మంత్రిగారు జాగ్రత్తగా పరిశీలన చేసుకొని, మా ఆవేదనలో పాలు పంచు కోవలసిన ఆవసరం ఎంతయినా ఉంది. ఈ రోజు తుంగభద్ర నది లోవల, రివర్‌బెడ్‌లో జనరేషన్స్ నుంచి పుచ్చ, కరుబూజ, కళింగ పండ్లు పెంచుతున్నదానిని, ఈ రోజు ఆక్రమ ఆక్రమణ అని చెబుతూ, వారిని త్రోసి వేస్తున్నారు. ఇంత కంటే ఘోరం ఏముంది? వాళ్ళు పేద వాళ్ళు. 10 రూపాయలు వడ్డీకి తెచ్చుకొని అక్కడ పెట్టు కొంటే, మొత్తం కొట్టుకుపోయి నాశనం అయ్యే పరిస్థితి ఏమిటి? రైతుల విషయమా– కొన్ని మండలాల సంగతి ప్రస్తావనే లేదు. ఉదాహరణకు మొల్లకల్ మండలం గురించి చెప్పాను. మొల్లకల్ మండలం, తాడికొండ గ్రామం లోవల ప్రతి హరిజనుడికి 1000 రూపాయలు ఇచ్చి గుడిసెలు వేయిస్తే, ఈ రోజు అక్కడ గుడిసెలు కొట్టుకు పోయి, ఆడ్రెసు లేని విధానం ఉంది. అంతా నాశనం అయిపోయాయి. దాని గురించి రిపోర్టులో లేదు. వడ్డేపల్లి మండలంలో ఒక వ్యక్తి చనిపోయిన విషయం అందరికి తెలుసు. దాని గురించి ప్రస్తావన లేదు. వాస్తవానికి రిపోర్టుకూ ఎలాంటి పొంతన కుదరడం లేదు. హస్తిమశకాంతం బేధం ఉంది. ఇది ప్రభుత్వ వైపరీత్యంగా మేము భావిస్తున్నాము. ఈ వైపరీత్యం నుంచి సభ్యులను కాపాడండి. ఇప్పటికయినా జరిగిన వాస్తవాలను చెప్పమని మంత్రిగారిని కోరుతున్నాను. ఇప్పటికయినా వాస్తవాలను వాస్తవాలుగా సభ ముందు ఉంచండి. మనం అందరమూ కలిసి, సభ్యుల యొక్క ఆవేదనను పంచుకొంటూ పేద ప్రజలకు సహాయం చేయడానికి ప్రయత్నం చేద్దాము. కేంద్ర ప్రభుత్వం వారిని మీరు ఇప్పుడు అడగవలసిన పని, ఆగవలసిన అవసరం లేదు. మీరు ఇప్పటికిప్పుడు ఇవ్వవచ్చు. తరువాత కేంద్రాన్ని అడిగి రీఇంబర్స్ చేసుకోవచ్చు. మనకున్న ఫినాన్స్ కమిషన్ ద్వారా రీఇంబర్స్ చేయండి. దాని ప్రకారం ఉన్న పద్ధతిలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు దానిని ఇన్‌వోక్ చేస్తూ, దానికి తక్షణమే సహాయం చేయడానికి చర్యలు తీసుకోండి.

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయము: రాష్ట్రంలో 10-3-1989 వ తేదీన వచ్చిన వడగళ్ళ వాన వలన జరిగిన వినాశనాన్ని గూర్చి

శ్రీ డి. వీరయ్య:- ఏ విధమైన ప్రికాషనరీ మెజర్స్ తీసుకోవానికి అస్కారంలేకపోయింది. చాలా సడెన్‌గా వచ్చి నష్టం జరిగింది. జరిగిన నష్టాన్ని కలెక్టర్స్ పరిగణనలోకి తీసుకోలేదని చెప్పారు. రిఎగ్జామిన్ చేసి వాస్తవ పరిస్థితుల్ని దృష్టిలో పెట్టుకొని జరిగిన నష్టాన్ని సరిగా అంచనా వేసి రిపోర్టు పంపవలసిందిగా తిరిగి కలెక్టర్లను ఆదేశిస్తాము. వారి నుండి వివరాలు సేకరించి పంపిస్తాము. ఇక, సమరసింహారెడ్డిగారు మరో విషయం తుంగభద్రకు సంబంధించి అడిగారు. దానిపై కలెక్టరు నివేదిక పంపారు, అది ప్రభుత్వ పరిశీలనలో వుందని పంపివేస్తున్నాము.

Sri Shivrao Shetkar (Narayankhed).—Regarding the damage, destruction and devastation caused by the hailstorm, the Minister has read the report about Medak District. It is not at all based on facts. In my district and more particularly in four Mandals-Kolhari, Kangti, Sangareddy and Pattancheruvu—lot of devastation has been caused. In Kangti and five villages of Sultanabad-Gosaipalli, Bokasgaon, Anthergoan and Mubarakpur—500 houses have been damaged. No tile is in tact and where is no roof at all. The partially damaged houses are 300. Crops have fallen. For paddy, the extent is about 55 acres. Mango and Tamarind crops have suffered severely. There is no fruit in the trees at all. Hundreds of trees give a deserted look like wise. Sun flower, Onion and Wheat have been destroyed. In Kangti, no crop is there. All the crops that have been raised have fallen to the ground. But your report says only 22 houses have been damaged, which is very strange This is how your administration is being run wherein the real facts are not brought forth on the Table of the House. There is no crop in Pattancheruvu area and thousands of mango trees in Sangareddy are without fruits. In one Mandal the damage is estimated to be Rs. 15 lakhs and in Kangti it is about Rs. 10 lakhs. In Sangareddy and Patfancheruvu lakhs of rupees have been lost. Your report is totally disappointing. My submission is, please submit a complete report before the House My request is that the Rehabilitation Commissioner should visit the area so that the real facts would come out.

శ్రీ బి. బాల్‌రెడ్డి (కారవాన్) :-10-3-89 వాడు వచ్చిన వడగండ్ల వానకు రంగారెడ్డి జిల్లాలో కూరగాయలు బాగా దెబ్బతిన్నాయి. అలాగే రామ్‌నగర్ బిడ్జి దగ్గర శ్రీనివాస్ అనే అబ్బాయి ఆ వాగులో పడి గోతాళాలో తేలాడు, చనిపోయి. చాలా కూరగాయల తోటలు, కోళ్ల ఫారమ్స్ బాగా దెబ్బతిన్నాయి. వాటికి నష్ట పరిహారం ఇస్తారా? చనిపోయిన శ్రీనివాస్ తల్లిదండ్రులకు ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తారా?

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయము:
రాష్ట్రంలో 10-3-1989 వ తేదీన వచ్చిన వడగళ్ళ వాన ఎలన జరిగిన వినాశనాన్ని గూర్చి.

డాక్టర్. ఎస్. చంద్రమవులి :— చీరాల మండలంలో వున్న తోటవారిపాలెం పంపింగ్ స్కీమ్ క్రింద 6 వేల ఆయకట్టు గల భూమి వుంది. అది మొరక అయి నప్పటికీ వెట్ క్రిందనే లెక్క. నేను 1 వ తేది వెళ్ళాను. తిరిగి 19 వ తేదీ వెళ్లి చూశాను. కలెక్టరు గారు బహుశ: 14, 15 తేదీల్లో వెళ్లి చూసి రిపోర్టు పంపివుంటారు. తిరిగి మరల రిపోర్టు పంపమని అడగండి. వాస్తవ విషయాలు తెలుస్తాయి. సుమారు నాలుగున్నర కోట్ల రూపాయల విలువ గల పంట దెబ్బతిన్నది. ఒక్క చీరాల మండలంలోని 6 వేల ఎకరాలు దెబ్బతింది. ఎగ్రికల్చరల్ ఆఫీసర్స్‌ను పంపి తక్షణం చర్యలు తీసుకోవాలని, స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్‌కు సహాయ పడాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— నల్గొండ జిల్లాలో వంటలే గాక పైకములు ఎగిరిపోయి, కూలిపోయి చాలా ఇండ్లు కూడా దెబ్బతిన్నాయి. అలాగే కేవలం వరి పైరే గాక ఇతర పంటలు కూడా దెబ్బతిన్నాయి. ఆ వివరాలు రాలేదు. మరల కలెక్టరు గారికి ఉత్తర్వు పంపి వాస్తవంగా ఏ ఏ పంటలు నష్టపడ్డాయి, ఎన్ని ఇండ్లు నష్ట పడ్డాయి అనే వివరాలు తెప్పిస్తారా?

శ్రీ జె. సి. దివాకర రెడ్డి :— ఒక వైపు ప్రకృతి వైపరీత్యం, మరొక వైపు ప్రభుత్వ వైపరీత్యంతో ప్రజల ఆశలు అడుగంటిపోతున్నాయి, నిరాశ మింటికెగుస్తున్నది. హెక్టారుకు 200 రూపాయలు నష్ట పరిహారం ఇస్తున్నట్లు చెప్పారు. ఇవి ఎప్పుడో బ్రిటిష్ కాలం నాటి రూల్స్, ధరలు పెరిగిన దృష్ట్యా కాలానుగుణ్యంగా ఆ రేట్లను పెంచవలసిన అవసరం వుంది. హావుసింగ్ స్కీమ్‌కు సంబంధించి 8నుండి 12 వేల రూపాయలు ఇచ్చి పెడుతున్నారు. కాని పూర్తి నష్టం అయితే 500 రూపాయలు, పాక్షికంగా అయితే 200 రూపాయలు నష్ట పరిహారంగా ఇస్తున్నారు. తాటాకు గూడు, పెంకు మూటల పిమెంటు కాని ఆ డబ్బుతో రాదు. ఎప్పుడో తాతల నాటి అండ వున్న రూల్స్ మార్చి నేటిని పెంచాలి. ఎంత పెంచుతారో అనువి చేస్తారా?

శ్రీ ఓ. వీరయ్య చౌదరి:— ప్రకృతి వైపరీత్యం ప్రభుత్వ వైపరీత్యం అని గౌరవసభ్యులు చెప్పడం విచారకరం. సమరసింహారెడ్డి గారు అసలు ప్రభుత్వం అనేది వున్నదా అని అడిగారు. ఇది ప్రజల ప్రభుత్వం, ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వం, ప్రజల కోసం పని చేసే ప్రభుత్వం. అయితే ఈ ప్రభుత్వానికి కొన్ని పరిధులు వున్నాయి. రూల్స్ రిలాక్స్ చేసిన తరువాతనే 200 రూపాయలు, 500 రూపాయలు ఇస్తున్నాము. ఇవి ఇది వరకు లేవు, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత చేసినవే.

శ్రీ జె. సి. దివాకరరెడ్డి :— 500 రూపాయలు సరిపోతాయా?

రూలు–304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయము:
రాష్ట్రంలో 10–3–1989 వ తేదీన వచ్చిన వడగళ్ళ వాన వలన జరిగిన వినాశనాన్ని గూర్చి.

శ్రీ డి. వీరయ్య చౌదరి :– 500 రూపాయలు పరిహారం అంటే ఇది వరకు వున్నటువంటిది ఎన్‌హాన్స్ చేసి యిచ్చాము. మీరు కూడా యిది వరకు ప్రభుత్వంలో వున్నారు, ఏమి చేశారు కొంచెం ఆలోచన చేసుకొని చెప్పండి. మనకు వున్న పరిధులను దృష్టిలో పెట్టుకొని, ఆర్థిక వనరులను దృష్టిలో పెట్టుకొని, ఎంత వరకు న్యాయం చేయగలుగుతామనేది దృష్టిలో పెట్టుకొని యీ ప్రయత్నం పని చేస్తున్నదని మనవి చేస్తున్నాను.

శ్రీ జె. పి. దివాకరరెడ్డి :– అధ్యక్షా, మంత్రిగారి వ్యాఖ్యలు పూర్వకంగా చెప్పమనండి, అది పరిహారమా? వారు ఒప్పుకుంటే మాకు అభ్యంతరం లేదు.

శ్రీ డి. వీరయ్య చౌదరి :– ఇవాళ 9 జిల్లాలలో యీ నష్టం జరిగింది వదియవ తేదీనాడు పడిన వర్షం వల్ల అని చెప్పడం జరిగింది. పంటనష్టమైన విషయం ఏమంటే యీ 9 జిల్లాలు గాకుండా యింకొక జిల్లాలో జరిగినట్లు ఏవీ చెప్పలేదు. అయితే ఒక జానీగారు మాత్రము గుంటూరు జిల్లా నుంచి చెప్పారు. గుంటూరు జిల్లా కలక్టరుగారు అక్కడ వడగండ్ల వాన పడలేదని వ్రాశారు.

శ్రీ మహమ్మద్ జానీ :– అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ .....

(ఇంటరప్షన్)

గుంటూరు జిల్లా కలక్టరు యిన్‌ఫర్మేషను పంపలేదని యిందాక చెప్పారు. ఇప్పుడు ఎక్కడి నుండి వచ్చింది?

శ్రీ డి. వీరయ్యచౌదరి :– వడగండ్ల వాన లేదని కలెక్టరు వ్రాశారు.

శ్రీ మహమ్మద్ జానీ :– ఎప్పుడు వ్రాశారు? ఆకాశవాణి విన్పించిందా?

శ్రీ డి. వీరయ్య చౌదరి :– తొమ్మిది జిల్లాలలో ఈ పంటనష్టం జరిగింది. కలక్టర్లు అందించిన నివేదికల ద్వారా వచ్చిన సమాచారాన్ని సభ్యులకు అందజేయడం జరిగింది. చాలా మంది గౌరవ సభ్యులు, ఆ జిల్లాలలో జరిగిన పంటనష్టాన్ని ఆ నివేదికలలో పేర్కొనడం జరుగలేదన్నారు. తప్పనిసరిగా ఆ జిల్లా కలెక్టర్లకు ఇప్పుడు వున్న వాస్తవ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని నష్టాన్ని లెక్కించి అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికలు పంపుమని చెప్పడమే గాకుండా యీ లోపల ఎక్కడ వున్న అధికారుల మీదకు చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశాలు జారీ చేసినట్లు మనవి చేస్తున్నాను.

Chairman:—The remaining 304 and calling attention matters are postponed for Thursday.

The House now stands adjourned for tea for 15 minutes.

(The House then adjourned at 11-34 am for tea-break.)

సభ తిరిగి ఉదయం 11-55 గం॥ లకు సమావేశమైనది.

(అధ్యక్ష స్థానములో శ్రీ కె. ఎర్రన్నాయుడు వున్నారు.)

## సభా సమక్షములో వుంచిన పత్రములు

Chairman:—All the papers are deemed to have been laid on the Table of the House.

The paper is deemed to have been placed on the Table of the House.

The Report of the Committee on Welfare of Scheduled Castes is deemed to have been laid on the Table of the House.

PAPERS LAID ON THE TABLE:

Copy of the 18th Annual Report and Accounts of the Andhra Pradesh State Agro Industries Development Corporation Limited.

A copy of 18th Annual Report and Accounts of Andhra Pradesh State Agro Industries Development Corporation Limited for the year ended 30th September, 1986 as required under Section 319-A of the Companies Act, 1956.

Copy of G.O. under Section 33 of the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets Act, 1966.

A copy of the G.O. Ms. No. 792, Food and Agriculture (Mktg.-II) dated 12th October, 1988 in which orders have been issued extending the benefit of General Provident Fund to Employees of Central Market Fund Service on par with Agricultural Market Committee, as required under sub-section (5) of Section 33 of the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets Act, 1966.

A copy of the Report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 20th March, 1989.

## సభా సమక్షములో పెట్టిన పత్రము.

### సభా కార్యక్రమ సలహా సమితి నివేదిక

The following decisions were taken by the Business Advisory Committee at its meeting held on 20th March, 1989 in regard to the Business to be transacted in the Assembly. (In addition to the programme already placed).

27th March 1989.

(Monday)

EVENING SITTING

1. The Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1989.
2. The Andhra Pradesh Public Libraries (Amendment) Bill. 1989.
3. The Andhra Pradesh Forest Produce (Fixation of Selling Prices) Bill, 1989.
4. The Hyderabad Metropolitan Water Supply and Sewerage Bill, 1989.
5. The Andhra Pradesh (Andhra Area) District Police (Amendment) Bill, 1989.

అనుసూచిత కులాల సంక్షేమ సమితి నివేదికా సమర్పణ

# COMMITTEE ON WELFARE OF SCHEDULED CASTES (1987—89)

(Eighth Legislative Assembly)

## FIFTH REPORT

## ON

## COMMUNITY IRRIGATION WELLS TAKEN UP FOR SCHEDULED CASTES

Presented to the Legislature Assembly on

## CONTENTS


| | | Pages. |
|---|---|---|
| Composition of the Committee | .. | (v) |
| I. Introduction. | .. | (vii) |
| II. Community Irrigation wells taken up for Scheduled Castes. | .. | 1 |
| 1. The Andhra Pradesh State Irrigation Development Corporation Limited. (APSIDC). | .. | 1 |
| (i) Ground Water Schemes | .. | 2 |
| (ii) Lift Irrigation Schemes | .. | 2 |
| 2. The Andhra Pradesh Ground Water Department. | .. | 3 |
| 3. The Andhra Pradesh State Scheduled Castes Co-operative Finance Corporation Limited | .. | 3 |
| (1) Identification of lands belonging to S. C. Families | .. | 4 |
| (2) Assessment of ground water potential and location of the well. | .. | 4 |
| (3) Agency for Implementation. | .. | 5 |
| (4) Well to be Excavated by Beneficiaries. | .. | 5 |
| (5) Cost Norms. | .. | 5 |
| (6) Labour Charges to Beneficiaries. | .. | 6 |
| (7) Rates of Co-efficient of open well Excavation. | .. | 6 |
| (8) Oil Engines/Electric Motor/Pumpsets. | .. | 9 |

| | | Pages. |
|---|---|---|
| (9) | Energisation of Community Irrigation Wells. .. | 9 |
| (10) | Land Development of Agriculture Inputs. .. | 12 |
| III. | Jeevana Dhara. .. | 16 |


## APPENDICES


| | | |
|---|---|---|
| 1. | The district wise achievements of ground water schemes. (Para 2.3) .. | 18 |
| 2. | The district wise wells to be energised. (Para 2.5) .. | 19 |
| 3. | The district wise details of Lift Irrigation Schemes. (Para 2.4) .. | 20 |
| 4. | Consolidate- guidelines and instructions for excavation of CI wells (Para 2.7) . | 24 |
| 5 | Instructions to be followed by the District Collectors in energisation of CI wells (Para 2.26) .. | 34 |
| 6. | The district wise details of CI wells to be energised and the estimated cost for energisation (Para 2.27) .. | 36 |
| 7. | The funds available under RLEGP, NREP drought and other scheme including cash, wheat and rice (Para 2.33) .. | 38 |
| 8. | The district wise details under CI wells programme (Para 2.35) .. | 42 |
| 9. | The amounts sanctioned to the districts under the scheme "Irrigation and Allied Activities" in the lands of S.Cs. (Para 2.37) .. | 44 |
| 10. | The guidelines issued under the scheme of Jeevana Dhara (Para 3.2) .. | 45 |
| 11. | The district wise allocation of funds under NREP/RLEGP (Para 3.3) .. | 68 |


## ANDHRA PRADESH LEGISLATURE

### COMMITTEE ON WELFARE OF SCHEDULED CASTES (1987-88)

**(Constituted on 14-8-1987)**

**CHAIRMAN:**

1. **Dr. P. Subbaiah**

**MEMBERS:**

2. **Sri T. Bhadrayya**
3. **Sri K. Nooka Raju**

6. Dr Kuthunalamma
7 Sri G Achyutha Kumar
8. Sri P. Ramaiah
9 Sri V. Jaipal

LEGISLATURE SECRETARIAT:

10. Sri E. Sadasiva Reddy—Secretary upto 31-10-1988.
11 Sri C. Venkatesan—Secretary From 1-11-1988.
12. Sri K R. Gopal—Deputy Secretary.

## INTRODUCTION

I, the Chairman of the Committee on Welfare of Scheduled Castes having been authorised by the Committee to present a Report on its behalf relating to the Community Irrigation Wells taken up for Scheduled Castes in the State, present this Fifth Report.

1. 2 The Committee (1987-88) constituted on 14th August, 1987. The Committee held 9 sittings and examined the subject of Community Irrigation Wells taken up for the economic development of the Scheduled Caste families in the State.

1. 3 The Committee examined the material furnished by the Departments concerned and had discussions with the Secretaries to Government, Social Welfare, Panchayat Raj, Revenue, Environment, Science and Technology Departments, Member Secretary of the Andhra Pradesh State Electricity Board, Engineer-in-Chief, Chief Engineer, Panchayat Raj, Chief Engineer (RE) Electricity Board, Directors, Social Welfare and Ground Water Departments, Managing Directors, Andhra Pradesh State Scheduled Castes Finance Corporation Ltd., and Irrigation Development Corporation Ltd., and other Officers concerned with the subject.

1 4 The Committee visited Ranga Reddy, Karimnagar and Warangal districts for on the spot study of implementation of Community Irrigation Wells for Scheduled Castes, and had discussions with the concerned Collectors, other District Level Officers and Scheduled Castes beneficiaries there.

1 5 Report was considered and adopted by the Committee on 23rd December, 1988. The record of the proceedings of the sittings of the Committee has been maintained.

1. 6 The Committee appreciate the assistance and co-operation given by the Secretaries to Government, Social Welfare, Panchayat Raj, Revenue, Environment, Science and Technology Departments, Engineer-in-Chief, Member Secretary of the Electricity Board and Chief Engineer, Electricity Board and Chief Engineer, Panchayat Raj Directors, Social Welfare and Ground Water Departments, Managing Directors, Andhra Pradesh State Scheduled Castes Co-operative Finance Corporation Ltd., and Irrigation Development Corporation Ltd., Collectors, Ranga Reddy, Karimnagar and Warangal districts and all the officers concerned with the implementation of the Community Irrigation Wells programme for Scheduled Castes in the State.

1. 7 The Committee express their thanks to the Secretary and Officers of the Legislature Secretariat during its functioning and in drafting this Report.

Dr. P. SUBBAIAH, M.L.A,
Chairman
Andhra Pradesh Legislature
Committee on Welfare of
Scheduled Castes.

Hyderabad,
23rd December, 1988.

REPORT

## II. COMMUNITY IRRIGATION WELLS TAKEN UP FOR SCHEDULED CASTES

2. 1 The Government is taking various ameliorative measures for the economic upliftment of Scheduled Caste families in the State especially to those who are below poverty line Government have assigned waste lands, and lands declared as surplus under the Land Ceiling Act to the Scheduled Caste landless poor families in the State to the extent of about 12 lakh acres so far. The Government have also taken up irrigation programmes to press the land thus allotted and owned by the Scheduled Castes earlier to better cultivation systems, and those facilities to the lands of Scheduled Castes holds the key to economic development of Scheduled Castes. Various Irrigation schemes have been taken up by the Irrigation Development Corporation, Ground Water Department and Andhra Pradesh State Scheduled Castes Co-operative Finance Corporation Limited. These schemes are being implemented with the funds provided under special Central Assistance and Scheduled Castes Special Component Plan allocation of the Departments for accelerating the growth of Development in Scheduled Caste families.

### 1 THE ANDHRA PRADESH STATE IRRIGATION DEVELOPMENT CORPORATION LIMITED (A.P.S.I.D.C.)

2. 2 The Andhra Pradesh State Irrigation Development Corporation Limited has taken up schemes to provide irrigation facilities to the Scheduled Caste beneficiaries under Special Component Plan, Programme of Assistance for Small and Marginal farmers for increasing Agricultural Production (PASMA) and NIDC Schemes. Scheduled Caste beneficiaries have been identified and irrigation facilities were created through Bore/Tube/Infiltration Wells. Similarly under PASMA, schemes were taken up to the extent of 50% of the total programme benefitting Scheduled Caste beneficiaries.

(i) Ground Water Schemes:

2. 3 From year 1974-75 to 1987-88, 2,567 wells were drilled successfully for the benefit of Scheduled Caste beneficiaries under Special Component Plan (SCA) and SCP (MI), PASMA. Out of these 2,567 wells, 2,121 number (with one SI + 200 TW + 1,882 BW) 1 IFW are energised. The irrigation potential created under these wells is 40,705 acres and number of

families benefitted are 27,130 The total expenditure on successfully drilled and energised wells is Rs 2,063.421 lakhs. The District-wise achievements on ground water schemes are appended to the Report (Appendix-1).

2. 4 During discussions in the meeting held on 26th October, 1988 the Managing Director, Andhra Pradesh State Irrigation Development Corporation Limited. Hyderabad has informed that 446 wells are yet to be energised with an estimated cost of Rs. 150.75 lakhs and in 82 cases subsidy of Rs. 35 lakhs are required (over and above the norms fixed) and the Social Welfare Department has been requested to provide the subsidy amount The District wise wells to be energised is appended to the Report (Appendix-2).

The Committee recommend to the Government to sanction the subsidy amount immediately for energisation of Wells drilled under Special Component Plan.

(ii) Lift Irrigation Schemes:


(Interruption)

శ్రీ మహమ్మద్ జానీ :—అధ్యక్షా.....

శ్రీ పి. వెంకటపతి :—అధ్యక్షా, నోటీసు మొదట నేను ఇచ్చాను. ముందు నేను మాట్లాడాలి.

శ్రీ మహమ్మద్ జానీ :—మేము కూడా నోటీసు ఇచ్చాము. మీరు నన్ను మాట్లాడమని నా పేరుగా పిలిచారు కాబట్టి నేను నిలబడ్డాను, మీరు కూర్చోమంటే కూర్చుంటాను.

శ్రీ కె. ప్రభాకరరావు :—మొదట మెయిన్ అప్పోజిషన్ నుండి మాట్లాడటం సాంప్రదాయం.

శ్రీ పి. వెంకటపతి :—నోటీసు ఇచ్చిన వారు ముందుగా మాట్లాడాలి. కాని ప్రతి చర్చకు ప్రధాన అప్పోజిషన్‌కు అవకాశం మొదట ఇవ్వాలని నేను అనుకోవడం లేదు. నిన్న కూడా నేను బాధపడిన ఒక సంఘటన చెబుతాను కట్‌మోషన్ నేను ప్రెస్ చేస్తూ వుండగా మీరు వెళ్లిపోయారు. చాలా ముఖ్యమైన ఐటమ్ గూర్చి ఇచ్చిన కట్‌మోషన్ అది. ఈ అవకాశం తీసుకుని దానికి కూడా నా ప్రొపొజల్ తెలియజేస్తూ మీరు ఇప్పుడు మాట్లాడమంటే మాట్లాడతాను.

శ్రీ మహమ్మద్ జానీ :—మీరు కూర్చోమంటే కూర్చుంటాను. మీ ఆదేశాల్ని పాటిస్తాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—మొట్టమొదట సీరియల్ నెంబరు ప్రకారం వెంకటపతిగారి పేరు వుంది కనుక ముందు వారిని మాట్లాడనివ్వండి. వెంకటపతిగారూ, మీరు మాట్లాడండి.

సా. 4-40

శ్రీ పి. వెంకటపతి :—అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రములో అనేక పరిశ్రమలు మూసివేయబడుతున్నాయి. మనది వ్యవసాయక ప్రధానమైనటువంటి రాష్ట్రము. ఇటువంటి పరిశ్రమలు పెరిగితే నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుంది. పరిశ్రమలు పెరగడానికి బదులు నానాటికి పరిశ్రమలు మూసివేయబడడం కార్మికులను రోడ్ల మీదకు గెంటివేయడం జరుగుతున్నది—గత మూడు నాలుగు సంవత్సరాలుగా—అసలు పెట్టుబడిదారీ విధానం యొక్క సర్వసాధారణ స్వభావం అదే, అయితే యిటీవలి కాలంలో మరింత వేగంగా యీ పరిమాణం పుంజుకుంటున్నది. ఈ ఎనిమిదవ శాసన సభ సమావేశాలలో అనేక సందర్భాలలో వర్‌సిల్క్, ఎ. పి. కార్బయిడ్స్ భజరంగ్ జ్యూట్ మిల్స్‌యిట్లా అనేక పరిశ్రమిక సంస్థల్ను సంబంధించి మనము చాలా యిబ్బందికరమైనటువంటి చర్చలు చేశాము.

స్వల్పకాలిక చర్చ
ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో ఆంధ్రా సిమెంటు కంపెనీ, చీరాలలో సహకార నూలుమిల్లు, గుంటూరులో భజరంగ్ జనపనారమిల్లు, డి.ఆర్ మిల్లు, మొదలైన కర్మాగారములను మూసి వేయుట గురించి.

ఇబ్బందికరమైనటువంటి పరిస్థితిని శాసనసభ ఎదుర్కొన్నది. విసుగు పుట్టిన కార్మిక ప్రతినిధులు బయటా, లోపల ధర్నాలు, సత్యాగ్రహాలు చేసి నిరాహార దీక్షలు చేయవలసిన ఉద్ధృతమైనటువంటి పరిస్థితి ఏర్పడింది, దయనీయమైనటువంటి పరిస్థితి ఏర్పడిందని సభ దృష్టికి తెస్తున్నాను. ఈ రోజు ఒక్కొక్కటే మూసివేయబడుతున్నది. ఆంధ్ర సిమెంటు కంపెనీ, విజయవాడ, దాదాపు మూడు నాలుగు మాసాల క్రితం మూసివేయ బడింది. దానితోపాటు తాడేపల్లి వద్ద వున్న సిమెంటు ఫ్యాక్టరీ విషయం చూడండి. కృష్ణా సిమెంటు వర్క్స్ అని తాడేపల్లి వద్ద వున్న ఫ్యాక్టరీ వారు రెండు రకాల ప్రకటనలు చేశారు. ఒక ప్రక్క—ప్రెస్ నోట్ లేదు—యిచ్చిన ప్రకటనలో— కార్మికులకు అది సర్క్యులేట్ చేశారు—దాని ప్రకారము అయిదు ఏండ్లలో 9 కోట్ల రూపాయల నష్టం వచ్చింది అని-ఇంకొక ప్రక్క సంవత్సరములో మూడు కోట్లు నష్టం వచ్చేటట్లు వుంది, పరిస్థితులు మెరుగు పడడం లేదు, దాని వల్ల కార్మికులను తగ్గించవలసిన పరిస్థితి ఏర్పడింది అని కొంపరరీగా పని చేసే వారిని బయటకు పంపడానికి, వివిధ డిపార్ట్‌మెంట్స్‌లో పని చేస్తున్న వారిని తాత్కాలిక ప్రయోజనాల కొరకు,—తాత్కాలిక యిబ్బందులను ఆధారం చేసుకొని, కార్మికులకు 40 వేలు 50 వేలు యిస్తామని భ్రమలు పెట్టి వారిని శాశ్వతంగా వుద్యోగం నుండి తొలగించడానికి ఎత్తుగడలను పూనుకున్నారు. ఈ తాడేపల్లి సిమెంటు ఫ్యాక్టరీ ఆ విధంగా దాదాపు సగం మంది కార్మికులను తొలగించే ప్రయత్నంలో వుంది. ఇక చీరాల నూలు మిల్లు విషయంలో యీ సమావేశములో ఒకసారి చర్చించడం జరిగింది. చీరాల నూలు మిల్లును గత సంవత్సరం మూసివేశారు. ఆ తరువాత తెరచినట్లే తెరిచి మూడు మాసాల అనంతరం మూసి వేశారు. ముడిసరుకు కొరత వుందని లే-ఆఫ్ ప్రకటించి కార్మికులకు జీతాలు యివ్వలేదు, ఆ తరువాత మిల్లుకు నష్టాలు వచ్చాయని మూసివేయవలసి వచ్చిందని చెప్పారు. చీరాలలోని ఆ నూలు మిల్లు ఏ విధంగా నడుస్తున్నది, ఎందుకు నష్టాలు వస్తున్నాయి అని అనేక చర్చలు జరిగినా తోటుగా వెళ్ళ లేదు. ఈ చీరాల నూలు మిల్లుకు 25 సంవత్సరాలలో నాలుగు కోట్ల 5 లక్షల రూపాయలు నష్టం వస్తే, ఒక సంవత్సరం నాలుగు మాసాల కాలములో అక్కడ పని చేస్తున్న యం. డి. యాజమాన్యం, ఒక కోటి 25 లక్షల రూపాయిల నష్టం వచ్చింది. ఈ విధమైనటువంటి తీవ్ర చర్యలకు అక్కడి యం. డి. యొక్క అవినీతి, ఆక్షేపపక్షపాతం, అసమర్థత, తప్పిదం వంటి అనేక ముఖ్యమైన యివంటివి కారణాలు అయివున్నాయి. సమర్థత కలిగిన యం. డి. వేయలేకపోవడం సాధ్యం కాలేదా అని అడుగుతున్నాను. అదే విధంగా సత్తెనపల్లిలో కోఆపరేటివ్ నూలు మిల్లు వుంది. ఈ చీరాల, సత్తెనపల్లి నూలు మిల్లులలో పని చేసుకుని బ్రతికే అనేక మంది కార్మికులు వున్నారు, పిల్లోన్ నుండి వచ్చిన కాందిశీకులు వున్నారు. వారి పరిస్థితి మరీ దయనీయంగా వుంది. బయటకు వెడితే చూడడానికి సాంఘిక సంబంధాలు లేవు. సాంఘిక ఏర్పాట్లు లేవు, చుట్టాలు కాలు లేవు, అందుకని వారి పరిస్థితి మిరింత హీనంగా వుంది. ఇక పోతే గుంటూరులో వున్న భజరంగ్ జ్యూట్ మిల్లు 50 సంవత్సరాలనాడు ప్రారంభించబడింది అంది నుండి వంద యాభై కోట్ల రూపాయల లాభాలు ఎన్నడో సంపాదించుకున్నారు.

స్వల్పకాలిక చర్చ

**ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో ఆంధ్రా నిమెంటు కంపెనీ, బోరాలలో సహకార నూలుమిల్లు, గుంటూరులో భజరంగ్ జనపనారమిల్లు, డి.బి.ఆర్. మిల్లు మొదలైన కర్మాగారములను మూసి వేయుట గురించి.**

యాజమాన్యం వారు. అటువంటి యిండస్ట్రీ—మూడు వేల మందికి రెగ్యులర్‌గా జీవ నభృతికి కారణభూతమైనటువంటి ఆ ఫ్యాక్టరీ —గత రెండు సంవత్సరాలుగా ఒక్క మూడుమాసాలు మినహా, మూసివేయబడి వుందని తమ దృష్టికి తెస్తున్నాను. ఏమిటి కారణం? దానికి నష్టాలా? ఏ విధంగా నష్టాలు వస్తున్నాయి? ఈ విషయాలు నిశితంగా పరిశీలన చేస్తే—రెండు మూడు సందర్భాలలో యీసభలో చర్చకువచ్చినప్పుడు, ప్రభుత్వం వారు స్వాధీనం చేసుకుంటామని హామీ యిచ్చారు.స్వాదీనంచేసుకోడానికి కేంద్రముపర్మిషన్ యివ్వకపోతే మరొక రూపములో యాక్టు చేస్తాము, కోఆపరేటివ్ బేసిస్ మీద స్వాధీనం చేసుకుంటాం, కోఆపరేటివ్ సంస్థ ద్వారా కార్మికుల స్వాదీనం చేస్తామని కార్మికులలో ఆశలు కల్పించారు. అది వాస్తవంగా కార్యరూపములోకి రాదని తెలిసినప్పుడు ఎందుకు ఆ విధంగా వారిలో ఆశలు కల్పించారు?ఈ రోజు జూట్ మిల్లు కార్మికులు ఆకలిమరణాలకు గురి అవుతున్నారు. ఆకలి మరణాలు అన్నప్పుడు అధికారములోలో వున్న వారికి ఎంబర్రిగా వుంటుంది. అదికారములో వున్నవారు అంగీకరించరు. కాని ఆ జ్యూట్‌మిల్లువర్కర్సుకు యితర పనులు దొరకక దాదాపు 25 మంది ఆకలితో మరణించిన మాట యధార్థం. మన వారు దయతో చాలా ప్రయత్నాలు చేశారు. లేబరు డిపార్టుమెంటు ఆ యాజమాన్యాన్ని వత్తిడి చేసి వారికి రావలసిన ప్రావిడెంటు ఫండు గాని మరొకటిగాని అవకాశాలువున్నవి అన్నీ యిప్పించడానికి ప్రయత్నం చేశారు. వారు డ్రా చేసుకోడానికి వీలున్న యాభైశాతం డబ్బును వారు డ్రా చేసుకున్నారు.అయితే దాని గురించి ఏమైనా ప్రయత్నం చేయగలుగు తామా అనేదాని మీద వేలాది మంది ఆధారపడి వున్నారు.అటువంటి ఫ్యాక్టరీకి మనం చేయగలిగింది ఏమిటి? అలాగే డి బి ఆర్. గా వి;ఎ పీ కార్బయిడ్స్ గాని, యితరమిల్లులు గానిఅట్లావేయవలసిన వాటి విషయంలో మనం చేయగలిగింది ఏమిటి అనే దానిగురించి రాష్ట్ర ప్రభుత్వం నిర్దుష్టమైనటు వంటి వైఖరి తీసుకొని—అనేక సంవత్సరాలుగా బాధలు పడుతున్న కార్మిక కుటుంబాలను ఆదుకోడానికి— ఆచరణ యోగ్యమైనటువంటి కార్య క్రమంతో ముందుకు రావాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మహమ్మద్ జానీ :—అధ్యక్ష, రాష్ట్రములో ప్రభుత్వం యొక్క ఉదాసీన వైఖరిని ఆసరాగా తీసుకొని అనుకోండి, లేకపోతే పెట్టుబడిదార్లు ఎంతో ప్రభుత్వము మంత్రులను ఏమి చేస్తుంది అని ప్రభుత్వాన్ని కూడా లెక్క చేయకుండా, రాష్ట్రములో వున్న చట్టాలను లెక్క చేయకుండా వారి యొక్క సహజ ధోరణితో అనేక కంపెనీలలో లాకౌట్లు, లే—ఆఫ్‌లు ప్రకటించడం జరుగుతోంది. దానిలో భాగంగా దాదాపు పది ఫ్యాక్టరీలకు సంబంధించిన విషయాలు ఈనాడు సభలో చర్చకు వచ్చినవి. అందులో ప్రధానంగా చెప్పవలసింది—గుంటూరు పట్టణములో భజరంగ్ జ్యూట్ మిల్లు వుంది. అది సిక్ యిండస్ట్రీ అనడానికి ఎటువంటి ఆస్కారం లేదు. అక్కడి మేనేజ్‌మెంటు వర్కర్సుకు జీతాలు ఎలవెన్సులు యివ్వాలని మొండిగా వ్యవహరిస్తూ కావాలని లాకౌట్ ప్రకటించిన వంగతి మనవి చేస్తున్నాను. ఇండస్ట్రీ సిక్ కాలేదు. ఇండస్ట్రీ నడపలేని పరిస్థితులలో మేషనరీ సరిగా లేక మిడి సరుకులు దొరకక, ఉత్పత్తి చేయడానికి వాతావరణ

పరిస్థితులు కల్పించకపోతే మూసివేయడానికి వీలుంటుంది. కాని మేనేజ్‌మెంటు వారు దురాలోచనతో కార్మికులను యిబ్బంది పెట్టాలనే వుద్దేశముతో ప్రభుత్వము యిచ్చిన అన్ని రాయితీలను అనుభవించి, అటు ప్రభుత్వాన్ని యిటు కార్మికులను మోసం చేస్తున్నారు. ఈ ఫ్యాక్టరీని రెండు సంవత్సరాల నుండి మూసివేశారు. మొదట కరంటు కోత అని చెప్పి మూసివేశారు. కరంటు కోత ఎత్తి వేసిన తరువాత ఫ్యాక్టరీ తెరువాలని లేబరు డిపార్టుమెంటు ఆదేశాలు యిస్తే 24 గంటలు నడిపించి తరువాత లే-ఆఫ్ ప్రకటించడం జరిగింది. ఇక్కడ యాజమాన్యపు దురుద్ధిని గ్రహించాలి అని మనవి చేస్తున్నాను. ఇదే సభలో యిదివరలో చర్చకు వచ్చినప్పుడు,ఆ బజరంగ్ జ్యూట్ మిల్లు వారు అటు ప్రభుత్వాన్ని యిటు కార్మికులను మోసం చేస్తున్నారు, దాని యాజమాన్యం మీద చర్య తీసుకోండి అని చెప్పడం జరిగింది. అవసరమైతే యాజమాన్యాన్ని అరెస్టుచేసి ఆయన ఆస్థిపాస్తులను స్వాధీనం చేసుకొని ఆ ఫ్యాక్టరీని నడుపుతామనే సా. 4-5C హామీని ఈ సభలో ఇవ్వడం జరిగిందని మీదృష్టికితీసుకొనివస్తున్నాను.9-12-1988 వ తేదీన యూనియన్ రిప్రజంటెటివ్స్, అన్ని రేడ్ యూనియన్లకు సరిభం ధించిన నాయకులు- అన్ని పార్టీలకు సంబంధించిన శాసనసభ్యులతో, యాజమాన్యంతో మీటింగు ఏర్పాటు చేయడం జరిగింది. అప్పుడు యూనియన్ బ్యాంకువారు పైనాన్స్ చేయడానికి ముందుకు రావడం జరిగింది. ఆ యాజమాన్యం కోరికమేరకు ఆ ఫ్యాక్టరీ నడపడానికి కావలసిన రాయితీలను ఇవ్వడానికి ప్రభుత్వం ప్రకటన చెయడం జరిగింది. జనవరి నాటికి ఆ ఫ్యాక్టరీని తెరిపిస్తామని ఆనాటి సమావేశంలో నిర్ణయం తీసుకొనడం జరిగింది. ఇప్పుడు మార్చి చివరలో ఉన్నాము. దీనిని ప్రభుత్వం ఎందుకు యాక్సెప్ట్ చేసిందో ఈ నోటులో ఇవ్వలేదు. I am reading this: "The management of the Company and the Union Bank of India have approached the B.I.F.R. at New Delhi for declaring the Unit as a sick industry." దీని వెనక పెద్ద కుట్ర ఉందని మనవి చేస్తున్నాను. అసలు ఇది సిక్ ఇండస్ట్రీ కాదు. దీనిని సిక్ ఇండస్ట్రీగా డిక్లేర్ చేయించి ప్రభుత్వం నుంచి అధిక రాయితీలు, అధిక లాభాలు గుంజడానికి ఈ యాజమాన్యం ప్రయత్నం చేస్తున్నదని ఇది రుజువు చేస్తుందని మనవి చేస్తున్నాను. ఈ టాపిక్‌లో ప్రభుత్వం ఎందుకు పడుతుందని నేను ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. సిక్ ఇండస్ట్రీకి కావలసిన వాతావరణం లేదు. ప్రభుత్వ ఆఫీసర్లు, కార్మిక మినిస్టరు. శాసనసభ్యులు, రేడ్‌యూనియన్ నాయకులతోటరితో జరిపిన సమావేశములో ఇది సిక్ ఇండస్ట్రీ అనే మాట రాలేదు. ఈ నోటులో ఎలాగ వచ్చిందని నేను ప్రశ్నిస్తున్నాను. దీనివెనుక యాజమాన్యం ఆడుతున్న దొంగాట బైటపడుతున్నదని మనవిచేస్తున్నాను. ఇది గ్రహించాలని ప్రభుత్వాన్ని రిక్వెస్టు చేస్తున్నాము. ఈ ఫ్యాక్టరీ యజమాని చాలా దొంగ. ఈ ఫ్యాక్టరీకి సంబంధించిన ఆస్థిపాస్తులు--గుంటూరులో ఉన్నవన్నీ ఒక్కొక్కటి అమ్ముకొని ఢిల్లీలో ఉన్న ఇంకొక ఫ్యాక్టరీకి తరలిస్తున్నారని ప్రభుత్వం దృష్టికి తీసుకొని వస్తున్నాను. జాగ్రత్త వహించండి. దీని ఆస్థిపాస్తులు అమ్మకుండా చేయండి. అక్కడ 3600 మంది వర్కర్లు పని చేస్తున్నారు. శ్రీ వెంకటపతిగారు చెప్పినట్లు

స్వల్పకాలిక చర్చ:
ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో ఆంధ్రా సిమెంటు కంపెనీ, చీరాలలో సహకార నూలుమిల్లు, గుంటూరులో భజరంగ్ జనపనారమిల్లు, డి.బి ఆర్ మిల్లు మొదలైన కర్మాగారములను మూసివేయుట-గురించి.

వారు రెండు సంవత్సరాలనుంచి పని లేక ఆకలిచావులకు గురైనారని మనవి చేస్తున్నాను. కార్మికులలో హృదయవిదారకమైన పరిస్థితి ఉంది. వారు దొంగలుగా, డెకాయిట్స్‌గా తయారయ్యే పరిస్థితులు ఉన్నాయని మనవి చేస్తున్నాను. వారిని ఈ వాతావరణం నుంచి కాపాడవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఈ కంపెనీ విషయాలను మీరు పరిశీలించేప్పుడు ఒక విషయం గమనించవలసి ఉంది. యాజమాన్యంయొక్క మోసపూరిత స్వభావాన్ని గమనించాలి. ప్రభుత్వాన్ని, కార్మికులను అది ఏవిధంగా మోసం చేస్తున్నదో గుర్తు పెట్టుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఆ యాజమాన్యాన్ని ఉరితీసినా పాపం లేదని మనవిచేస్తున్నాను. ఆయన అంత నేరస్థుడు ఆయన అంతటి మోసం చేస్తున్నాడు. ప్రభుత్వాన్ని మాయలో పెడుతున్నాడని మనవి చేస్తున్నాను. దీనిని గ్రహించాలి. ఆయనను అరెస్టుచేసి ఆయన ఆస్తులను జప్తుచేసి కార్మికులకు రావలసిన బాకీల మొత్తాన్ని ఇప్పించవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. ప్రభుత్వం అట్లాగ చేయని పక్షంలో కార్మికులు, ప్రజానీకం అందరూ కలసి ఆ పని చేయడానికి సిద్ధంగా ఉన్నారని మనవి చేస్తున్నాను. రాజకీయ పక్షాలకు సంబంధించినవారమంతా కూడా ఆ కార్మికులకు అండగా నిలబడతామని మనవిచేస్తున్నాను. అక్కడనుంచి ఒక్క ఎసెట్‌ను కూడా తరలించకుండా చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని మనవిచేస్తున్నాను. ఉన్న తీవ్రతను ప్రభుత్వం గ్రహించాలని మనవి చేస్తున్నాను. కార్మికులను, ప్రభుత్వాన్ని మోసం చేస్తున్న పరిస్థితి ఆంధ్రప్రదేశ్‌లో ఉంది. దానికి ఉదాహరణ ఈ భజరంగ్ జూట్ మిల్లు యాజమాన్యం అని మనవిచేస్తున్నాను. అలాగే ఆంధ్రా సిమెంటు కంపెనీ, విజయవాడ. దీనిని గురించి 30-4 గోటీను కూడా ఇచ్చారు. ఇంతవరకు ఆ డిస్కషన్ కాలేదు. ఇక్కడ ఏ క్రిడ్ను సర్వీసే ఓరియంటేషను ప్రాబ్లమ్స్ ఉన్నాయి. రోజు వారు డ్యూటీ చేసేవాడు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు. వారు ఓవర్ టైం పనిచేస్తే వారికి ఓవర్ టైం ఎలవెన్సు ఇవ్వాలని కోరుతున్నారు. అక్కడ కార్మికులు పని చేయడానికి కావలసిన వాతావరణం క్రియేట్ చేయాలని యాజమాన్యాన్ని కోరుతున్నారు. ఇది గ్రహించాలని మనవి చేస్తున్నాను. ఈ ఫ్యాక్టరీగత 4 మాసాలనుంచిమూతవేయడం జరిగిందని మనవిచేస్తున్నాను. అలాగే తాడేపల్లి ఫ్యాక్టరీ ఉంది. ఈ విధంగా యాజమాన్యాలు మోసంచేస్తున్నాయి. ఈ విధంగా సిమెంటు ఫ్యాక్టరీలన్నీ మోసం చేస్తున్నాయని మనవి చేస్తున్నాను. కార్మికులు చాలా హైజనిక్ కండిషన్స్‌లో ఉన్నారు. సిమెంటు ఫ్యాక్టరీలలో పనిచేస్తే అన్ని రోగాలకు ఆ కార్మికులు బలి అవుతారనే సంగతి ఈ సభ దృష్టికి తీసుకొని వస్తున్నాను. టి. బి దగ్గరనుంచి అతిక్లిష్టమైన రోగాలు సోకుతాయని మనవిచేస్తున్నాను. అటువంటి పరిస్థితులలో వారికి పనిచేసే వాతావరణం క్రియేట్ చేయాలనేది ప్రధాన డిమాండుగా కార్మికులు కోరుతున్నారు. ఇది ప్రభుత్వం చాలా తీవ్రంగా ఆలోచించాలని మనవి చేస్తున్నాను. లేబరు డిపార్టుమెంటు ఆలోచించి మంచి వాతావరణ పరిస్థితులను ఫ్యాక్టరీలలో నెలకొల్పవలసిన అవసరంఉందని మనవి చేస్తున్నాను ఆ మేరకు ఫ్యాక్టరీ యాజమాన్యం మీద చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

చీరాల స్పిన్నింగు మిల్లు పరిస్థితి అట్లాగే ఉంది. మాచర్ల సిమెంటు ఫ్యాక్టరీ పరిస్థితి అట్లాగే ఉంది. అక్కడ ప్రతి నెలా ఏదో ప్రాబ్లం రావడం, కార్మికులను అరెస్టు చేయడం అనేది జరుగుతున్నదనేది మనవి చేస్తున్నాను. డి. బి ఆర్ మిల్లు గురించి గత 3, 4 సంవత్సరాలనుంచి ఇక్కడ చర్చిస్తున్నాం. అక్కడ 4,600 మంది కార్మికులు పనిచేస్తున్నారు. వారు ఆకలిచావులకు గురి కావడం, కార్మికులు ఉరివేసుకొని చనిపోవడం జరిగింది. సర్‌సిల్క్ ఫ్యాక్టరీ గురించి కూడా మనం గత 3, 4 సంవత్సరాల నుంచి ఇక్కడ చర్చించుకొంటూ వస్తున్నాము ఆ ఫ్యాక్టరీకి ఎదురుగా ఒక మద్రి చెట్టు ఉంటే పని లేదని ఆకలితో ఆ మద్రి చెట్టుకు ఉరివేసుకొని కార్మికుడు చనిపోయిన విషయం మనం చూసాము. ఇదే హవుసులో రెండు సార్లు చర్చలు జరిపాం అయినా ఈ ప్రభుత్వం ఈ కార్మికులయొక్క గోడు వినే పరిస్థితులలో లేదనిచెప్పడానికి చింతిస్తున్నాను. కార్మికులను ఆదుకునే పరిస్థితులలో ప్రభుత్వం లేదని నేను మనవి చేస్తున్నాను. యాజమాన్యానికి వత్తాసు పలుకుతుందా అనే అనుమానం మాకు వస్తున్నది. లేకపోతే వారు పన్నిన వలలో ఈ ప్రభుత్వం పడి పోతున్నదా? పెట్టుబడిదారులు మాయాటు ఆడుతూ ఉంటారు. ఈ ప్రభుత్వం ఈ మాయావలలో చిక్కుకొని పోతున్నదా అని ప్రశ్నిస్తున్నాను. ఈ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను. వారి వలలో చిక్కుకోకుండా కార్మికుల రక్షణకోసం ఆ ఫ్యాక్టరీలను తెరచేవిధంగా కార్యక్రమాలు తీసుకోండి, ప్రజలందరూ హర్షిస్తారు. అలాగకాకపోతే ఇది కార్మిక వ్యతిరేక ప్రభుత్వం అని చెప్పవలసిన పరిస్థితి వస్తుందని మనవిచేస్తున్నాను. ఈ యాజమాన్యం వారు ఆడే మాయా నాటకంలో పాత్రధారులు కాకండి. కార్మికులను ఆదుకోండి. అవసరమైతే ఈ ఫ్యాక్టరీలను ప్రభుత్వం అయినా చేబట్టి వాటిని రీఓపెన్‌చేసి రన్ అయ్యేటట్లు చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీదఉందని మనవి చేస్తున్నాను.—డి. బి. ఆర్. మిల్లు కాని సిర్‌సిల్క్ ఫ్యాక్టరీకాని, భజరంగ్ జూట్‌మిల్లు యజమాని క్షమించరాని వారని మనవిచేస్తున్నాను. సమాజానికి చీడపురుగులుగా మొత్తం ప్రభుత్వ వ్యవస్థను కార్మిక వ్యవస్థను, ఇండస్ట్రియల్ వ్యవస్థను సర్వనాశనం చేయడానికి పూనుకున్న వ్యక్తులు. ఆ మేరకు గ్రహించాలని మనవిచేస్తున్నాను. ఆ మేరకు మీరు ఆలోచించి వుట్లయితే అవసరమైన చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంది. అవసరమైతే వారిని అరెస్టుచేసి, ప్రాసిక్యూట్‌చేసి. కార్మికులను ఆదుకోవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

**డా. ఎమ్. ఎఫ్. ఎన్. కోటేశ్వరరావు (మంగళగిరి) :—** అధ్యక్షా, మన రాష్ట్రంలో ముఖ్యంగా నాకు పరిచయం ఉన్న నా ప్రాంతంలో ఉన్న ఫ్యాక్టరీలు మూతపడటం దురదృష్టకరమైన విషయం. దేశవ్యాప్తంగా రెండు వేల చిన్న ఫ్యాక్టరీలు ఇదేవిధమైన పరిస్థితిలో ఉన్నందున కోట్లాది కార్మికులు నిరాశ్రయులైన విషయం మనకు తెలుసు. భజరంగ్ జూట్ మిల్స్ ఇ. ఐ. డి. ప్యారి ఫ్యాక్టరీలు ఏమీ ఇబ్బందులు లేకుండానే మూసివేస్తూ సమాజప్రయోజనాలకు నష్టం కలుగజేస్తున్నారని మనవిచేస్తున్నాను. ప్రభుత్వానికీ, ప్రజలకు అందరికి తెలుసు. స్వాతంత్ర్యం

**పా. 5–00**

స్వల్పకాలిక చర్చ:
ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో ఉన్న సిమెంటు కంపెనీకి చేతాలలో సహకార నూలుమిల్లు, గుంటూరులో ఫిరంగ్ జనపనారమిల్లు, డి.బి.ఆర్. మిల్లు మొదలైన కర్మాగారములను మూసి వేయుట గురించి.

వచ్చినప్పటి నుంచి ఈ ఫ్యాక్టరీలో ప్రధానమైన పెట్టుబడి కార్మికుడే. ఎప్పుడు ఏ ఫ్యాక్టరీ మూతపడినా నష్టపడేది కార్మికుడే. కార్మికులను ఆదుకొనేందుకు ఎన్ని చట్టాలు చేసినా ప్రయోజనం లేకుండా ఉంటోంది. బడా పెట్టుబడిదారులు ఒకచోట ఒక ఫ్యాక్టరీ పెట్టి, దానిని పిక్ చేసి ప్రభావవంతాన్ని స్వాధీనానికి వాడుకోవటం, మరో చోట మరో ఫ్యాక్టరీ స్థాపించడం గత 40 సంవత్సరాల నుంచి సాగుతున్నది. మన దేశంలో — నిరక్షరాస్యత ఉన్న దేశంలో — కార్మిక నాయకులను సైతం బుట్టలో వేసుకుని అమాయకులైన కార్మిక నాయకులను బుట్టలో వేసుకుని వాలంటరీ రిటైర్‌మెంట్ అని సంతకాలు చేయించుకోవడం జరుగుతున్నది. ఇ.ఐ.డి. ఫ్యాక్టరీలో కోట్లాది రూపాయల ఉత్పత్తి జరుగుతున్నటువంటి పరిస్థితిలో, ఏవిధమైన నోటీసు ఇవ్వకుండా లాకౌట్ చేసి కార్మికులను మీరు వాలంటరీ రిటైర్‌మెంటు తీసుకోండని ఒత్తిడి చేసి 180 మందిలో 150 మంది దాకా వాలంటరీ రిటైర్‌మెంట్ చేసిన తరువాత మిగతా 30 మందితో ఫ్యాక్టరీ ఎలా నడుపుతాము అని ఫ్యాక్టరీ వారు అంటున్నారంటే ఇది మోసంగా చేస్తున్న కార్యక్రమమని తెలుస్తుంది. వారికి ఏమీ నష్టం రాలేదు — ముడిసరుకులు ఉన్నాయి కార్మికుల వేతనాల గురించి తగాదా లేదు, అయినా కూడా ఈ ఫ్యాక్టరీని ఇంకొక చోటికి తరలించడానికి చేస్తున్న ప్రభుత్వం ఇది. భజభంగ్ జూట్ మిల్ అంత మోస పూరితమైన, యాజమాన్యం ఇంకొకటి లేదు. ఇక్కడ మూసివేతలాంటి, ఇంకొక చోట స్థాపించాలని ప్రభుత్వం చేస్తున్నారు. బ్యాంకులు డబ్బు ఇస్తున్నాయి — వారు తమస్వంతం నుంచి తెచ్చిన డబ్బు ఏ కొంతం కంటే ఎక్కువ ఉండదు. ఇది పైనాన్సింగ్ ఇనిస్టిట్యూషన్స్‌ను మోసం చేయాలని, ప్రభుత్వాన్ని మోసం చేయాలని చేస్తున్న ప్రభుత్వం తప్ప వేరే ఏమిటి కాదు. భజభంగ్ మిల్ యాజమాన్యం ఫ్యాక్టరీ ఉన్న స్థలాన్ని కూడా అమ్ముడానికి ప్రభుత్వం అనుమతినిస్తే అది తెచ్చి ఫ్యాక్టరీలో పెడతాము అనడం కూడా నమ్మశక్యంగా కాదు. ఎందుకంటే వారికి ఫ్యాక్టరీ నడపాలనే ఉద్దేశం ఉన్నట్లు కనిపించదు. ప్రభుత్వం ఎన్నో సార్లు మీటింగులు వేయడం జరిగింది. ముఖ్యమంత్రి మిల్లును కార్మికులకు అప్పగిస్తామని చెప్పడం జరిగింది. బి.ఐ.ఎఫ్.ఆర్.లో ఎలా నిబంధనలు ఉన్నాయో — కార్మికులు ఒక కో ఆపరేటివ్ సొసైటీ ఏర్పాటు చేసుకొంటే — అప్పగించడానికి ఒక సంస్థ ఉండాలి కనుక అక్కడ ఒక సొసైటీ రిజిస్టర్ చేయడం జరిగింది. పి.ఎఫ్. కూడా దశలవారీగా విడుదల చేయడం జరిగింది. ఎంత కష్టపడి చేసినా, చట్ట ప్రకారం చర్య తీసుకోడానికి అవకాశం ఉన్నా, చట్టంలో ఉన్న పరిమితుల వల్ల యాజమాన్యాన్ని ఏమీ చేయలేని పరిస్థితి ఉంది. దీనిని ఆలోచించి ప్రభుత్వం వెంటనే చర్య తీసుకుని నష్టపరిహారం కమిటీ వేయడం జరిగింది. ఆ కమిటీ రిపోర్టులో ఇటువంటి ఇబ్బందులు ఎదుర్కొన్నందు యాజమాన్యం మీద కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడానికి, యాజమాన్యం దొంగవేషాలు వేయకుండా చేయడానికి, మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం, యాజమాన్యం ఇటువంటి దుర్మార్గ ప్రయత్నాలు చేసినప్పుడు కార్మికులు అప్రమత్తంగా ఉండడం, దానికి కావలసిన మూలధనం సమకూర్చడం విషయాలు ఉన్నాయి.

స్వల్పకాలిక చర్చ:
ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో ఆంధ్రా సిమెంటు కంపెనీ, చీరాలలో సహకార నూలుమిల్లు, గుంటూరులో భజరంగ్ జనపనారమిల్లు, డి.బి.ఆర్ మిల్లు మొదలైన కర్మాగారములను మూసి వేయుట గురించి.

ఇందుకు అవసరమైన సవరణలు చట్టంలో ఈ అసెంబ్లీలో తీసుకురావాలని ముఖ్య మంత్రిగారిని కోరుతున్నాను. అటువంటి ఆర్డినెన్సు తీసుకువచ్చినప్పుడే ఇటువంటి యాజమాన్యం మీద చర్య తీసుకోడానికి వీలుంటుంది. పాత చట్టానికి అతీతులుగా యాజమాన్యాలు వ్యవహరించడం నిరోధించాలి. ఇప్పుడు ఉన్న ఫ్యాక్టరీలు మూత పడకుండా వారికి కావలసిన సహాయ సహకారాలు ప్రభుత్వం అందించాలని కోరుతున్నాను.

శ్రీ వి. శ్రీరాములు :—అధ్యక్షా, రాష్ట్రంలో ఇప్పటివరకు అనేక మిల్లులు, ఫ్యాక్టరీలు మూతపడటం, ఆ విషయం అనేకసార్లు ఈ సభలో చర్చించడం కూడా జరిగింది. కొన్నిటికి కమిటీలు వేయడం కూడా జరిగింది. ఆ కమిటీలు కూడా రిపోర్టు ప్రభుత్వానికి ఇవ్వడం, ఆ రిపోర్టు ఇచ్చిన తరువాత కూడా ఎలాంటి చర్య తీసుకోకపోవడం ప్రభుత్వం యొక్క విధానాన్ని తెలియచేస్తున్నదని మనవి చేస్తున్నాను ప్రభుత్వం సర్కులేట్ చేసిన నోట్ ప్రకారం చూసినా—దాదాపు పది పరిశ్రమలు మూతపడి ఉన్నాయి. సుమారు 28 వేల మంది పని లేకుండా గత నాలుగైదు సంవత్సరాల నుంచి అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. వీరు అనేక చోట్ల ఆకలి చావులకు గురైన విషయం కూడా మన అందరికి తెలుసు. తెలంగాణా ప్రాంతములో సా. 5–10
ఉన్నటువంటి సర్‌సిల్క్ మిల్లు విషయంలో మూతపడిన విషయాన్ని ఈ శాసన సభలో అనేకసార్లు తీసుకొని వచ్చాము. అక్కడ మిల్లు లాభాలు లేక నష్టంతో నడుస్తూ ఉంటే లాభాలు లేనప్పుడు ఆ పరిస్థితి ఉంటే, యింకా ఏదైనా పరిస్థితి ఉంటే అప్పుడు లే ఆఫ్ లే ఆఫుట్‌లు గురించి ఆలోచించవచ్చును. ఆ విధానం గురించి ప్రభుత్వానికి చెప్పవచ్చును. యిక్కడ మాత్రము ఆ విధంగా జరిగినటు వంటి విధానం కాదు. రాష్ట్రములో ఉన్నటువంటి పెద్దలందరికి తెలుసు. 1985 ఏప్రిల్ నెలలో శ్రీ నరేంద్ర యం యల్ ఎ గారు అక్కడ గెలవడం అక్కడ ఉన్న మేనేజ్‌మెంటు ఏప్రిల్‌లో నరేంద్ర యం ఎల్ ఎ గారిని ఎగ్రిమెంటు చేసుకోవడానికి చర్చలకు పిలవడం జరిగింది. గత 35, 40 సంవత్సరాల నుంచి ఫ్యాక్టరీ ప్రారంభించి నాటి నుంచి కార్మికుల యొక్క రక్త మాంసాలు షేజన్ సరిగా యివ్వక పిండడం జరిగిందనే విషయం కాగజనగర్‌కు పోతే స్పష్టముగా కనపడుతుంది. చక్కగా లాభాలతో నడుస్తున్నటువంటి ఈ మిల్లును అనేకరకాలుగా దొంగ లెక్కలు కూడా చూపించి మూసివేయించారు. నేను కెమికల్ ఇంజనీరుగా చెబుతున్నాను. ఆల్కాలీలు వాయువుతో తయారు చేస్తారు బట్టల. ఎసిటిక్ ఏసిడ్‌ను ఉపయోగించవచ్చు దాని వలన వచ్చే ఎసాయిడ్ గాని దాని వలన చాలా రకాలుగా విలువ ఉన్నది. దీనికి మార్కెట్ విలువ ఉన్నది. షేజన్ పెంచడానికి కార్మికులతో ఒక ఎగ్రిమెంటుకు వచ్చి తెల్లవారి ఉదయం సంతకం చేస్తామని చెప్పి డాడా చైర్మను అనుకుంటాను ఉదయం అక్కడకు రాకుండా హైదరాబాదు మకాం మార్చారు. ఆ ఉదయం డిప్యూటి లేబరు కమిషనరు కూడావెళ్లారు. సంతకం చేయలేదు. దీని వెనుక కొంతమంది స్వార్థపరులు భారతీయ జనతా పార్టీకి చెందిన యం యల్ ఎ నరేంద్రగారు గెలిచారని

స్వల్పకాలిక చర్చ:
ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో ఆంధ్ర, నిమెంటు కంపెనీ, చీరాలలో సహకార నూలుమిల్లు, గుంటూరులో భజరంగ్ జనపనారమిల్లు, డి.బి.ఆర్. మిల్లు మొదలైన కర్మాగారములను మూసి వేయుట గురించి.

కనుక దీని విషయంలో కుట్ర చేయడానికి ఆస్కారం ఉందని మనవి చేస్తున్నాను. తరువాత పేపరు మిల్లు ఎన్నికలలో కూడా నరేంద్ర గారు గెలవడం జరిగింది. కార్మికుల నీతి నిజాయితీగా పని చేస్తూ ఉంటే వారికి సరియైన వేజెస్ యిప్పించాలని వీరు చూస్తూ ఉంటే అక్కడ ఉన్న కొంతమంది కార్మిక నాయకులు గుండె గుబేలుమన్నదో ఏమో తెలియదు గాని వ్యక్తిగతంగా దీనిని రాజకీయం చేసుకోవచ్చు కాని దీని విషయంలో వారు అనుసరించిన విధానం ఏమైతే ఉందో ఏ విధానమైతే చేపట్టారో అది చాలా దురదృష్టకరమైన విధానంగా భావిస్తున్నాను. 1986 1987 1988 సంవత్సరాలలో దీని గురించి ఎన్నో సార్లు చర్చకు తీసుకుని రావడం జరిగింది. అప్పుడు గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు తెరిపిస్తామని చెప్పడం జరిగింది. వారే స్వయంగా హామీలో ఇట్లాంటి వాగ్దానాలు చేసి ఉన్నారు. రెండున్నర సంవత్సరాల తరువాత దేశ చరిత్రలో గొప్ప సంఘటన మాదిరిగా భారతీయ జనతా పార్టీ ప్రభుత్వ దృష్టిని ఆకర్షించేందుకు ఈ అసెంబ్లీలో సత్యాగ్రహం చేసిన విషయం తమరికి తెలుసు అధ్యక్షా. 24 గంటల సత్యాగ్రహం చేసిన తరువాత ముఖ్యమంత్రిగారు అన్ని పార్టీ నాయకులతో అక్కడకు డెలిగేషను పంపడం జరిగింది. అక్కడకు పోయి అక్కడ పరిస్థితులు చూసి మాకు రిపోర్టు యివ్వండి, మీరు రిపోర్టులో ఏ విధంగా చెబితే ఆ విధంగా చేస్తామని అసెంబ్లీలో వారు చెప్పడం జరిగింది. ప్లోరు లీడర్సు అందరూ అక్కడకు పోయి అక్కడ పని చేస్తున్న అధికారులతోను, కార్మిక నాయకులతోను మాట్లాడితే ఈ ఫ్యాక్టరీ లాభాలతో నడుస్తున్నది. ఈ ఫ్యాక్టరీ లాసెస్‌లో నడవడం లేదు. మూసివేయవలసిన అవసరం లేదని అందరూ ఈ నాయకులకు చెప్పడం జరిగింది అప్పటి లేబర్ మినిస్టరు శ్రీ ఇంద్రారెడ్డిగారు కూడ అక్కడికి వెళ్లారు. ఈ విషయం ముఖ్యమంత్రి గారికి చెబితే తెరిపిస్తామని చెప్పారు. ఆ తరువాత అయినా కూడా పింటో రిపోర్టు రావాలని దానిని యింకా పెండింగులో పెట్టి తెరవడం జరిపించలేదని మనవిచేస్తున్నాను. నాలుగు కోట్ల రూపాయలు యిస్తామని తరువాత ముఖ్యమంత్రిగారు చెప్పారు. కాని ఏక్చుయల్‌గా 8,9 కోట్ల రూపాయలు యిస్తే ఈ ఫ్యాక్టరీ నడిచేది. ఈ మిల్లును మూత పెట్టడానికి కావాలని కొంతమంది స్వార్థపరులు కుంటుపడే పరిస్థితులు తీసుకుని రావడం అనేది వాస్తవంగా యిది దిగజారుడుతనానికి నిదర్శనమని మనవి చేస్తున్నాను. ఏదైనా రాజకీయం ఉంటే చూసుకోవాలి. కాని ఈ విధంగా ప్రవర్తించినారు. అయ్యో నా రాజ్యము పోతుందేమోనని భయంతో పొలిటికలైజేషను చేసి కార్మికుల ప్రాణాలను తీసి వేసిన సంఘటనలు చాలా ఉన్నాయి. అక్కడ కార్మికులు ఆకలిచావులతో చనిపోవడం జరిగింది. యిట్టువంటి సంఘటనల పట్ల సమ సమాజం సిగ్గుతో తలవంచుకోవాలి. పిల్లలు యొక్క పోషణ లేక స్త్రీలు అనేక బాధలు పడిన సంఘటనలు ఉన్నాయి. సర్‌సిల్క్ మిల్లులో 400 మంది కార్మికులు ఈ రోజున రోడ్డున పడ్డారు. చాలామంది రిక్షా తోలుకుని బ్రతుకుతున్నారు. కట్టెలు కొట్టుకుని అమ్ముకుంటున్నారు. పిడిన పడి అడుక్కు

స్వల్పకాలిక చర్చ:
ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో ఆంధ్రా సిమెంట్ కంపెనీ, బీరాలలో సహకార సూలువిూలు, గుంటూరులో భజరంగ్ జనపనారవిూలు, డి.బి.ఆర్. విూల్లు మొదలైన కర్మాగారములను మూసే వేయుట గురించి.

తింటున్నారు. అనేకమంది చనిపోయారు తినడానికి తిండిలేక. యిప్పటికైనా ఈ ప్రభుత్వము చొరవ తీసుకుని ప్రభ్మాండమైన ఫ్యాక్టరీని ఎకనమిక్‌గా, వైబుల్‌గా నడిచే టటువంటి ఫ్యాక్టరీని తెరిపించాలని కోరుతున్నాను. అక్కడ యం. డి. గారు స్వయంగా కాటన్ లింటర్సు గుజరాతులోను హైదరాబాదులోను ఏర్పాటు చేసిన విషయాన్ని విూ దృష్టికి తీసుకుని వస్తున్నాను. దానికి ఎండ్ ప్రొడక్ట్సు, బై ప్రొడక్ట్సు పెల్యులైజ్డ్ యూరన్ ద్వారా అమ్మకం చేయించి ఏర్పాటు చేయించారు. ఈ ఫ్యాక్టరీ నష్టము వలన మూత పడలేదు అని మనవి చేస్తున్నాను. కొఆపరేటివ్ స్పిన్నింగు మిల్లు చీరాల, డి బి ఆర్ మిల్లు, కృషింగ్, ఎ. పి. కార్పొరేషన్ ల పరిస్థితి ఈ విధంగానే ఉంది. ఏ. పి. కార్పొరేషన్ గురించి ఒక హౌస్ కమిటీని ఎప్పాయింటు చేయడం జరిగింది. ఆ రిపోర్టులో It is due to lack of inefficiency and inexperienced supervision ఈ ఫ్యాక్టరీ పూర్తిగా మేనేజిమెంటు అవకతవకల వలన మూత పడిందని చెప్పారు. దీనిని హౌస్ కమిటి తెరవమని సూచన చేశారు. బ్యాంకర్సుతో మాట్లాడమని చెప్పారు. అందులో 1000 మంది కార్మికులు పని చేసేవారు. ఈ విధంగా సుమారు 25,000 మంది కార్మికులు గత 5,6 సంవత్సరాలుగా ఈఫ్యాక్టరీలు మూత పడి ఈ విధంగా దౌర్భాగ్యమైనటువంటి పరిస్థితులలో కార్మికులు ఉన్నారనే విషయాన్ని తమ దృష్టికి తీసుకుని వస్తున్నాను. అట్లాగే కరీంనగరు జిల్లాలో గోదావరి ఖని వద్ద అంతర్గామ్ మిల్లులో 250 మంది వర్కర్సు పని చేస్తున్నారు. కాందిశీకులు గురించి మిల్లు పెట్టారు. యిది చిన్న మిల్లు. దీనికి వైబులిటీ ఉన్న పరిస్థితితో ఉన్నా కూడా దీని గురించి ప్రభుత్వం శ్రద్ధ తీసుకొనకపోవడం చాలా శోచనీయంగా ఉందని మనవి చేస్తున్నాను. దీని గురించి చిత్త శుద్ధితో ఆలోచించండి. సర్‌సిల్క్, అంతర్గామ్ మిల్లులు నష్టాలు వస్తున్నాయని అంటే నడపవలసిన అవసరం లేదు. ఆ ఫ్యాక్టరీలు మూత పడటానికి అది కాదు కారణం. స్వార్థపూరితమైన కొన్ని రాజకీయశక్తులు వలన జరిగిందే తప్ప మరొకటి కాదని మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారిని ఎన్నో సార్లు సర్‌సిల్క్ ఫ్యాక్టరీ తెరిపించమని రిక్వెస్ట్ చేయడం జరిగింది. అసెంబ్లీలో చెప్పారు. కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించమని కూడా చెప్పాము. కాని కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించలేదు. కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తామని చెప్పారు. కాని ఆ విధంగా చేయలేదు. ఈ రోజున అక్కడ కార్మికులు వీధిన పడి అడుక్కుని తింటున్నారు. కార్మికుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ప్రభుత్వము ఆలోచించాలని కోరుతున్నాను. యిప్పటికైనా కేంద్రప్రభుత్వానికి పంపించాలని కోరుతున్నాను. అక్కడ ఆకలి చావులతో కార్మికులు చస్తూ ఉంటే యింకా కేంద్ర ప్రభుత్వానికి దీనిని నివేదిస్తామని అక్కడ కొంతమంది కార్మిక నాయకులు 200 రూపాయలు చొప్పున ప్రత్యేకించి రెండు లక్షల రూపాయలు కలెక్టు చేశారు. అసలే లేక చస్తూ ఉంటే యింకా సన్యాసులను చేసి వారి రక్త మాంసాలు యిటు మేనేజిమెంటు, అటు కొంతమంది ట్రేడ్ యూనియన్ నాయకులు పీల్చి పిప్పి చేస్తూ వారిని అధోగతిపాలు చేస్తున్న విషయాన్ని—ఈ

స్వల్పకాలిక చర్చ:
ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో ఆంధ్రా సిమెంట్సు కంపెనీ, బీరాలలో సహకార నూలుమిల్లు, గుంటూరులో భజరంగ్ జనపనారమిల్లు, డి.బి.ఆర్. మిల్లు మొదలైన కర్మాగారములను మూసి వేయుట గురించి.

ప్రభుత్వం గమనించి దీని మీద చర్యలు తీసుకోవాలని లేకపోతే వారిని కాపాడడానికి డబ్బు యిచ్చే ప్రయత్నాలు చేసి వారిని యింటికి పంపించండి. లేకపోతే కేంద్ర ప్రభుత్వానికి పంపండి. లేకపోతే మీరు ఫ్యాక్టరీనైనా తెరిపించండి. దీని మీద ప్రభుత్వం చొరవ తీసుకుని ఓపెన్ చేయాలని కోరుతూ యింతటితో శలవు తీసుకుంటున్నాను.

శ్రీ నాయని నరసింహారెడ్డి (ముషీరాబాద్) :—అధ్యక్షా, ఈ రాష్ట్రములో చాలా పరిశ్రమలు మూతబడుతున్నాయి. కానీ ఈ ప్రభుత్వము ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. నేను ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంటు మీద ఆరోపణ చేస్తున్నాను. ఈ రోజు వరకు ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంటు మూత పడిన పరిశ్రమల గురించి, కార్మికుల నాయకులతో గాని, ట్రేడ్ యూనియన్ లీడర్స్‌తో గాని సమావేశము ఏర్పాటు చేసి, డిస్కస్ చేయలేదు. నా సర్వీసులో ట్రేడ్ యూనియన్ కార్యకర్తగా ఇటువంటి సంఘటనలు ఎక్కడా జరగలేదు. లేబరు కమీషనర్‌గారు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వారు మాత్రం సమావేశము మాత్రం ఏర్పాటు చేస్తారు గాని, ఆర్థిక ఇబ్బందులున్నాయనో, ఎలెక్ట్రిసిటీ బోర్డు ఇబ్బందులున్నాయనో చెప్పుతూ వుండడంతో లేబరు కమీషనర్ ఏమీ చేయలేని పరిస్థితిలో వుండిపోయాడు. ముఖ్యమంత్రి గారు ఎక్కువ శ్రద్ధ తీసుకొని మూతపడిన పరిశ్రమలను రివైవ్ చేయడానికి నలుగురు మెంబర్లతో ఒక కమిటీని వేసినారు. సి. ఎం. గారు అన్నారు. వారు మీకు రిపోర్ట్ కూడా ఇచ్చారు. అయితే అవి పని చేస్తున్నాయో లేదో తెలియదు, గౌరవనీయ ముఖ్యమంత్రిగారు స్వయంగా మూతపడిన ఫ్యాక్టరీల యాజమాన్యాన్ని పిలిపించి, వారి చేత మూతపడిన పరిశ్రమలను తెరచేటట్లు గట్టి ప్రయత్నము చేయాలని మనవి చేస్తున్నాను. కావాలంటే వాళ్ళకు రాయితీలు కల్పించండి. ఎలెక్ట్రిసిటీ బోర్డు దోపిడీ బోర్డుగా తయారైంది. పరిశ్రమలు మూతపడినా సర్ చార్జి వసూలు చేస్తూనే వున్నారు. పిక్ యూనిట్స్ ఎలెక్ట్రిసిటీ బిల్లులను కట్టలేకపోతున్నాయి. వాళ్ళమీద పెనాల్టీ వేస్తున్నారు. మూతపడడానికి ఎలెక్ట్రిసిటీ బోర్డు కూడా కొంత కారణం అవుతున్నది, తుంగభద్ర ఇండస్ట్రీస్‌లో అక్కడ నేను ప్రెసిడెంటుగా వున్నాము. 500 మంది కార్మికులు అక్కడ పని చేస్తున్నారు. అది బిర్లా కంపెనీ. కర్నూలు, పిఠిందరాబాదులో మొత్తం మూడు యూనిట్స్ వున్నాయి. బిర్లా దోపిడీదారు. దేశములో నెంబరు వన్‌గా ఎక్స్‌ప్లాయిటేషన్ చేసి, మొత్తం డబ్బును తినేస్తున్నాడు. తరువాత కార్మికులను రోడ్డుమీద పడేస్తున్నాడు. ఆయన ఇండస్ట్రీ అయిన వనస్పతి ఆ మానేజిమెంట్ 1975లో విద్యుచ్ఛక్తి దొంగతనం చేస్తే, ఎలెక్ట్రిసిటీ బోర్డు హైకోర్టులో కేసు పెడితే, హైకోర్టు బోర్డుకెల్లి తీర్పు ఇచ్చింది. కోటి 8 లక్షల రూపాయలు ఆ కంపెనీ కట్టాలని తీర్పు ఇచ్చింది. వాళ్ళు కట్టకపోతే కరెంటును కట్ చేశారు. ఈనాడు 500 మంది వర్కర్సు 5 నెలల నుండి రోడ్డుపాలైనారు. కమీషనర్ దగ్గర 20 మీటింగులు, లేబరు మినిష్టరు దగ్గర 20 మీటింగులు

స్వల్పకాలిక చర్చ:
ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో ఆంధ్రా నిమ్మెంటు కంపెనీ, చీరాలలో సహకార నూలుమిల్లు, గుంటూరులో భజరంగ్ జనపనార మిల్లు, డి.బి.ఆర్. మిల్లు మొదలైన కర్మాగారములను మూసి వేయుట గురించి.

పెట్టివప్పటికీ, ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు నుండి సదుపాయం లేదని, లేదా డబ్బులు లేవనో సాకు చెప్పి, కార్మికులను రోడ్లపాలు చేశారు. లేటరు కమీషనరు గారు పాపం వారేమి చేయలేరు. ముఖ్యమంత్రి గారు చొరవతీసుకొనినట్లయితే యాజమాన్యము భయపడుతుంది. డిపార్టుమెంటు వారు కూడా కోఆపరేట్ చేయగలుగుతారు. దాని ఫలితంగా పరిశ్రమ రివైవ్ అయి, కార్మికులకు పని కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. రాష్ట్రాన్ని పరిపాలించే ముఖ్యమంత్రి గారిపై చాలా బాధ్యత వుంది. వారు వర్సనల్ చర్యలు గైకొనాలి మూతపడిన పరిశ్రమల విషయంలో. ప్రభుత్వ పరిశ్రమలు ప్రయివేటు, పబ్లిక్‌రంగ పరిశ్రమలున్నాయి. క్రిష్ణా ఇండిన్ వుంది. కాని బాలా నగర్‌లో పెద్ద ల్యాండు వుంది. అది అమ్మి కొత్త మెషినరీని షిఫ్టి కార్మికులకు ఉపాధి కల్పించాలని యూనియన్స్ తరపున నుండి కోరుతున్నా, వాళ్ళందరికీ పేమెంట్ చేయాలని హైకోర్టు తీర్పు కూడా ఇచ్చింది. వాళ్ళ దగ్గర డబ్బులు లేవని, హైకోర్టు డిసిషన్ ఇంప్లిమెంట్ చేయలేని పరిస్థితిలో వుంది యాజమాన్యం. స్టేట్ గవర్నమెంట్, మానేజ్‌మెంట్ హెల్ప్‌లెస్‌గా వుంది, మరి ఇది నవ్వాలో ఏడ్వాలో అర్థము కావడం లేదు. హైదరాబాదు నగరంలో డి. బి. ఆర్. మిల్లు నా నియోజక వర్గంలో వుంది. అది మూత పడింది. రివైవ్ చేసే పరిస్థితిలో లేదు. వెయ్యి మంది కార్మికులున్నారు. వాళ్ళకు నష్టపరిహారము ఇచ్చి, ఇండ్లకు పంపారు. వున్న వారికి పని లేదు. మూడు రోజులకొకసారి లాకౌట్ అవుతుంది. అక్కడ తగాదాలున్నాయా ? మానేజ్‌మెంట్ ఫంక్షన్ బాగా లేదా ? కారణం ఏదయినాగాని, అక్కడ పరిశ్రమ నడవడం లేదు. ఉప్పల్లో ఒక పరిశ్రమ మూత పడింది. 2 సంవత్సరాలయింది. అది కూడా రివైవ్ అయ్యే పరిస్థితిలో లేదు. ఆదే విధంగా మిత్రులు చాలా మంది భజరంగ్ జూట్‌మిల్, సర్‌సిల్క్, ఎ. పి. కార్బయిడు ఈస్ట్ కోస్ట్, ఆంధ్ర సిమెంట్స్, చీరాల స్పిన్నింగ్ మిల్లు, అంతర్గామ్ ఇవన్నీమూత పడినాయని చెప్పారు, చాలా మంది కార్మికులు నిరుద్యోగులై చివరకు వాళ్ళు రాడికల్స్‌గా తయారై జిల్లాల్లో మారణ హోమం తయారు చేస్తున్నారు, నిరుద్యోగాన్ని అరికట్టడం లేదు, వున్న ఉద్యోగులను కాపాడడం లేదు, మనమెందుకున్నాము ? మనము చేస్తున్న పరిపాలన ఏమిటి? ఏమయినా అంటే మా ప్రభుత్వము కొంత మంది కొరకే కాదు, ప్రజలందరి కొరకని అంటారు, అది వాస్తవమే, ఈ ప్రభుత్వము ప్రజలకొరకుంది, వీరు కూడా ఆ ప్రజలలో ఒక భాగమని ఆలోచించాలి కదా? దేశములో లక్షలాది పరిశ్రమలు —దేశములో ఆ ప్రభుత్వము కూడా కార్మిక్ష వ్యతిరేక ప్రభుత్వమే అయినా దానితో పోల్చుకూడదు. ఆ ప్రభుత్వము చేయలేదు కాబట్టి, మేము ఎందుకు చేయాలని తప్పించుకోకూడదు ఈ ప్రభుత్వము మాడల్ ప్రభుత్వం కావాలి. దేశములో ఈ ఎపోజిషన్ ప్రభుత్వము 5 ఏండ్లు వుండాలని మా ఆశ, ఆకాంక్ష. మూతపడిన పరిశ్రమల విషయంలో ఎలాంటి చర్యలు ప్రభుత్వము తీసుకోకపోవడం దురదృష్టకరం. దయచేసి పర్సనల్ యాక్షన్ తీసుకోండి. కొన్ని పరిశ్రమలయినా రివైవ్ అయి, కొంత మందికి

స్వల్పకాలిక చర్చ:
ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో ఆంధ్రా సిమెంటు కంపెనీ, చీరాలలో సహకార నూలుమిల్లు, గుంటూరులో భజరంగ్ జనపనారమిల్లు, డి.బి.ఆర్. మిల్లు మొదలైన కర్మాగారములను మూసి వేయుట గురించి.

ఉపాధి కలిగే అవకాశమయినా ఏర్పడుతుంది. మూత పడడానికి ముఖ్య కారణం మేనేజిమెంట్ సరిగ్గా ఫంక్షన్ చేయలేకపోవడమే. వర్కర్సు వల్ల మూతపడిన పరిశ్రమలు 2 శాతం మాత్రమే వుంటుంది. మిగత ఎక్కువ భాగమంతా మిస్‌మానేజిమెంటు బోగస్ మానేజిమెంటు వల్లనే. మానేజిమెంట్ 15 శాతం కూడా డబ్బు పెట్టుబడి పెట్టరు. మొత్తం మనీ అంతా ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు నుండి లేదా బ్యాంకుల నుండి డబ్బు తీసుకొని, 'నేను ఓనరును' అని చెప్పి హుకుం చెలాయిస్తాడు. మూతపడినవాడు కార్మికుల నందరిని రోడ్డు మీద వేస్తారు. మూతపడడానికి యాజమాన్యానికి భాధ్యత వుందా లేదా? సోషల్ ఆబ్లిగేషన్ వర్కర్సుపైన వుందా లేదా? ప్రభుత్వం కన్నా, కంపెనీని నడిపె యాజమాన్యం మీద గురుతరమైన బాధ్యత వుంది. వారి మీద ప్రభుత్వము వత్తిడి తీసుకొని వచ్చి, వాటిని క్రమంగ నడిపించే బాధ్యత మనమీదుంది. ఆర్థిక ఇబ్బందులంటే బ్యాంకు ద్వారానో సహాయం చేయించాలి, ఎ. పి. కార్పొయిడ్ పరిస్థితి కూడా అట్లాగే వుంది. ఇందులో కొన్ని రాజకీయాలువస్తున్నాయి. అది కాంగ్రెసు వారిదని అంటారు. ఎలక్ట్రిసిటి బోర్డు సర్‌చార్జి వేసి, కోట్ల రూపాయలు ఎ.సి. కార్పొయిడు పైన ఎరియర్స్ చూపి, వెయ్యి కార్మికులను రోడ్లపాలు చేశారు. భజరంగ్ జూట్‌మిల్, తుంగభద్ర యాజమాన్యాన్ని సక్రమంగానడుముకొనేటట్లు చేయండి

ట్రేడ్ యూనియన్స్ వారిది, కూడా కొంత పొరపాటు వుండవచ్చు. యూనియన్ లీడర్సును పిలిపించి చెప్పండి. మీ చర్యలవల్ల, ఉద్యోగాలు పోతున్నాయి, ఫ్యాక్టరీలు మూత పడుతున్నాయని కరెక్టు చేసుకొమ్మని వాళ్లకు చెప్పే హక్కు ప్రభుత్వానికుంది, అప్పుడు వాళ్లు కూడా కరెక్టు చేసుకుంటారు. అప్పుడు ప్రభుత్వము అటు వారి సహకారంతో ఇటు డిపార్టుమెంటు సహకారంతో మూత పడిన వాటిని రివైవ్ చేయడానికి అవకాశం ఏర్పడుతుంది. గౌరవ ముఖ్య మంత్రి ఎన్. టి. రామారావు గారు వ్యయంగా వెల లోపల పరిష్కార మార్గము చూపుతారని ఆశిస్తూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:— అధ్యక్షా, బ్యాక్ వర్డ్ రిజియన్ అయినటువంటి కర్నూలులో ముఖ్యంగా ఎ పి. కార్పొయిడ్ను ఫ్యాక్టరీ రావడం అప్పుడు ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వమే పవరు బేవ్‌డు ఇండస్ట్రీ కాబట్టి ఎలక్ట్రిసిటిలో కొన్ని రాయితీలు ఇచ్చి అప్పుడు శ్రీ జనార్థనరావు గారు కో ప్రమోటరుగా ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ జాయింట్ వెంచర్ ప్రాజెక్టుగా తీర్చి దిద్దడం జరిగింది. ముఖ్యంగా ఈ కార్పొయిడు ఫ్యాక్టరీ సిక్ కావడానికి ప్రధానంగా రెండు కారణాలు ఉన్నాయి మొట్ట మొదటి కారణం జనార్థనరావు గారు కో ప్రమోటరుగా ఉన్నప్పుడు ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడ వారికి ఇచ్చినటువంటి సదుపాయాలు విత్‌డ్రా చేసుకోవడం ముఖ్యంగా ఫ్యాక్టరీ ప్రొడక్షన్ స్టార్టు కాకముందే ఎలక్ట్రిసిటి చార్జి విధించడం అనలు ఫ్యాక్టరీ ప్రొడక్షనులోనికి పోకముందు ఎలక్ట్రిసిటి చార్జెస్ కట్టలేక పోయిన కారణంగా ఫస్ట్ టైమ్ ఈ ప్రాజెక్టు సిక్ కావడం జరిగింది. రెండవసారి దానిని రివైవు చేయడానికి తెలుగుదేశం ప్రభుత్వం ముఖ్యంగా అప్పుడు ముందుకు వచినటువంటి సుదాకరరెడ్డి

ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో ఆంధ్రా సిమెంటు కంపెనీ, చీరాలలో సహకార నూలుమిల్లు, గుంటూరులో భజరంగ్ జనపనారమిల్లు, డి.బి.ఆర్. మిల్లు వెుదలైన కర్మాగారములను మూసి వేయుట గురించి.

గారికి కాంగ్రెస్ ప్రభుత్వ హయాములోనే కొన్ని పదుపాయాలు కల్పించి ఈ ప్రాజెక్టు రివైవు చేసే దానికి అవకాశం కల్పించారు. మరి ఇది పవరు బేసుడు ఇండస్ట్రీ కాబట్టి యూనిట్ ఛార్జెస్ మామూలుగా కమ్మర్షియల్‌గా విధించేదానికన్న చాలా తక్కువ రేట్లతో యూనిట్ ఛార్జెస్ పెట్టడంతో ఆ యూనిట్ వయబుల్‌గా ఉండేది. మొట్టమొదట సంవత్సరం 1983 లో ఈ ఎ.పి. కార్పొయిడ్ను ప్రోఫిటబుల్ గా కూడ రన్ అయిన విషయం మనం అంతా గుర్తించాలి. మరి ఆల్ ఆఫ్ ఎ సడన్ ముఖ్యంగా పాలిటికల్ రీజన్స్‌తో తెలుగుదేశం ప్రభుత్వం, ఇచ్చిన పదుపాయాలు యూనిలేటరల్‌గా విత్‌డ్రా చేసుకోవడం విత్‌రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టు విత్‌డ్రా చేసుకోవడంతో ఆ ఫ్యాక్టరీ కట్టలేనటువంటి బకాయిలు కట్టవలసిన అవసరం 2, 3 సంవత్సరాల నుంచి పొందినటువంటి అన్ని రాయితీలు విత్‌డ్రా చేసుకోవడంతో ఒకేసారి కొన్ని కోట్ల రూపాయలు కట్టవలసిన అవసరం ఏర్పడి ఆ ఎ.పి. కార్పొయిడ్ను ఫ్యాక్టరీ సిక్ కావడం జరిగింది. మరి దాదాపు వెయ్యి మంది కార్మికులు పని చేస్తున్న ఈ ఫ్యాక్టరీ లో వెుకబడిన ప్రాంతంలో ఉన్నటువంటి ఈ ఫ్యాక్టరీ ఎలక్ట్రిసిటి బోర్డు కొన్ని కన్‌సెషన్స్ ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం ఎలక్ట్రిసిటి బోర్డు రాయితీలను అదే విధంగా కొనసాగించి ఉంటే ఈ రోజు ఈ ఫ్యాక్టరీ రాయలసీమలో ఒక ప్రభాండమైన ఫ్యాక్టరీగా ఉండేది కేవలం రాజకీయ కారణాల వల్ల ప్రీవియస్ గవర్నమెంటు కమిట్ అయినటువంటి రాయితీలను విత్‌రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టు విత్‌డ్రా చేయడం ద్వారా కొన్ని కోట్ల రూపాయలు ఆ మేనేజిమెంటు కట్టవలసిన అవసరం ఏర్పడింది. ఆ మేనేజిమెంటు కట్ట లేకపోయినందుకుగానే ఈ రోజు ఈ ఫ్యాక్టరీ మూతపడింది అంటే నైతికంగా తెలుగుదేశం ప్రభుత్వమే దీనికి బాధ్యత వహించవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవి చేస్తున్నాను. మూత పడివప్పటికి ఇప్పుడు పున్నటువంటి మేనేజిమెంటు ఎవరైనా ముందుకు వచ్చి ఫ్యాక్టరీని చేపట్టడానికి సిద్ధము అయితే వారు మేనేజిమెంటును కూడ వద్దులుకోవడానికి సిద్ధపడినప్పుడు బిర్లాలు ముందుకు వచ్చారు. వారు మన గౌరవ ముఖ్యమంత్రి గారి నుంచి కొంత ఎసిస్టెన్సు కొంత క్లారిఫికేషన్ అడిగినట్లు తెలిసింది. మన ముఖ్యమంత్రి గారు కొంత ఇంటరెస్టు చూపి ఉన్నట్లయితే ఈ ఫ్యాక్టరీ ఇప్పటికే రివైవు అయి ఉండేదని మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు ఏ కారణాలచేత నైతేనేమి ఆ ఫ్యాక్టరీ పైన అంత శ్రద్ధ చూపలేదు అన్నవిషయం కూడ గుర్తుంచుకోవలసిన అవసరం ఉన్నది. తరువాత ఇండియన్ ఆక్సిజన్ కంపెనీ ఈ కార్పొయిడ్ కంపెనీ టేకోవర్ చేయడానికి వచ్చినప్పుడు ఇప్పుడైనా సరే ప్రభుత్వము అందరితో సంప్రదించి కొన్ని రాయితీలు కల్పించి ఉంటే ఈ ఫ్యాక్టరీ రివైవు అయ్యే అవకాశం ఉండింది. ఈ రోజు ఈ ఫ్యాక్టరీ ఒక మాన్యుమెంటుగా రస్టు పట్టి, త్రుప్పు పట్టి, శిథిలావస్థలో ఉంది. అక్కడ ఉన్నటువంటి వెయ్యి మంది కార్మికులు కూడ ఈ రోజు ఫ్యాక్టరీ వదిలి వెళ్లడం జరిగింది. నేను ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ఈ స్టేజిలో అయినా ముఖ్యమంత్రి గారు మేనేజిమెంటును గురించి వదలిపెట్టి దానిని రీకన్సిడర్ చేయాలి. మేనేజిమెంటుకి కూడ

స్వల్పకాలిక చర్చ:
ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో ఆంధ్రా సిమెంటు కంపెనీ, జోగాలలో సహకార నూలుమిల్లు, గుంటూరులో భజరంగ్ జనపనారమిల్లు, డి.బి.ఆర్. మిల్లు మొదలైన కర్మాగారములను మూసివేయుట గురించి.

ఇంటరెస్టు లేదు ఏ విధంగా అయినా వీరే జాయింటు వెంచరుగా ప్రభుత్వం డబ్బు అందులో ఎంతో ఉంది, కాబట్టి పైనాన్సియల్ ఇన్‌స్టిట్యూషన్సు డబ్బు అందులో ఉంది కాబట్టి ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ ఈ ప్రాజెక్టును చేపట్టి దీనిని రివైవు చేసే దానికి, ఇప్పుడు ఈ ప్రాజెక్టు వయబుల్‌గా ఉందని కూడ హౌసు కమిటీ రిపోర్టు ఇవ్వడం జరిగింది, హౌసు కమిటీ రిపోర్టు ఆధారముగా ఈ ఎం.పీ. కార్బయిడ్సు సిలికాన్ తయారుచేస్తుంది కాబట్టి, సిలికాన్‌కి మార్కెట్ ప్రపోండముగా ఉంది కాబట్టి ఈ ప్రాజెక్టును రివైవు చేసే దానికి ప్రభుత్వం చొరవ తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఏ మేనేజిమెంటు, ఏ ఇండస్ట్రీ అయినా మొట్టమొదట క్రొత్తగా స్టార్టు అయేప్పుడు ప్రొడక్షనులోనికి పోయే ముందు ఆ కొద్ది కాలంలో 2, 3 సంవత్సరాలలో వాళ్లు డబ్బు వాళ్లు చేసుకుంటున్నారు అన్న విషయం వినికిడి ప్రజలలో ఉంది. బోండు రిజిస్ట్రేషను అప్పుడు అయితే నేమి, ఈ మేనేజిమెంటు వారు వారి డబ్బును వారు తీసుకోవడం జరుగుతోంది. కేవలం ఈ పైనాన్సియల్ ఇన్‌స్టిట్యూషన్సు, జాయింటు వెంచర్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పొరేషను ఇలాంటివే నష్టపోతూ ఉన్నారు అని వినికిడి ఉంది. ప్రజల డబ్బు పాడవుతోంది తప్ప మేనేజిమెంటు వారి డబ్బు తక్కువ కాలంలోనే వారు చేసుకోగలుగుతున్నారు కాబట్టి మొట్టమొదట ఒక ఇండస్ట్రి లైసెన్సు శాంక్షన్ చేసినప్పుడు ఆ ఇండస్ట్రి ఎగ్జిక్యూషన్ వర్కు స్టార్టు అయ్యేటప్పుడే ప్రభుత్వము ఒక విధా విభాగము ద్వారా వీటిని పరిశీలించి అక్కడ దుర్వినియోగము కాకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందని మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు నా ధన్యవాదాలు తెలుపుకుంటూ మరొకసారి కర్మాగారాలు కార్యరూపం రివైవు చేయవలసిందిగా ముఖ్యమంత్రి గారిని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. వి. నారాయణరావు :— అధ్యక్షా, నేను చీఫ్ విప్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత మొట్టమొదటిసారిగా మాట్లాడడానికి వీలు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. ముఖ్యంగా మన దేశంలో ఉన్నటువంటి కార్మిక చట్టాలు వీసాడో ఇంగ్లీషు వాడు వదలిపెట్టిన చట్టాలనే మనం పట్టుకుని వేడుతున్నాము. కాబట్టి ఇటువంటి దురదృష్టకరమైన సంఘటనలు అన్నిచోట్లగుతున్నాయి. అంతేకాకుండా యాజమాన్యానికి ఇటువంటి ఇండస్ట్రీస్ అప్పజెప్పేప్పుడు కూడ మరి గత ప్రభుత్వాలు వీరెలాయిస్తున్నటువంటి నిర్ణయాలు తీసుకోకుండా వారికి ఇష్టము వచ్చినట్టువంటి, వారికి, భాగాలు చేకూర్చేటటువంటి వ్యక్తులకే ఇటువంటి ఇండస్ట్రీస్ అప్పజెప్పడం మూలాన మీరు ఈ ఇండస్ట్రీస్ లో ఉన్నటువంటి కార్మికుల రక్తాన్ని అంతా కూడ త్రాగి చివరకు చిల్లిగవ్వ మిగలకుండా ఇటువంటి ఇండస్ట్రీస్‌ని వదిలిపెట్టి పోవడం జరుగుతూ ఉంది.

(ఇంటరప్షన్స్)

స్వల్పకాలిక చర్చ:
ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో ఆంధ్రా సిమెంటు కంపెనీ, చీరాలలో సహకార నూలుమిల్లు, గుంటూరులో భుజరంగ్ జనపనారమిల్లు, డి.బి.ఆర్. మిల్లు మొదలైన కర్మాగారములను మూసి వేయుట గురించి.

ముఖ్యంగా ఇటువంటి వాటిలో డి. బి. ఆర్ అనండి, సర్ సిల్క్ అనండి లేక ఈ యూనియన్ కార్బయిడ్ అనండి ఇటువంటివి అన్నీ కూడ ఆనాడు 1945–47 సంవత్సరాలలో సిరిపూర్ కాగజ్ నగరులో ఉన్నటువంటి బిర్లా వారికి సర్ సిల్క్ యాజమాన్యాన్ని అప్పజెప్పవద్దు అని ఆనాడు కార్మికులు అందరు కూడ ఎన్నో విజ్ఞప్తులు, సత్యాగ్రహాలు ధరణాలు చేసినా కూడ వినకుండా ఆనాడు సర్ సిల్క్ యాజమాన్యం, పేపరు మిల్లు యాజమాన్యం కూడ అప్పజెప్పడం జరిగింది. నేను ఒక కార్మికుడిగా 1954 వ సంవత్సరంలో సర్ సిల్క్‌లో చేరాను. 60 రూపాయల జీతంలో. సర్‌సిల్క్ గురించి నాకు బాగా తెలుసు. కార్మికుల కోసం కార్మికుల యొక్క సమస్యల కోసం కార్మికుల యొక్క హక్కుల కోసం మేము ఎన్నో సార్లు జైలుకి వెళ్లడం కేసులలో కూడ తిరగడం జరిగింది. మరి ఇక్కడ ఉన్నటు వంటి ప్రస్తావన సర్ సిల్క్ ఏ విధంగా బందు అయింది. మరి 1983 వ సంవత్సరములో అక్కడ కార్మిక సంఘాలకు జరిగిన ఎన్నికలలో నేను కూడ పోటి చేశాను. కొన్ని ఓట్లతో నేను ఓడిపోయాను. నరేంద్ర గారు గెలిచారు. మరి నరేంద్రగారు గెలిచినప్పుడు యాజమాన్యంతో ఏదో ఒప్పందం చేసుకొనే హక్కు వారికి ఉంది. అట్లా డిమాండులు పెట్టినప్పుడు ఒక సంవత్సర కాలము ఆలస్యము చేసి దగ్గర దగ్గర సంవత్సరం పీరియడ్‌లో యాజమాన్యంతో ఒప్పందానికి వచ్చే ముందరే 120 రూపాయలు ఇస్తావా చస్తావా అనేటటువంటి సంఘటన తీసుకురావడం జరిగింది. ఆవేళ మీరు మేము అందరము పేపరులో చూసాము. ఆ విధంగా భయానక అంటే మెడ మీద పిస్టలు పెట్టినటువంటి పద్ధతి. యాజమాన్యం వారు 120 రూపాయలు ఇస్తామన్నారు.

శ్రీ వి. శ్రీరాములు:— 120 రూపాయలు కార్మికులకు పెంచమని అడిగితే సా. 5–40
తప్పా? 120 రూపాయలు పెంచడం అనేది గొప్ప ఏమీ కాదు.

శ్రీ కె. వి. నారాయణరావు: 120 రూపాయలు పెంచేది తప్పని నేను అనడంలేదు. నేను ఎందుకు యీ విషయం చెబుతున్నానంటే ఎందుకు మొదటరు. 120 అడిగారు? రెండు సంవత్సరముల తరువాత ఆ పేపరు మిల్లులో 95 రూపాయలకు ఎందుకు ఎగ్రిమెంటు చేసారు అనేది చెప్పబోతున్నాను. ఏది ఏమైనా యిందులో ప్రభుత్వానికి ఏమీ సంబంధంలేదు. అక్కడ యజమానులు మిల్లు బంద్ చేసుకున్నారు. అది లాకౌట్ అయింది. అక్కడ శాసన సభ్యుడిగా యితర శాసన సభ్యులతో కలిసి మేము ముఖ్యమంత్రి గారికి దీనివి తెరవడానికి రెప్రజెంటేషన్స్ యిస్తూ వచ్చాము. ఈనాడు భారత దేశంలో 1,20,000 ఇండస్ట్రీలు మూతబడిపోయాయి. కోట్లాది కార్మికులు పనిలేకుండా ఉన్నారు. మన రాష్ట్రంలో కూడ 100 ఇండస్ట్రీస్ ఉండవచ్చును, వాటిలో మూతపడింది సర్ సిల్క్ మిల్లు ఒకటి. ఇటువంటి సందర్భంలో ముఖ్యమంత్రిగారికి యీ ప్రభుత్వానికి ధన్యవాదాలు చెప్పాలి, ఈనాడు భారతదేశంలో ఏ ప్రభుత్వం కూడా చేయని విధంగా సర్ సిల్క్ మిల్లుకు

స్వల్పకాలిక చర్చ:
ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో ఆంధ్రా సిమెంటు కంపెనీ, చీరాలలో సహకార నూలుమిల్లు, గుంటూరులో భజరంగ్ జనపనారమిల్లు, డి.బి.ఆర్ మిల్లు మొదలైన కర్మాగారములను మూసి వేయుట గురించి

ముఖ్యమంత్రిగారు సహాయం ఇవ్వడానికి సిద్ధపడ్డారు. వారు ఏ రాయితీలు ప్రకటించారంటే 6 కోట్ల 57 లక్షలు రూపాయలు కాష్ క్రింద, 6 కోట్ల రూపాయలకు రిజర్వ్ బ్యాంకువారు ఇచ్చేదానికి హామీ ఇచ్చేదానికి, తరువాత మూడు సంవత్సరాలు సంవత్సరానికి కోటిపద్నాలుగు చొప్పున నష్టాన్ని భరించడానికి అంగీకరించడం జరిగింది. అది అందరికి తెలిసిన విషయమే. తరువాత రిజర్వ్ బ్యాంకువారు 6 కోట్ల రూపాయలు ఇవ్వమని అన్నప్పుడు నేను 4 1/2 కోట్ల రూపాయలు అప్పటి లేబర్ మినిస్టరు ఇంద్రారెడ్డిగారిని వారి చుట్టూ తిరిగి అడిగాము. ఈ నాలుగున్నర కోట్ల రూపాయలు బాక్ వేజెస్ యిద్దాము, వారికి 120 రూపాయలు జీతాలు పెంచుదాము బోనస్ యిద్దామని యిటువంటి సమస్యలు అన్నీ కూడా తీసుకువచ్చారు. అదే విధంగా గత యాజమాన్యంవారికి 2 1/2 కోట్ల రూపాయలు యివ్వడానికి అగ్రిమెంట్సు తయారు చేసుకున్నప్పుడు ఆ సంగతి నా దృష్టికి వచ్చింది. ఆ విధంగా చేస్తే మిల్లు నడిపించాలనే ప్రపోజల్ ఉంది. అంటే ఇూ 4 1/2 కోట్ల రూపాయలు స్వాహా చేసి 6 కోట్ల రూపాయలు రిజర్వ్ బ్యాంకువారు యిస్తే నడిపిద్దామని అనుకున్నారు. కాని రిజర్వ్ బ్యాంకువారు ఎపుడు అయితే ఆ 6 కోట్లు యివ్వడానికి ఒప్పుకోలేదో అప్పుడు ఇూ ప్రభుత్వం వెనుకంజవేయవలసి వచ్చింది. దీనివీూద ఎటువంటి నిర్ణయం కూడా ప్రభుత్వం తీసుకోలేదు. ఇప్పటికి నేను చెప్పేది ఏమంటే కేంద్రప్రభుత్వం వారు ఇూ సర్ సిల్క్ మిల్లుకు రెండు కోట్ల రూపాయలు యివ్వాలని అడిగితే వారు యివ్వలేదు. ఇపుడు రాజకీయంగా ఏదో అన్యాయం చేసినట్లు అంటే వేను అంగీకరించడంలేదు. ఏ సభ్యుడూ, ప్రజలూ కూడా అన్యాయం చేసినట్లు అంగీకరించరు. ఇపుడు 1947 సంవత్సరంలో చేసిన చట్టాలను సవరించడానికి ఇూ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత ఎన్. టి. రామారావుగారి హయాములో మొదటిసారిగా వీూనుకోవడం జరిగింది. సెక్షను 2—ఏ ప్రకారంగా ఏ ప్రయివేటు యాజమాన్యంలో కూడా తిన్నగా లేబరు కోర్టుకు పోయే హక్కు లేకుండా ఉండేది. కాని ఇూ రోజు ప్రయివేటు యాజమాన్యం క్రింద పనిచేసే కార్మికుడు వేరుగా లేబరు కోర్టుకు పోయే విధంగా 1987 సంవత్సరంలో చట్టాన్ని సవరించి సెక్షను 9, 25 హేచ్, సెక్షను 33 యివన్ని కూడా కార్మికుల సంక్షేమం కోసము ఇూ ప్రభుత్వం మార్చడం జరిగింది. ఆ విధంగా యింతవరకూ ఏ ప్రభుత్వమూ ఇూ దేశంలో చేయలేకపోయింది. ఈ రోజు కేంద్రప్రభుత్వం కాని యితర రాష్ట్రాలలో గాని మినిమమ్ వేజెస్ చట్టాన్ని 5 సంవత్సరాలకు ఒకసారి మారుస్తూ ఉంటే మన రాష్ట్రంలో ప్రతీ మూడు సంవత్సరాలకు మినిమమ్ వేజెస్ పెంచడం జరుగుతున్నది. ఈ ప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోసం వెనుతీయడంలేదు. సహకార్మికులకు సహాయం చేస్తామని ప్రభుత్వం ఒప్పుకున్నది అందరికి తెలిసినదే. అది ఏ రకంగా జరిగింది యిక్కడ అందరికి తెలుసు. ఈ సభలోని శాసన సభ్యులతో కూడిన సంఘము అక్కడకు వెళ్లడం దానివీూద రిపోర్టు యిక్కడ పెట్టడం జరిగింది. దాని తరువాత అన్ని పార్టీలతో కలిసి మనం అందరమూ

రిజల్యూషన్ చేసి బెఫోర్‌కు పంపడం జరిగింది. ఈ పర్ సిక్ మిల్లు తెరవడానికి సహాయం చేయడానికి ముందుకు వచ్చినందుకు యూ ప్రభుత్వానికు, ఎన్. టి. రామారావు గారికీ ధన్యవాదములు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి హెచ్. జయరాంబాబు—:అధ్యక్షా, మనకు ఉన్న పరిశ్రమలు అందులో కొద్దివాటిలో అత్యంత ముఖ్యమైన 10 పరిశ్రమలు మూతపడ్డాయి. విద్యుత్ కరెంటు సప్లయి లేక చిన్న చిన్న పరిశ్రమలు మూతపడ్డాయి. గుంటూరుకు చెందిన భజరంగ్ జూట్ మిల్లు విషయంలో యూ శాసనసభలో అనేకసార్లు చెప్పడం జరిగింది దానికి సంబంధించిన కార్మికుల నివేశన స్థలాలు నా నియోజకవర్గంలో ఉన్నాయి. సెక్ 304 నిబంధన క్రింద, కాల్ ఎటెంషన్ క్రింద నోటీసులు ఇచ్చిన తరువాత యూ సమస్యమీద చర్చ యిపుడు వచ్చింది. నేను సెలవలు ఎచ్చినపుడు కూడా గుంటూరుకు వెళ్ళలేకపోతున్నాను. దానికి కారణం అక్కడ భజరంగ్ జూట్ మిల్లు కార్మికులు నన్ను ఆడుగుతారని భయపడడం జరుగుతోంది. వారు యూ మిల్లు విషయం ఎపుడు చర్చకు వస్తుందని, ఎపుడు మిల్లు తెరుస్తారని అడుగుతున్నారు. గతసారి శాసనసభలో ఇంద్రా రెడ్డిగారు కార్మిక మంత్రిగా ఉన్నపుడు భజరంగ్ జూట్ మిల్లు నాయకులను, జూట్ మిల్లు మేనేజిమెంటును పిలిపించి చర్చలు జరిపారు. కాని ఇంతవరకూ ప్రయత్నాలు సఫలీకృతం అయినట్లు నేను అనుకోవడంలేదు. ఈ మిల్లు 40 సంవత్సరాలనుండి పైబడి 3,000 మంది కార్మికులకు ఉపాధి కల్పిస్తున్నది. కాని కార్మికుల లోపంవల్ల కాకుండా ఎంప్లాయర్స్ లోపంవల్ల యూ మిల్లు నష్టాలకు గురి అవుతున్నది. మిడిసుంది జూట్‌కు యిబ్బంది లేదు. సిమెంటు బస్తాలకు జూట్ సంచులనే వాడాలనే ప్రభుత్వ నిబంధన వల్ల యూ సంచులకు మార్కెట్లు యిస్తుంది లేదు. అందు భజరంగ్ జూట్ మిల్లు మేనేజిమెంటువారు తడవతడవకు యూ మిల్లును మూసివేయడం జరుగుతున్నది. ఇపుడు బిఫోర్‌కు యూ కేసును రిఫర్ చేశారు. ఆ విధంగా బిఫోర్‌కు కేసు రిఫర్ అయిన తరువాత సిక్ ఇండస్ట్రీగా ప్రభుత్వం డిక్లేర్ చేసిన తరువాత కార్మికుడు రాయితీలు చాలా కోల్పోవాలి. చక్కని బోధంతో కార్మికులు పనిచేసే ప్రమాదం ఉంది. గతసారి మేనేజిమెంటు మీద ప్రాసిక్యూషన్ చర్యలు తీసుకోబోతున్నామని చెప్పారు. గత సంవత్సరంలో 10 నెలలపాటు మిల్లును మూసివేస్తున్నాడు. 1988 సంవత్సరం మే డే నాడు యూ మిల్లును లే ఆఫ్ చేయడం జరిగింది. రెండు కోత వేరుతో యూ మిల్లును లే ఆఫ్ చేసి క్లోజ్ చేసారు. బోనస్ కూడా పూర్తిగా ఇచ్చారు కాని మిల్లును తెరిపించడం జరగలేదు. డిసెంబరు 1 వ తారీఖున అక్కడి కార్మిక సంఘాలవారిని పిలిచి మీటింగ్ ఏర్పాటుచేసి చర్చించడం జరిగింది. దానికి ఆ మిల్లు ఫైనాన్సర్స్ అయిన బ్యాంకు వారు కూడా రావడం జరిగింది, వాళ్ళు కొన్ని కండిషన్స్ పెట్టడం జరిగింది. స్టేటునో మెయింటెయిన్ చేయాలనీ, మే 1 వ తారీఖునాటికి అంటే మిల్లు మూసిననాటికి కార్మికులుపై జీతాలకు పని చేస్తున్నారో ఆ జీతాలకే పని చేయాలని కొన్ని షరతులు

స్వల్పకాలిక చర్చ:
ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో ఆంధ్రా సిమెంటు కంపెనీ, చీరాలలో సహకార నూలుమిల్లు, గుంటూరులో భజరంగ్ జనపనారమిల్లు, డి.బి.ఆర్. మిల్లు మొదలైన కర్మాగారములను మూసి వేయుట గురించి.

విధించినా కార్మికులు వేరే బ్రతుకు దెరువు లేక గత్యంతరం లేని పరిస్థితులలో రాజీపడి దానిపై దాదాపు రెండు వేలమంది కార్మికులలో 1200 మంది సంతకాలు పెట్టి డి. సి. ఎల్. ద్వారా హైదరాబాదు లోని లేబర్ కమిషనర్‌కు పంపించడం జరిగింది. భవన్నీ జరిగాయి, సమస్యను తొందరగా పరిష్కరించవలసిన అవసరం కలిగింది. ఎందుకంటే అందులో పనిచేసే శివారెడ్డి ఐదుగురు కార్మికులు ఆకలి బాధకు తట్టుకోలేక చనిపోవడం జరిగింది. నాకు ఆ విషయం తెలిసి యం. ఆర్. ఓ., ఆర్. డి. ఓ., కలెక్టరుకు చెపితే ఆర్. డి. ఓ. కలెక్టరు అక్కడికి వెళ్లి అక్కడ ఫలానావారు చనిపోయారని స్టేట్‌మెంట్ వ్రాసుకోవడం జరిగింది తప్ప ఉపయోగం కలుగలేదు. వారికి ఎక్స్-గ్రేషియా కావాలని డిమాండ్ చేశారు, ఊరేగింపు జరిపి కలెక్టరు దగ్గరకు వెళ్లి అడిగారు, అయితే రాష్ట్ర ప్రభుత్వం దగ్గరనుంచి డబ్బు రావాలని కలెక్టరు ఇంతవరకు ఒక్క పైసా ఇవ్వలేదు. చనిపోయిన కార్మికుల కుటుంబాలకు 10వేల చొప్పున ఎక్స్-గ్రేషియా ఇవ్వవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. శివారెడ్డి అనే ఆయనకు ఒక కుంటి బాలిక ఉంటే ఆమెకు ఫిజికల్లీ హేండీకేప్‌డ్ కోఆపరేటివ్ సొసైటీ ద్వారా ఆర్థిక సహాయం చేస్తామని ఆర్. డి. ఓ. గారు అన్నారు కాని ఇంతవరకూ ఎలాంటి చొరవ తీసుకోలేదు. అంతేకాక అక్కడ మిల్లు మూసివేయడం వల్ల ఉపాధి కోల్పోయిన కార్మికులకు ప్రత్యామ్నాయంగా ఉపాధి కల్పన ఏమీచేయలేదు. ఈ విధంగా ప్రభుత్వం, ప్రభుత్వోద్యోగులు అశ్రద్ధ చేయడం విచారకరంగా ఉంది. ఎందుకంటే గత సంవత్సరం కొందరు కార్మికుల ప్రతినిధులను వెంటబెట్టుకొని నేను ముఖ్యమంత్రి గారిని కలవడం జరిగింది. ఆ సందర్భంలో భజ్‌రంగ్ జూట్ మిల్ గురించి చెప్పగానే దానిని కార్మికులకు ఇస్తున్నామని ముఖ్యమంత్రి గారు అన్నారు. ఇది కార్మికులకు ఇచ్చేందుకు చిన్న వస్తువుకాదు. అక్కడ మూడు వేల మంది కార్మికులు ఉన్నారు. వారికి మిల్ మెయింటెయిన్ చేయడానికి టెక్నికల్ నాలెడ్జ్ లేదు, అలాంటప్పుడు వారికి ఎలా అప్పజెపుతారో అర్థం కావడంలేదు. కార్మికులకు యాజమాన్యాన్ని అప్పజెపుతామనగానే వారు సంబరపడడం జరిగింది తప్ప ఫలితం మాత్రం శూన్యం. మిల్లును కార్మికులకు ఒప్పజెప్పాలంటే ముందు దానిని ప్రభుత్వం తీసుకొని ఆ తరువాత కార్మికులకు ఒప్పజెప్పాలి తప్ప తేలిగ్గా ఒప్పజెపుతున్నామంటే ప్రయోజనం శూన్యం. ప్రభుత్వంగా మీకు ఎన్నో అధికారాలు వున్నాయి, అలాంటప్పుడు ఒక వ్యక్తిని లొంగదీసుకొనడానికి ఇన్నాళ్లు పట్టిందంటే ఆశ్చర్యంగా ఉంది. అతను బొంబాయిలో ఉన్నాడనో, డిల్లీలో ఉన్నాడనో మాకు సమాధానాలు చెప్పడం కాకుండా ప్రభుత్వం అవసరమైతే కఠిన చర్యలు తీసుకొని, ప్రభుత్వం తనవెంట పడుతోంది, తనకు రక్షణ లేదనే భయం అతనిలో కల్పించాలి. కార్మికులు స్ట్రయికు చేస్తుంటే, తమకు అన్యాయం జరుగుతోందని చెప్పడానికి కలెక్టరు దగ్గరకు బయలుదేరితే ముందు ఆ మిల్లు చుట్టూ వందలాది మంది పోలీసులకు తుపాకులు ఇచ్చి నిలబెడతారు. ఇలా చేయడం ఎందుకు ? కార్మికులు మిల్లులోంచి ఏమైనా ఎత్తుకు పోతారనా లేక మిల్లును ఏమైనా ఆక్రమించుకొంటారనా? ప్రభుత్వం ఈ రకమైన పనులు

చేయడంవల్ల యాజమాన్యం లొంగిరావడంలేదు. మీ విధానాలు మార్చుకోండి. ఈవేళో రేపో ఆ మిల్లు ఓపెన్ అవుతుందనే కాదు నేను ఇక్కడ మాట్లాడేది, నేను ఇక్కడ మాట్లాడితే మా ఎం. ఎల్. ఏ గారు కూడా మాట్లాడారనే విషయం పేపర్లో చదివి వారి సమస్యల పరిష్కారానికి మేము కృషి చేస్తున్నామని అనుకొనడానికి పనికివస్తుంది తప్ప మిల్లు ఓపెన్ అవుతుందని నేను అనుకోవడంలేదు. నేను కోరేది ఏమిటంటే ఈలోగా మీరు కొన్ని చర్యలు తీసుకోవాలి. కార్మికులలో 50, 60 సంవత్సరాల వారు కూడా ఉన్నారు. కొందరు కార్మికులు సున్నపు పనివారుగానో, రిక్షా లాగేవారుగానో జీవనం వెళ్లబుచ్చుతున్నారు. కాని 60 సంవత్సరాలపైబడిన వయసుగలవారికి ఇబ్బందిగా వుంది కాబట్టి వాళ్లు కిళ్లి షాప్స్ పెట్టుకొనడానికిగాని, ఫ్రూట్ వెండర్స్‌గా జీవనం వెళ్లబుచ్చడానికిగాని జాతీయం చేయబడిన బ్యాంకులద్వారా ఋణ సదుపాయం కలుగ జేయండి. ముఖ్యమంత్రిగారు ఇక్కడ ఉన్నారు కాబట్టి ఈరోజు సాయంత్రమే గుంటూరు జిల్లా కలెక్టరుకు ఆదేశాలు ఇచ్చి జాతీయం చేయబడిన బ్యాంకులద్వారా ఋణాలు ఇప్పించి వారికి ప్రత్యామ్నాయంగా ఉపాధి కల్పించేటట్లు చూడాలని కోరుతున్నాను. అదేవిధంగా ఆ మిల్లును ప్రభుత్వం తీసుకొని జాయింట్ వెంచర్‌గా మార్చాలి. ఆ మిల్లుకు రు 3 కోట్ల లయబిలిటి ఉంది. యూనియన్ బ్యాంకువారు ఇచ్చింది, పి. ఎఫ్. ది బాకి, జూట్ కొనుగోలుచేసి తెచ్చిన చోట్ల వున్న బాకి, ఎలక్ట్రిసిటి బిల్లు, సేల్స్ టాక్స్ బకాయిలు అన్ని కలుపుకొని కొంత లయబిలిటి వుంది. సేల్స్ టాక్స్ ప్రభుత్వానికి చెల్లించవలసింది కాబట్టి సేల్స్‌టాక్స్‌ను ఇన్‌స్టాల్‌మెంటుపై కట్టేందుకు అవకాశం ఇవ్వవచ్చు. అలాగే ఎలక్ట్రిసిటి డ్యూస్ ఇన్‌స్టాల్‌మెంట్‌పై కట్టేందుకు అనుమతించవచ్చు. ఇలా కొన్ని రాయితీలు ఇవ్వండి. అదేవిధంగా పవర్‌కట్‌నుంచి బజ్‌రంగ్ జూట్ మిల్‌కు ఎగ్జెంప్షన్ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. ఎందుకంటే ఇది మూడు వేల మంది కార్మికులకు సంబంధించిన సమస్య, వారిపై ఆధారపడిన వారిని కూడా కలుపుకొంటే మొత్తం 10 వేల మందికి సంబంధించిన సమస్య ఇది కాబట్టి దీని విషయంలో కఠినంగా నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను. బజ్‌రంగ్ జూట్ మిల్ నా నియోజకవర్గంలో ఉంది కాబట్టి దానిగురించి నా ఆవేదనను వ్యక్తం చేయడానికి అవకాశం ఇచ్చినందుకు మీకు కృతజ్ఞతలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

**శ్రీ జి. మల్లేష్** :—అధ్యక్షా, మన రాష్ట్రంలో అనేక పరిశ్రమలు మూత పడుతున్న విషయం ఈ సభకు కొత్త ఏమీకాదు, పాత విషయమే. అయితే అక్రమ సంపాదనకు అలవాటుపడ్డ పెట్టుబడిదారులు చేసేటటువంటి కుట్రలలో ఒక భాగమే పరిశ్రమలు మూత పెట్టడం అన్న విషయాన్ని ఇక్కడ అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. మన ముఖ్యమంత్రి గారు చాలా చిన్నచిన్న విషయాలకు స్పందించి ఏదో ఒక చర్యతీసుకోవాలన్న ఆవేదనను అనేక రూపాలలో వ్యక్తంచేస్తున్న విషయంకూడా మనందరికి తెలుసు. ఈవేళ రాష్ట్రంలో ఇన్ని పరిశ్రమలు మూతపడి ఇంత మంది నిరుద్యోగులై అష్ట

స్వల్పకాలిక చర్చ.
ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో ఆంధ్రా సిమెంటు కంపెనీ, బోరాలలో సహకార నూలుమిల్లు, గుంటూరులో భజరంగ్ జనపనారమిల్లు, డి.బి.ఆర్. మిల్లు మొదలైన కర్మాగారములను మూసి వేయుట గురించి.

కష్టాలు పడుతోంటే వారి హృదయం స్పందించవలసిన అవసరం ఉంది. వారు చాలా రకాల రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతలు, దేశబాధ్యతలలో నిమగ్నమై కార్మిక వర్గానికి సంబంధించిన సమస్యలను నిర్లక్ష్యంచేస్తున్నారేమో నన్న ఆవేదన కలిగే పరిస్థితి ఉంది. పదేపదే ఈ విషయాలు శాసన సభలో చర్చించినా ఫలితం మాత్రం శూన్యంగానే ఉంది. ఈవేళ సర్‌పిల్క్ ఫ్యాక్టరీగాని, డి.బి.ఆర్. మిల్స్‌గాని, బజ్‌రంగ్ జూట్ మిల్స్‌గాని, ఆఖరికి ముఖ్యమంత్రిగారు ప్రాతినిధ్యం వహించే హిందూపూర్‌లో ఉండే రెండు పరిశ్రమలు లాకౌట్ అయి 90 రోజులు అవుతున్నా, మరో పది రోజులలో శతదినోత్సవం జరుపుకోబోతున్నా కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్న భావం ప్రభుత్వానికిగాని, లేబర్ డిపార్ట్‌మెంట్‌కుగాని ఏ మాత్రం వున్నట్లు కనిపించడంలేదు. ఈరకంగా ముఖ్యమంత్రి గారి నియోజకవర్గంలో వున్న పరిశ్రమలు మొదలుకొని అనేక పరిశ్రమలు మూతపడి కార్మికవర్గం అనేక బాధలకు గురవుతోంటే అసలు రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా లేదా అనే అనుమానం కలిగేపరిస్థితి దాపురించింది, ఈనాడు ఇక్కడ ముఖ్యమంత్రిగారు కూర్చుని అన్ని సంగతులు వింటున్నారని సంతోషంగా ఉంది, కాని దానికి పరిష్కార మార్గాలు ఆలోచించవలసిన అవసరం ఉంది. ఈ సందర్భంలో రెండు, మూడు విషయాలు సభ దృష్టికి తేదలచుకొన్నాను. ఈవేళ పెట్టుబడిదారులు ప్రభుత్వంద్వారా బ్యాంకులద్వారా రుణాలు తీసుకొని, ప్రభుత్వం ఇచ్చిన రాయితీలను ఉపయోగించుకొని, ప్రజలను, ప్రభుత్వాన్ని మోసంచేస్తూ తప్పుడు బేలన్స్ షీట్స్, తప్పుడు లెక్కలు చూపించి పరిశ్రమలను మూతవేసే సంఘటనలు మాకు ఇచ్చిన నివేదికలవల్ల సుస్పష్టంగా అర్థమవుతోంది. పరిశ్రమలను మూసివేస్తే, పరిశ్రమను ప్రారంభించడానికి సహాయంచేసిన ప్రభుత్వం, బ్యాంకులకు నష్టం జరుగుతుంది తప్ప వ్యక్తిగతంగా తమకేమీ నష్టం జరగదన్న భావం పెట్టుబడిదారి వర్గానికి చెందిన యాజమాన్యంవారిలో వుండడంవల్ల అనేక పరిశ్రమలను మూతవేయడం జరిగింది. ఈ బజ్‌రంగ్ జూట్ మిల్స్ యజమాని కిరాతకుడు డిల్లీలో దానికి సంబంధించిన దానిని పెట్టాలనే ఉద్దేశంతో ఈ పరిశ్రమలను ఖాయిలా వేయడం జరుగుతున్నది. అదేవిదంగా సర్‌పిల్క్ పరిస్థితి ఉంది. ఈనాడు వారే ప్రభుత్వరంగ సంస్థలో ఆ కార్మికులను అబ్జార్బ్ చేసే అవకాశం ఉంది. సింగరేణి కాలరీస్‌లో వేలాది మందిని రిక్రూట్ చేసుకొంటున్నారు. ముఖ్యమంత్రి గారు మనమువిప్పి సింగరేణి మేనేజిమెంట్‌వారిని పిలిపించి అందులో కొద్ది మందిని రిక్రూట్ చేసుకొమ్మంటే అది జరిగే పనే. వారు అలా చెపితే ఈ సమస్యకు పరిష్కారమార్గం లభిస్తుంది. ఈ పెట్టుబడిదారి వ్యవస్థలో దోపిడిదారులు. కార్మికుల రక్తం త్రాగే నీచులు చేసే కుట్రలలో ప్రభుత్వం భాగస్వామి కావద్దని ఈ సందర్భంగా చెపుతున్నాను. పెట్టుబడిదారులకు అనుకూలంగా ప్రభుత్వంపోవడం సరైంది కాదు. కార్మిక ఉద్యమాలు తీవ్రతరమవుతాయి ఆలాంటి పరిస్థితి రాకముందే ముఖ్యమంత్రిగారి హృదయం స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతూ [illegible]

ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో ఆంధ్రా సిమెంటు కంపెనీ, చీరాలలో సహకార నూలుమిల్లు, గుంటూరులో భజరంగ్ జనపనారమిల్లు, డీబీఆర్ మిల్లు మొదలైన కర్మాగారములను మూసి వేయడం గురించి.

డా. ఎన్. చంద్రమౌళి:—అధ్యక్షా, మన రాష్ట్రంలో పది పరిశ్రమలు మూయిలా సా. 6—00
వడ్డాయని తెలుసుకుంటే చాలా హృదయవిదారకంగా ఉంటుంది. నాకు సంబంధించినంత వరకు మా చీరాల ఏరియాలో ఉన్న చీరాల కో ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్లు గురించి చెప్పదలచుకున్నాను. ఇంకా ఇతర కో ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్లులు ఉన్నాయి. అవి లాభదాయకంగా ఉన్నాయి. చీరాల మిల్లు మాత్రం నష్టంగా ఉన్నదని అంటే కొన్ని కారణాలు తెలుసుకోవాలి, నిరూపణ చేసుకోవాలి. ఇది దాదాపు 30 సంవత్సరాల క్రితం ఏర్పాటు అయింది. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అమృత హస్తాలతో శంకుస్థాపన చేయడం జరిగింది. 25 వేల టన్నుల కెపాసిటీతో ఏర్పాటు చేసినది, 4 కోట్ల మూలధనంతో ఏర్పాటు చేసినది, ఇప్పటివరకు దీనికి కారణం ఎవరు అని చూస్తే – అప్పుడు ఎప్పుడో పాత మెషినరీని ఏర్పాటు చేయడం జరిగింది. దానికి గాను అప్పుడు మోడరనైజేషన్ జరిగి లేదు. 60 శాతం యుటిలైజేషన్ అవుతున్నది. అందుకు గాను దీనిని మోడరనైజేషన్ చేయవలసిన అవసరం ఉంది. స్పిన్‌ఫెడ్ ప్రాజెక్టు రిపోర్టును తయారు చేయాలని చెప్పినప్పుడు ప్రాజెక్టు రిపోర్టును ఐ ఎఫ్ సి వారు ఒప్పుకోకపోవడం జరిగింది. మోడరనైజేషన్‌కు 2 కోట్ల 30 లక్షల రూపాయలు కావాలి. దానికిగాను ప్రాజెక్టు రిపోర్టును మళ్ళీ శ్రీరామ్ కన్‌సల్టేషన్ ద్వారాగాని, చేయాల్సిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఇటువంటి కన్‌సల్టేషన్ వారిచేత చేయించినప్పుడు ఫీజు ముందుగానే చెల్లించవలసి ఉంటుంది. రు. 30 వేలు ఫీజు క్రింద చెల్లించవలసిన అవసరం ఉంటుంది. కాబట్టి, స్పిన్‌ఫెడ్ 50 పర్సెంట్ బేర్ చేసుకుంటే, ఎడ్వాన్సుగా పంపించి ఆ విధంగా ప్రాజెక్టు రిపోర్టును తెప్పించి, ఆ రిపోర్టును ఐఎఫ్‌సి చేత అంగీకరింపచేసి, మోడరనైజేషన్ చేసుకునే విధంగా చేస్తే 85 నుంచి 90 పర్సెంట్ చేయడానికి అవకాశం ఉంటుంది. ఎచీవ్‌మెంటు చేసుకోవడానికి వీలుంటుంది. ప్రేక్ ఈవెన్ తప్పనిసరిగా వస్తుంది. రెండోవది–అక్కడ 4 యూనియన్స్ ఉన్నాయి. వారు ఒకరి మీద ఒకరు అభియోగాలు చేసుకుంటూ ఉన్నారు. అందువల్ల ఆ నాలుగు యూనియన్లను ఏదో ఒక యూనియన్‌గా ఏకం చేసి ఆ యూనియన్ చేత కార్మికుల డిమాండ్లను ఏర్పాటు చేసుకుని పంచ్రదింపులు జరుపవలసి ఉంటుందని మనవి చేస్తున్నాను. అట్లాగే, అక్కడ కాటన్ పాలసీ– కాటన్ కొనే పద్ధతి ఇదివరకు ఉండేది. సెంట్రలైజుడు కాటన్ పర్చేజి కమిటీ ఫెడరేషన్‌లో ఉండేది. దానిలో అనేక అవకతవకలు జరుగుతూ ఉన్నవి. మనకు తెలుసు. ఇప్పుడు నేను కోరేది ఏమిటంటే, ఒక కమిటీని ఏర్పాటు చేసి అందులో యూనియన్ లీడర్స్‌ను ఏర్పాటు చేయడం అవసరం అని మనవి చేస్తున్నాను. ఇప్పుడు కాటన్‌పాలసీ–సిసిఐ విధానం చూస్తే వారిది తప్పుడు విధానంగా ఉన్నది. ఏ విధంగా కూడా మిల్లులకు సహాయం చేసే విధంగా లేదు. ఎందువల్లనంటే–కండెలు బజారు రేటుకంటే తక్కువ రేటుకు రైతుల దగ్గర నుండి కొంటున్నారు, అంటే 200 రూపాయలు ఎక్కువగా తీసుకుంటున్నారు. అందువల్ల ఆ పరిస్థితిని మార్చాల్సిన అవసరం ఉంది. మొదట దీనిలో 1,200 మంది కార్మికులు

స్వల్పకాలిక చర్చ:
ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో ఆంధ్రా సిమెంటు కంపెనీ, చీరాలలో సహకార నూలుమిల్లు, గుంటూరులో భజరంగ్ జనపనారమిల్లు, డి.బి.ఆర్. మిల్లు మొదలైన కర్మాగారములను మూసి వేయుట గురించి.

ఉండేవారు. ప్రస్తుతం 800 మంది మాత్రమే ఉన్నారు. కొంత మంది వెళ్ళిపోయారు. వారికి చేతినిండా పని లేకుండా ఉన్నది. వారికి పని కల్పించాలంటే, కాటన్ బయట కొని జిన్నింగ్ చేయడానికి యూనిట్స్ ఉన్నాయి. వాటిని మళ్ళీ రివైజ్ చేసుకుని జిన్ చేస్తే మనకు యీ కాటన్ కూడా తక్కువ ధరకు గిట్టుతుంది. ఆ విధంగా కాకుండా, ఇప్పుడు ఏమి జరుగుతుందంటే, ఎప్పుడో అవకాశం వచ్చినప్పుడు 1988లో డా. వెంకటేశ్వరరావుగారు చొరవతో దీనికి 40 లక్షలు ఇచ్చారు. అంత మాత్రంచేత సరిపోదు. ఆ డబ్బుతో కాటన్ బజారులో కొనుక్కోవడం జరగాలి. కాటన్ అనేక రకాలుగా రావడం జరుగుతున్నది. అందువల్ల అక్కడ జిన్ చేసుకునే అవకాశం ఉన్నది. దాని వయబిలిటీ రిపోర్టు తెప్పించుకుని, మాడ్రనైజేషన్ చేసి రు. 2 కోట్ల 30 లక్షలు తక్కువకాకుండా కనుక ప్రభుత్వం వారు – ముఖ్యమంత్రిగారు ఇస్తే వారు ఏ ఉద్దేశ్యంతో ఏర్పాటు చేశారో ఆ ఉద్దేశ్యం సఫలీకృతం అవుతుందని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా అక్కడ చేనేత పనివారు ఎక్కువగా ఉన్నారు. రకరకాల చేనేత బట్టలు అక్కడ ఉత్పత్తి అయ్యాయి. నూలు కూడా ఉపయోగపడే విధంగా ఉన్నది. కాబట్టి నూలును తయారు చేయవలసిందిగా మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి (నెల్లూరు) :– అధ్యక్షా, ఈ రోజు ఆంధ్రప్రదేశ్‌లో అనేక పరిశ్రమలు మూత పడ్డాయి. తద్వారా అనేక వేలాది మంది కార్మికులు ఉద్యోగాలు పోగొట్టుకున్నారు. అటువంటి పరిస్థితుల్లో ఈ రోజు సభా సమక్షంలో వెలుగులోకి 10 అంశాలు మాత్రమే ఇక్కడ వచ్చాయి. ఆంధ్రా సిమెంటు మొదలుకొని కృష్ణా సిమెంట్సు, చీరాల నూలు మిల్లు, డిబిఆర్, సర్‌సిల్క్ లాంటివి చూసినప్పుడు, మీరు ఇచ్చిన లెక్కల ప్రకారం ఈ రోజు 10 వేల పైగా కార్మికులు నిరుద్యోగులు అవుతున్నారు. వారిపై ఆధారపడిన దాదాపు లక్ష మంది జనాభాకు తినడానికి తిండిలేని పరిస్థితులు ఉన్నాయి. ఇంకా వెలుగులోకి రాని అనేక చిన్న చిన్న పరిశ్రమలు ఉన్నాయి. ఇండస్ట్రియల్, పరిశ్రమల వాతావరణం సరిగా లేని పరిస్థితిలో మనం ఉన్నాం. ఇటువంటి పరిస్థితుల్లో ఈ పరిశ్రమలను చక్కదిద్దు కొనవలసిన అవసరం ఉన్నది. ఈ రోజు ముఖ్యంగా మనం ఒకటి ఆలోచించాలి. పరిశ్రమల్లో కార్మికులను భాగస్వాములుగా చేయాలనే నినాదంతో మనం ముందుకు పోతుంటే ఉన్న పరిశ్రమలు మూతపడి, కార్మికులు ఈరోజు నిరుద్యోగులుగా తయారయ్యారు. 34 లక్షల మంది పైగా నిరుద్యోగులు ఈరోజు ఆంధ్ర రాష్ట్రంలో ఉంటే ఈ విధంగా ఉన్న పరిశ్రమలను చక్కదిద్దుకోవాల్సిన పరిస్థితి ఉంది. కరెంటు ఒకవైపున, ఆర్థికంగా ఇంకోవైపున పరిశ్రమలు ఇబ్బంది పడుతున్నాయి. పారిశ్రామికవేత్తలు తమ స్వంత డబ్బును పూర్తిగా వెచ్చించి ఈ కార్యక్రమాలను నిర్వర్తించడం లేదు. బ్యాంకులద్వారానో ప్రభుత్వం ద్వారానో సబ్సిడీలు తీసుకుని, లక్షలాది, కోట్లాది రూపాయలు సౌకర్యాన్ని వినియోగించుకుని కార్మికులయొక్క క్షేమాన్ని చూడకపోవడంతో అనేక సంస్థలు ఈనాడు

**స్వల్పకాలిక చర్చ:**
**ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడలో ఆంధ్రా నిమెంటు కంపెనీ, చీరాలలో సహకార నూలుమిల్లు, గుంటూరులో భజరంగ్ జనపనారమిల్లు, డి.బి.ఆర్ మిల్లు మొదలైన కర్మాగారములను మూసి వేయుట గురించి.**

మూతపడుతున్నాయి. వీటన్నిటి గురించి అనేకమంది చెప్పారు. ఇంకా విదేశాల నుంచి పెట్టుబడిదారులను తీసుకొచ్చి పరిశ్రమలను పురోభివృద్ధి చెందేలా చూడాలి. మనది వ్యవసాయక దేశం. అనేక మందికి పని కల్పించలేని పరిస్థితుల్లో ఉండి, అంధుపల్లి నిరుద్యోగులు అధికమవుతున్నారు. ఈ ఇండస్ట్రియల్ వాతావరణాన్ని సరిచేసిన పద్ధతిలో తీసుకురావాలి. ఒకవైపున కరెంటు లేదు; ఆర్థికంగా కూడా ఇబ్బంది పడుతున్నారు. ఈ రోజు డి బి ఆర్, సర్‌సిల్క్ వీటిని గురించి హౌసులో ఎంతో తీవ్రంగా చర్చించినప్పుడే వాటికి పరిష్కార మార్గం ఏర్పడుతుంది. ఆత్మహత్యలకు పూనుకుంటున్నారని చెప్పినప్పుడు ముఖ్యమంత్రిగారు దయతో అంగీకరించి వెంటనే ఏర్పాటు చేస్తానని, నేను ముందుకు వస్తాను, పెట్టుబడి ఇస్తానని చెప్పారు. హామీలు హామీలుగానే ఉన్నాయి. ప్రాక్టికల్‌గా మాత్రం ఈ రోజు వరకు పరిష్కారం కాలేదు. వీటన్నిటి గురించి సభ్యులు ఆందోళన చెందుతున్నారు. ఒక సమగ్రమైన రిపోర్టును తయారు చేసి ఎన్నిరోజుల్లో ఈ మూతపడిన పరిశ్రమలను, పదింటిని ఎప్పటిలోగా తెరుస్తారో ఒక ఖచ్చితమైన డేట్‌ను ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను. చిత్తశుద్ధితో ప్రభుత్వం చేసినట్లయితే చప్పనిసరిగా రివైవ్ అవుతుంది. శ్రీ నాయని నర్సింహారెడ్డిగారు చెప్పారు – వర్కర్స్‌లో కూడా లోపం ఉండవచ్చు. వర్కర్స్‌వల్ల కూడా చెడ్డ పేరు వుంది. అటువంటిది కూడ ఎక్కడైనా ఉంటే న్యాయం చేసి కార్మిక న్యాయకులను పిలిచి ఆ విధంగా పరి అయిన వాతావరణాన్ని సృష్టిస్తే తప్ప మనం శుష్క వాగ్దానాలు కేవలం చేసినందువల్ల ఈ పది వేల మందికి మేలు జరగదు. కరెంటు కోత ఆర్థిక ఇబ్బందుల వల్ల ఇంకా అనేక ఫ్యాక్టరీలు మూతపడేదానికి దరిదాపుల్లో ఉన్నాయి. మనకు కార్మిక శాఖ ఉంది. ఇన్ని ఫ్యాక్టరీలు మూతలు పడి కార్మికులు ఇబ్బంది పడుతూ ఉంటే కార్మిక శాఖ సరి అయిన పరిస్థితిలో సరిఅయిన పైమ్‌లో కార్మికులకు న్యాయం చేయడం లేదు. వారి డివిడెంట్స్‌ని సరి అయిన పైమ్‌లో సరిదిద్దినట్లయితే ఇంతమందికి ఈ విధంగా ఇబ్బంది కలిగేది కాదు. వారు వారి లెక్కలలో తప్పుడు లెక్కలు చూపించి మేనేజిమెంటు వారికి ఉన్న లాభాలు అంతా హరిస్తూ పోయి వర్కర్సుని అనాథలుగా చేస్తున్నారు. వారు పారిశ్రామిక వేత్తలకు తోడ్పడుతున్నారుఅన్న అనుమానాలు ఉన్నాయి. అందువల్ల కార్మికులకు కోర్టులకు పోవాలంటే సాధ్యం కాదు. అది వారికి చాల కష్టము కాబట్టి కార్మిక శాఖ కూడ ప్రజాస్వేచ అనే భావంతో కార్మికుల ఉద్ధరణ కొరకు ఉన్నాము అని అధికారులు భావిస్తే తప్ప లాభం లేదు. వారు యాజమాన్యంతో లాలూచి పడ్డందువల్లనే అనేక కేసులు ఈ రోజు లేబర్ కోర్టులో పెండింగులో ఉంటున్నాయి. వారు కోర్టుల చుట్టూ తిరగలేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు ఉన్నాయి. అందువల్ల వీరిలో కూడ మార్పు రావాలి. తరువాత వీటిని ఎప్పటిలోగా అంటే ఒక రెండు నెలలలోగా ఒక డెడ్‌లైను పెట్టుకుని తెరిపించాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. కోట్ల కొలది రూపాయలు లాభాలు రావలసిన నూలు మిల్లులు కూడ నష్టాలలో ఉంటున్నాయి. నెల్లూరులోని జరీ ఫ్యాక్టరీ కూడ వర్కర్సుని వీధిలో

స్వల్పకాలిక చర్చ:
ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో తుత్తా సిమెంటు కంపెనీ, చీరాలలో సహకార నూలుమిల్లు, గుంటూరులో ధీరూభాగ్ జనవనారమిల్లు, డి.బి.ఈర్. మీద్ మొదల్నాన కర్మాగారములను మూసి వేయుట గురించి.

పడవేసింది. వారు సిలోన్ నుంచి వచ్చి ఇక్కడ పని చేస్తున్నటువంటివారు. వారికి జీవనోపాధి కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని మనవి చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. రామకృష్ణారావు :— అధ్యక్షా, మొన్న ఈ మధ్య పార్లమెంటులో చర్చ జరిగింది. మన ఆంధ్రప్రదేశ్‌లో 24 వేల దాకా వీటితో ఎక్కువ భాగము చిన్న పరిశ్రమలు మూత పడి ఉన్నాయని చెప్పారు. మనం పెద్ద పరిశ్రమలను గురించి ఆలోచిస్తున్నాము గాని చిన్న పరిశ్రమలను గురించి కూడ ఆలోచించవలసిన అవసరం ఉంది. ప్రధానంగా రామెటీరియల్ దొరకక పోటికి తట్టుకోలేక అవి మూత పడుతున్నాయని స్పష్టంగా తెలుస్తోంది. ఒక బొటా కంపెనీ ప్రక్కన ఒక లిడ్‌కాప్ కంపెనీ ఉంటే వీరికి ధరలు రావడం లేదు. ఇది చాలా ముఖ్యమైన సమస్య. మన ముఖ్యమంత్రిగారు చాలా సార్లు చెప్పారు. పెద్ద పరిశ్రమలగురించి కార్మికులు కనుక తీసుకునేట్లయితే వారికి ఏ సహాయము అయినా సరే చేయడానికి సిద్ధముగా ఉన్నాను అని. అనేకసార్లు ఎసెంబ్లీలోను బయటు ప్రకటించారు. ఇప్పుడు ఈ వీ. పి. కాట్రయిడ్స్ అక్కడ ఉన్నటువంటి కార్మికులకు ఇవ్వడానికి ఎందుకు అశ్రద్ధ జరుగుతున్నది? ముఖ్యమంత్రిగారు చెప్పినది ఆచరణలో పెట్టవలసిన అవసరం ఉంది. అట్లాగే అనేక పరిశ్రమలు పొల్యూషన్ కంట్రోలు ఎక్విప్‌మెంటు కొరకు ఎ.పి. ఐ. డి. సి. నుంచి సహాయం వస్తే మేము మరల శ్రద్ధపడవిడికి సిద్ధముగా ఉన్నాము అంటే కొత్తేరు పేపరు మిల్లు యాజమాన్యం ప్రకటిస్తే దానికి సహాయం చేయలేదు. అట్లాగే ఖమ్మం జిల్లాల్లో నాయకుల గూడెంలో తెలంగాణా పేపరుమిల్లు రాసి సిమెంటు వారు తీసుకున్నారు. 25 లక్షల రూపాయలు ఏ. పి. ఐ. డి. సి. మంచి పెట్టుబడి పెట్టమనివారు తెడుగుతున్నారు. అటువంటి సహాయాలు చేయడానికి మీరు ముందుకు రాకపోతే వాటిని నడపడానికి మీరు తీసుకుంటున్నటువంటి చర్య ఏమిటి? లేబరు స్ట్రయికు చేస్తే వారి మీదయస్మా, వాసా చట్టాలను ఉపయోగిస్తారు. ఖ్లోగల్ స్ట్రయికు చేస్తున్నారని కార్మికులను అంటారు. మరి ఇల్లిగల్‌గా ఫ్యాక్టరీలను క్లోజ్ చేసినప్పుడు వారి మీద ఎందుకు చర్యలు తీసుకోరు? కార్మిక వర్గానికి ఎందుకు న్యాయం చేయరు? ఇంతవరకు అటువంటి కుబేరుల మీద మీరు తీసుకున్న చర్య ఏమిటి? ఇప్పుడు మీరు ఇచ్చినదాంట్లోనే ఈ. ఐ. పి. లిమిటెడ్‌లో 187 మంది శర్మద్వుకి 129 వాలంటరీ రిటైర్‌మెంటు తీసుకున్నారు అవి ఎక్కడ్నుంచి సెటిల్ చేసుకున్నారని ఉంది. వాస్తవంగా మీరు కూడ పారు మనస్ఫూర్తిగా ఇంతమంది వాలంటరీ రిటైర్‌మెంటు తీసుకున్నారు అని అంగీకరించితే వారికి దిక్కు ఏమిటి? బలవంతంగా నిర్బంధంగా వారి చద్దర రిటైర్‌మెంటు కోసం ప్రాయించుకున్నాడని స్పష్టంగా తెలుస్తోంది. అటు వంటి యాజమాన్యంమీద ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి? పరిశ్రమల యాజమాన్యం తెలిపారు. వారి పెట్టుబడి వారు చాలా తక్కువ పిరియడ్‌లోనే తీసేసుకుని ఇక ఈ మిల్లులు మూతపడినా పరవాలేదు అన్నే పద్ధతిలో ఉంటున్నారు. ఈనాడు కాయలసీమ నూలు మిల్లు మూత పడేందుకు సిద్ధముగా ఉంది. ఇంతవరకు

ఆంధ్రప్రదేశ్‌లో ఈ విజయవాడలో ఉద్యోగ నియామకం కోసమని, బోర్డులలో జిల్లాలోని నిరుద్యోగులను, గుంటూరులో వీఆర్‌ఓ జనరల్ సెలక్షన్లు, డి.పి.ఆర్.ఓ. వీళ్ళు మొదలైనవి కార్యాలయములను మీరు వేయండి గురించి.

అనేకమంది సోదరులు చెప్పారు. నేను మళ్ళీ రిపీటు చేయను. ఏ.పి. కార్పొరేషన్ల విషయంలో ముఖ్యమంత్రిగారి పాలసీ ఏమిటి ప్రభుత్వం పాలసీ ఏమిటి ముఖ్యమంత్రిగారు స్పష్టం చేయాలి. కొద్దిపాటి పెట్టుబడి పెడితే మేము పడుపో తాము అని వస్తున్న పరిశ్రమల విషయంలో మీ పాలసీ ఏమిటి? కార్మికుల వైపున మేము ఉంటాము అని చెప్పిన ప్రభుత్వం వారి పట్ల నిష్పక్షపాతంగా ఉంటూ అక్రమాలకాల్ని ప్రకటించే వారిమీద చర్యలు తీసుకోవాలి. వారిపాద చర్యలు తీసుకొని వారి శ్రమలను తొలగించాలని మనవి చేస్తున్నాను. ఆ పరిశ్రమలను అక్రమాలకోటే చేస్తున్నా. 6-20 వాటిని తొలగించడానికి ఈ ప్రభుత్వం తీసుకున్నటువంటి చర్యలేమిటి? వీటిపాద ప్రభుత్వం యొక్క వైఖరి ఏమిటనేదిముఖ్యమంత్రిగారు స్పష్టంగా చెప్పాలని మనవిచేస్తూ నెలవు తీసుకొంటున్నాను.

శ్రీ వై. టి. రామారావు :— అధ్యక్షా, గౌరవనీయులు వివిధ పక్షాల ప్రతినిధులు, విజ్ఞులు, రాజకీయ ప్రముఖులు శ్రీ వెంకటపతిగారు, మహమ్మద్ జానీగారు, నర్రసంపూర్ణారెడ్డిగారు, మల్లేశంగారు, కోటేశ్వరరావుగారు, సజ్జా చంద్రప్పగారు, శ్రీకాంతులు గారు, నారాయణరావు గారు, జయరాంబాబుగారు, సుబ్బారెడ్డి గారు, రామకృష్ణారావుగారు— ఇత్యాదులందరూ వారివారియొక్క అమూల్యమైన అభిప్రాయాలు తెలియజేయడం జరిగింది. ఈనాడు సిక్ ఇండస్ట్రీస్ పట్ల వారికున్నటువంటి ఆవేశం కాని వారికున్నటువంటి బాధను కాని వ్యక్తం చేయడం జరిగింది. వారందరికీ నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ప్రభుత్వపరంగా మీరు చెప్పింది కాదనడం నా ఉద్దేశం కాదు. కాదని అన్నమ కూడా. మీరు చెప్పిన వాటిలో మంచి తీసుకోవడమే నా ధర్మం తప్ప మరొకటి కాదని వేను సవినయంగా మనవిచేస్తున్నాను. ఇప్పుడు చెప్పినవారిలో కొంతమంది ఎంతో సహేతరణంగా చెప్పారు. మనకు స్వాతంత్ర్యం వచ్చింది. కాని కాలధోషం పట్టినటువంటి చట్టాలు మాత్రం మారుకోలేక పోతున్నాయన్నది ఈనాడు మన దేశం ఉన్నటువంటి తీరే దానికి నిదర్శనమని మనవి చేస్తున్నాను. ఈనాడు మనం ప్రజాస్వామ్యం లోని చెప్పుకొంటున్నాము. కార్మికుల మేడేలు జరుపుకొంటున్నాము. కార్మికులపట్ల మనకున్నటువంటి బాధను వ్యక్తం చేస్తున్నాము, అన్నీ చేస్తున్నాము కాని ఆ చట్టాలకు మాత్రం మార్పు చేసుకోలేదన్నది ఈనాడు మీరు చెప్పిన అభిప్రాయాలవల్ల తెలిందని మనవిచేస్తున్నాను. ఎంతోమంది — పెట్టుబడిదారులు అనండి, పెద్దలు అనండి, ప్రభుత్వంలో పరపతి కలిగినవారు కాని బడా బడా బాబులు కాని ఇతర రాష్ట్రాలనుంచి వచ్చినవారు కాని మన రాష్ట్రంలో తలెత్తినవారు కాని — వీరందరూ ఏవిధంగా పరిశ్రమలను తప్పుతోవ పట్టించారో వారికి నేను వినయంగా మనవి చేస్తున్నాను. ఈనాడు సర్‌ప్లస్‌ల గురించి, కార్మికుల గురించి, బకాయిల గురించి, బోగస్ క్లెయిమ్‌ల గురించి చెప్పారు. అవన్నీ మా ప్రభుత్వ హయాంలో ప్రారంభించినవి కావు. అంతకు ప్రభుత్వం తీసుకున్నటువంటి ఈ విధానాలు వలన ఈనాడు తలెత్తుతున్నాయి; కష్టనష్టాలు బాధ పడుతున్నారు.

స్వల్పకాలిక చర్చ:
ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో ఆంధ్రా, నిమ్మెంటు కంపెనీ, చీరాలలో సహకార నూలుమిల్లు, గుంటూరులో భూరంగ్ జనపనారమిల్లు, డి.బి.ఆర్. మిల్లు మొదలైన కర్మాగారములను మూసి వేయుట గురించి.

శ్రమ జీవులు ఇబ్బందులు పడుతున్నారని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. అప్పుడు ప్రభుత్వంలో ఎవరికైతే పరపతి ఉందో, మనం ఎవరినైతే వైట్‌స్కాలర్స్ అని అంటున్నామో, ఎవరైతే బడా బాబులు అని, పెద్ద పెద్దవారు అని అంటున్నామో, ఎవరైతే ఆ రకంగా పేరుతెచ్చుకొని పరిశ్రమల సొమ్ము స్వాహా చేసారో వారికి మాత్రమే పూర్తిగా ప్రవేశం కల్పించబడింది. కనుక ఆ చట్టాలను ఈనాటి వరకు ఆరాధిస్తున్నాను. కేవలం కార్మికుల యొక్క సంక్షేమం అని చెప్పుకుంటూ ఈనాడు చూడలేకపోతున్నామంటే మనం ధైర్యంతో ఉన్నటువంటి స్థితిని, యదార్థాన్ని ఎదుర్కొనలేకపోవడమని మనవిచేస్తున్నాను. మీరు ఎందుకు ఎదుర్కొనలేకపోతున్నారని ఎవరైనా గౌరవసభ్యులు అడుగవచ్చు. ఈనాడు పరిశ్రమలు— మిడియం అండ్ లార్జ్ ఇండస్ట్రీస్ అన్నీ కంకరెంటు లిస్టులో ఉన్నాయి, రాష్ట్రప్రభుత్వం యొక్క బాధ్యత కాదు. ఈనాడు ప్రతి చిన్న విషయానికి గవర్నమెంటు ఆఫ్ ఇండియా వారియొక్క అనుమతికోసం ప్రాకులాడడమే అవుతున్నది. ఈనాడు ఏ దురంతకం చేసినప్పటికి గట్టిగా ఒక చట్టం అమలుచేసి ఈనాడున్నటువంటి దుస్కృత్యాన్ని నివారించలేనటువంటి అసమర్థత రాష్ట్ర ప్రభుత్వాలుగా తయారుచేసింది గవర్నమెంటు ఆఫ్ ఇండియావారేనని మనవిచేస్తున్నాను. వివరాలన్నీ గౌరవసభ్యులు ఇచ్చారు, నేను కాదనడం లేదు. మీరు అన్నది కాదనడం నా ఉద్దేశం కాదు. కనుక ఈనాడున్నటువంటి పరిస్థితులు గుర్తించాలని విజ్ఞులందరికి నేను సవినయంగా మనవిచేస్తున్నాను. ఈనాడు పొల్యూజన్ సంగతి అందరూ చెప్పారు. ఏవిధమైన ఆదుర్దాతో ప్రభుత్వం ఇంతవరకు ఎదురు చూసిందో మీకందరికీ తెలుసు. ఆ పొల్యూజన్ యాక్టు ఇంప్లిమెంటు చేసుకొనడానికి మాకు అధికారం ఇవ్వండని అడిగితే 4 సంవత్సరాలు చెప్పగా, చెప్పగా ఈనాటికి దానిని—మేము అమలు చేసే విధానాన్ని అంగీకరించడం జరిగింది. గవర్నమెంటు ఆఫ్ ఇండియావారు అని మనవిచేస్తున్నాను. ఈమధ్య బోపాల్‌లో సంభవించిన గ్యాస్ ప్రమాదం మనకందరికీ తెలిసినదే. ఇదే గ్యాస్ మన రాష్ట్రంలో పెట్టడానికి వచ్చినప్పుడు మన రాష్ట్రంలో పెట్టడానికి వీలులేదని ధైర్యంగా గుండె నిబ్బరంగా మేము చెప్పగలిగాము. పరిశ్రమలు అవేవి ప్రజల సౌకర్యార్థం, ప్రజల యొక్క సంక్షేమానికి కాని ప్రజల ప్రాణాలు తీయడానికి కాదన్నది మా పరిపూర్ణమైన విశ్వాసం. ఏ పరిశ్రమ వచ్చినప్పటికీ పేద ప్రజలకు, కార్మికులకు, శ్రామికులకు ఇంత ఆదరణ కలిగించాలి. వారికి ఆటువంటి అభ్యుదయకరమైన విధానాలు అమలు చేయాలి కాని కేవలం మోసంతో కూడిన విధానంతో, డబ్బుమోద కాంక్షతో, స్వార్థపరత్వంతో దేశ ద్రోహ బుద్ధితో మాత్రం ప్రభుత్వాన్ని కాని ప్రజల సంక్షేమాన్ని కాని ద్రోపిడి చేయడం మంచిది కాదన్నది నా పరిపూర్ణమైన అభిప్రాయంగా మీకు నేను సవినయంగా మనవిచేస్తున్నాను. సిక్ ఇండస్ట్రీస్ విషయం గౌరవసభ్యులందరూ మాట్లాడారు. వారు చెప్పినవన్నీ యదార్థం. వారికి మరొక కొన్ని యదార్థాలు తెలియజేస్తున్నాను. దేశంలోని వివిధ రాష్ట్రాలలో ఉన్న పరిశ్రమలకు ఏవిధమైన [illegible] ఏ విధానం గురించి ఆలోచిస్తే మనం ఉన్నంతలో ఎంత భద్రత తీసు

ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో ఆంధ్రా సిమెంటు కంపెనీ, చీరాలలో సహకార నూలుమిల్లు, గుంటూరులో భజరంగ్ జనపనారమిల్లు, డి.బి.ఆర్. మిల్లు మొదలైన కర్మాగారములను మూసి వేయుట గురించి.

కుంటున్నాము అనేది వారికి స్పష్టం కాగలదు. వెస్ట్ బెంగాల్‌లో ఉన్న ఇండస్ట్రీస్ లో 20.95 శాతం అక్కడ నష్టపడ్డాయి. మొత్తం పెట్టినటువంటి పెట్టుబడిలో 24.04 శాతం బ్లాక్ అయిపోయింది. అదేవిధంగా ఉత్తర ప్రదేశ్‌లో 9.75 శాతం మొత్తం ఇండస్ట్రీస్‌లో మూత పడ్డాయి. వారి పెట్టుబడిలో 7.73 శాతం డబ్బు బ్లాక్ అయింది. అదేవిధంగా తమిళనాడులో 7.6 శాతం, కర్నాటకలో 6.16 శాతం, గుజరాత్‌లో 9.75 శాతం ఉంటే ఈనాడు మన ఆంధ్రప్రదేశ్‌లో 6.3 శాతం మాత్రమే ఉందని సభకు నేను సవినయంగా మనవిచేస్తున్నాను. మొత్తం పెద్ద పరిశ్రమలు 697 ఉంటే మన రాష్ట్రంలో కేవలం 44 పరిశ్రమలు మాత్రమే ఈ విధంగా ఈనాడు దెబ్బతిన్నాయని మనవిచేస్తున్నాను. దేశం మొత్తంలో 3243.35 కోట్ల రూపాయలు నష్టపడితే మన ఆంధ్రప్రదేశ్‌లో 126.09 కోట్ల రూపాయలు మాత్రం సిక్ ఇండస్ట్రీస్‌లో బ్లాక్ అయిందని మనవిచేస్తున్నాను. ఇది కేవలం దేశంలో వున్నటువంటి జాడ్యంగా మనమందరం గుర్తించాలని మనవిచేస్తున్నాను. దానికి కారణం ఏమిటో తెలుసుకోవాలి. కేవలం మీరు నివారించండి, మీరు నివారించండి అని ఉంటే, వచ్చేవారికి సరైనటువంటి సౌకర్యాలు కల్పించాలి, పారిశ్రామికంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలి. కాని ప్రభుత్వం ఎప్పుడు ఈ బాధ్యత పెట్టుకోకూడదు. ప్రభుత్వం వ్యాపారం చేసే వ్యవస్థ కాదు. వచ్చే పారిశ్రామిక వేత్తలను గౌరవించి వారికి సరైనటువంటి అవకాశాలు కలిగించాలన్నదే మా ఉద్దేశమని మనవిచేస్తున్నాను. మన చట్టాలలో లోట్లు ఉన్నాయి. చట్టాలు భద్రతగా ఉంటే కాని సరైన పద్ధతులలో నడవవు—పరిశ్రమలు కాని ఇంకొకటి కాని. కేవలం చట్టాలకు లోబడి ప్రవర్తించేవారే కాని చట్టాలను దిక్కరించడం అంటూ ఉండదు. అందువల్ల మన చట్టంలోనే ఏదో లోటు ఉండాలి. ఆ చట్టాన్ని మనం సవరించుకోవాలి. కేవలం శ్రామికులు, కార్మికులు అని ఇన్నిసార్లు చెప్పుకొంటున్నాము, పేదరికం నిర్మూలించాలని అనుకొంటున్నాము కాని స్వాతంత్ర్యం వచ్చి 42 సంవత్సరాలు అయినా పేదరికం నిర్మూలన కాలేదు. శ్రామికులకు, కార్మికులకు పూర్తిగా సంక్షేమం కలగలేదు. అంటే పాలకవర్గం పరంగా ఏవిధమైన నిర్లక్ష్యం జరిగిందో మీకు మనవిచేస్తున్నాను. ఇది పూర్తిగా రాష్ట్రాల బాధ్యత మాత్రం కాదు. కేవలం కేంద్ర ప్రభుత్వం కంకదెంటు లిస్టులో పరిశ్రమలు పెట్టే వారు పెత్తనం పహిసూత్ ఎక్కడికక్కడ ఈ రాష్ట్ర ప్రభుత్వాలకు ఇటువంటి చెడుపేరు తెచ్చే విధానాన్ని అమలు చేసే బాధ్యతను మాకు అందజేస్తున్నది కాని రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత ఉంది, అసెంబ్లీలో అడుగుతారు, ప్రభుత్వం సమాధానం చెప్పాలి. కనుక వారికి అధికారాలు ఇద్దాము. ఈవిధమైనటువంటి సిక్ ఇండస్ట్రీస్‌ను అదుపుచేసేటువంటి అధికారం వారికి ఇద్దాము అనే విధానం ఇంతవరకు జరుగలేదని మీకు మనవిచేస్తున్నాను. ఈనాడు పరిశ్రమల పంగతి గౌరవనీయులైన పెద్దలందరు మనవిచేసారు. మా విధానం మేము 4 సంవత్సరాల క్రితమే చెప్పాము. పాడింది పాడరా పాసువళ్ల దాసరా అని పదేపదే చెప్పను. కార్మి

21 మార్చి 1969

స్వల్పకాలిక చర్చ:
ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో ఆంధ్రా నిమెంటు కంపెనీ, బీరాలలో సహకార నూలుమిల్లు, గుంటూరులో భజరంగ్ జనపనారమిల్లు, డి బి ఆర్ మిల్లు మొదలైన కర్మాగారములను మూసి వేయుట గురించి.

కులు కావాలని అంటే ఇస్తామన్నా, వాటిని ఆదీనం చేసుకోమని, పరిశ్రమలు నిర్వహించమని వారికి చెప్పడం జరిగింది. కొంత డబ్బు ఇస్తామని అన్నా, రాబోతీలు ఇస్తామని అన్నాము. ఏవిధంగా కూడా అది అమలు జరగకపోవడం దురదృష్టకరమైన విధానం అని మీకు నేను సవినయంగా మనవిచేస్తున్నాను. కనుక ఎర్కార్సు కోఆపరేటివ్స్ రావాలి. మనం చట్టాలను మార్చుకోవాలి. మేనేజిమెంటులో వర్కర్సుకు పూర్తిగా భాగం ఇవ్వాలి. ఎందుకు పరిశ్రమ నష్టపడింది వారికి తెలియాలి. ఎంత లాభం వచ్చింది వారికి తెలియాలి. ఆ లాభంలో వీరికి కూడా భాగస్వామ్యం కావాలి. ఈనాడు కేవలం డబ్బే స్టెట్టుబడి కాదు. శ్రమ కూడా అతి ముఖ్యమైనటువంటి స్టెట్టుబడి అని మనవిచేస్తున్నాను. ఈనాడు పారిశ్రామిక విధానంలో ప్రపంచం శ్రమకే ఎక్కువ విలువనిచ్చింది కాని డబ్బుకు కాదు. కాలదోషం పట్టినటువంటి ఈ తప్పుడు ఎథానం అవలంభించడం మన దురదృష్టం అని మనవిచేస్తున్నాను. ఈనాడు పరిశ్రమలు స్థాపించిన వారందరు కోట్లకు పడగలెత్తినవారు. మన రాష్ట్రాన్ని ఇతర రాష్ట్రాలనుంచి వచ్చి ఉద్ధరించిన మహానుభావులని మీకు మనవిచేస్తున్నాను. భజరంగ జూటుమిల్లు మేనేజిమెంటు వారు ఎవరు? ఈనాడు సర్‌సిల్కు మేనేజిమెంటువారు ఎవరు? ఈనాడు వారు మన రాష్ట్రవాసులా? వారు ఎందుకు వచ్చారు? ఈడబ్బు వారు సద్వినియోగం చేసారా? లేకపోతే వారు ఇతర రాష్ట్రాలలోని వేరే పరిశ్రమలకు తరలించుకొని వెళ్లారా? ఈనాడు అయినా కళ్ళు తెరవాలని మనవిచేస్తున్నాను.

సా. 6-30 కేవలం సవతి తల్లి ప్రేమతో వచ్చి, శ్రామికుల రక్తం ప్రాగి ఈనాడు సొట్టలు పెంచుకొని, వారి వారి రాష్ట్రాలలో పెద్ద మనుషులుగా చెలామణి అవుతూ, ఈనాడు ప్రభుత్వ వ్యవస్థలో ఏలుకుబడి సంపాదించుకొంటూ, ఎన్నో రకాలయిన తప్పుడు విధానాలతో, అక్రమ పద్ధతులతో, దేశాన్ని కొల్లగొట్టే మహానుభావులు అంతమయినప్పుడు గానీ, ఈ పారిశ్రామిక విధానం పూర్తిగా జయప్రదం కాదని సవినయంగా మనవి చేస్తున్నాను. కాబట్టి ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం ఉన్న పరిధిలో సరయినటువంటి, సమగ్రమయిన కార్మిక చట్టం తేవాలన్నదే ఈనాడు ఉద్దేశ్యంగా – కాలం కనుక ఉంటే – వ్యవధి ఉంటే – ఈ సమావేశాల లోనే, కార్మిక చట్టాన్ని తేవాలన్న అభిప్రాయం ప్రభుత్వానికి ఉంది. మేనేజ్‌మెంట్‌లో కార్మికులకు గానీ, శ్రామికులకు గానీ భాగం ఉండాలి. ఎకౌంట్సు సరిగా నిర్వహించబడుతున్నాయా, సరిగా ఖర్చు పెడుతున్నదా ఇవన్నీ చూడాలి కానీ కేవలం ఈనాడు మూత పడుతున్నది. మూత పడుతున్నది అంటే మిరి అవే కట్టాలు – అదే అమలు పద్ధతి – అదే పెత్తనం ఉంటే మాత్రం ఏ దేశం బాగుపడదూ అని మాత్రం నేను స్పష్టం చేస్తున్నాను. నిజంగా వారిని మించి చేస్తున్నాము. ప్రభుత్వ పరంగా ఇవన్నీ చర్యలు తీసుకున్నాము. మీరు ఏమయినా సలహా చెప్పండి. వింటాము. మీరు ఏమి చేయమంటారు? కేవలం రాష్ట్ర ప్రభుత్వాలను తిట్టిపోస్తూనే తప్పుదారి పట్టించడం గవర్నమెంట్ ఆఫ్ ఇండియాది.

ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో ఆంధ్రా సిమెంటు కంపెనీ, చీరాలతో సహకార నూలుమిల్లు, గుంటూరుతో బజరంగ్ జనపనారమిల్లు, డిబిఆర్ మిల్లు మొదలైన కర్మాగారములను నడిపి వేయుట గురించి

మరి కొంతమంది పెద్దమనుష్యులు ఉపన్యాసాలు చెప్పారు. మీరే చెయ్యండి. నాకు ఇవ్వకపోతే మా దగ్గరకు రండి, మేము ఇస్తాము అన్నారు. ఇక ఈ ప్రభుత్వాలు ఎందుకు? మొత్తం పెత్తనం వారే పుచ్చుకోవచ్చు. ఈ నిధులైన విధానంతో రాజ్యాంగ పద్ధతులన్నీ భ్రష్టపరచి, ఈనాడు రాష్ట్ర ప్రభుత్వాన్ని చేతగాని దద్దమ్మలుగా తయారు చేయడం చాలా దురదృష్టకరమయిన విషయం అని నివేదన చేస్తున్నాను. ప్రతి విషయంలో కూడా సరయినటువంటి అధికారులపరమైన, అసధికారుల పరమైనటువంటి ఎన్నో శాఖలు ఏర్పాటు చేశారు. ప్రతిదీ కూడా సరయిన పద్ధతిలో నిర్వహించాలి. పూర్తిగా ఆ పద్ధతిలో నిర్వహించబడకపోవచ్చు. ఎక్కడికక్కడ తప్పు కొని వెళ్లిపోవడం జరుగుతోంది. వారి డబ్బు ఏమీ లేదని అన్నారు, మీకు మనవి చేస్తున్నాను. ఇప్పుడే గౌరవ సభ్యులు తెలియజేశారు. పూర్తిగా ప్రభుత్వం ఇచ్చే దానిలో కొంత మిగుల్చుకొని, అదే లాభం అనుకొని సొమ్ములు పెంచుకొనేటటువంటి మహానుభావులు కూడా ఉన్నారు. ప్రభుత్వ పరంగా మనం చేయాలంటే తనకు తెలుసు ఇప్పుడే ఉత్తరం వ్రాయబోతున్నాను – సరయిన సమయంలో ఇది వచ్చింది. ఉత్తరం వ్రాస్తున్నాను, పంపబోతున్నాను. దేని గురించి? గోదావరి ఫెర్టిలైజర్స్ విషయంలో ఇంకొక సమస్య ఏర్పడుతోంది, సిక్ ఇండస్ట్రీగా మారబోతుందని ముందే తెలియజేస్తున్నాను. చేయగలిగింది చేస్తున్నాము. ఈనాడు సుమారుగా గౌరవ సభ్యులందరికి తెలుసు – 120 కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టిన సంస్థ. ఇప్పటికి 25 శాతం దానిలో షేర్లు ఉన్నాయి. గవర్నమెంటుకు 26 శాతం ఉంది. మిగిలిన ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు 49 శాతం ఉంది. కేవలం ఒక్క సల్ఫాలిక్ యాసిడ్, అమ్మోనియా, రైతులకు, రైతుల సంక్షేమ విధానానికి, వారికి ఎరువులు అందించడానికి ఏర్పాటయిన సంస్థ – నడిపినరుసులు లేక మూతపడబోతున్నది. అంటే ఎంతయినా దురదృష్టకరం. ఈ పద్ధతిని మరి ఈ భారత ప్రభుత్వం అవలంభిస్తుంటే ఒకసారి మీ అందరికి గుర్తు చేస్తున్నాను. ఇప్పుడు సంస్థ మాత్రమే కాదు. మరి కేవలం రైతుకు సంబంధించినది. దీనినైనా ఆలోచించి, ఏ ఎంత సరుకులు కావాలో, వాటిని అయినా తెచ్చుకొనే అనుమతి ఇవ్వలేదు. మరి ఈ అనుమతి ఇవ్వకుండా, కేవలం మూత పడడానికి దారితీస్తే రాష్ట్ర ప్రభుత్వాన్ని బాధ్యతగా, ప్రతిదానికి సమాధానం చెప్పే వ్యవస్థగా తయారు చేస్తుంటే – ఈనాడు మనం మార్చుకోలేనటువంటి, కాంగ్రెస్ పట్టిన బ్రిటిష్ నిరంకుశత్వ, నియంతృత్వ, వలస విధానమే – చూస్తాలే – దీనికి కారణం అని ముగిస్తున్నాను. కాబట్టి జాతీయపరమైన మార్పు రావాలి. దిస్పాచ్‌లో పోవాలి. ప్రజలకు విలువ రావాలి. మనం చెప్పే కొన్నట్లుగా పూర్తిగా కాకపోయినా ఆ విలువ పోవాలి స్వార్థపరత్వం నశించాలి. అప్పుడు గాని మనం అనుకొన్నటువంటి రాజ్యం సుస్థిరంగా నిలబడదు. చిత్తశుద్ధితో పని చేయాలి. కేవలం ఈనాడు ఏదో చెబుతున్నామని కాదు. మీతో ఎవరయినా ముందుకు వస్తే దయచేయండి. మీకు పూర్తి పెత్తనం ఇస్తాం. మీరు ఇండస్ట్రీస్ తెరిపించండి. మీరున్నడిగారు.

స్వల్పకాలిక చర్చ:
ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో ఆంధ్రా సిమెంటు కంపెనీ, చీరాలలో సహకార నూలుమిల్లు, గుంటూరులో భజరంగ్ జనపనారమిల్లు, డి.బి ఆర్. మిల్లు మొదలైన కర్మాగారములను మూసి వేయుట గురించి.

మీరు ఇవ్వండి సభకు, మీకు నేను పూర్తిగా పైత్తనంతో ఇస్తాను. కాబట్టి పూర్తిగా ఈ నిధమయిన విధానాలను కూడా మనం అనుకొని చేయాలే తప్ప కేవలం ప్రభుత్వాన్ని తప్పు పట్టనక్కర్లేదు. ప్రభుత్వం యొక్క అశక్తతను మీకు నేను మనవి చేస్తున్నాను. మరి ఈ చట్టాలకు లోబడి, చట్టాలకు దాసోహం అయ్యి, నిరంకుశత్వ పరిపాలనను, ఈనాడు ఈ మా స్వేచ్ఛ, స్వతంత్రాన్ని అన్నిటిని పోగొట్టుకొన్నామని వారికి తెలియజేస్తూ సవినయంగా మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులు ఇచ్చిన సూచనల ప్రకారం ఎవరయినా సరే కో ఆపరేటివ్ పరిధిలో, కార్మికులు గానీ, ఎవరు గానీ, నిర్మాణాత్మకమైన సూచనలు ఇచ్చినట్లయితే తప్పకుండా ఇండస్ట్రీస్ అన్నీ కూడా — తిరిగి, తిరిగి చెబుతున్నాను ఏవిధమయిన రాయితీలు కావాలంటే — ఏమాత్రం పెట్టుబడి ఆశించకుండా — పరిశ్రమలు వారికి అప్పచెప్పడం జరుగుతుంది. మీరే నిర్వహించండి. శ్రామికుల పట్ల మీకు గౌరవం ఉందని మేము అంగీకరించడానికి ఏమాత్రం కూడా ఆభ్యంతరం లేదని ఈ సందర్భంగా అందరికి సవినయంగా మనవి చేస్తున్నాను.

కేంద్ర ప్రభుత్వం వారు కొన్ని సంస్థలను ఏర్పరచారు. బ్యూరో ఆఫ్ ఇండస్ట్రియల్ ఫైనాన్స్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ — ఈ సంస్థ ఏర్పరచారు కాని అది ఏమి చేస్తున్నదో తెలియదు. ఈ చెప్పిన పరిశ్రమలన్నీ కూడా వారికి నివేదించడం జరిగింది. ఇంతవరకూ దానికి సరయిన నిర్ణయాలు కానీ, సరయినటువంటి వర్ధతి గానీ, సరయిన జాగ్రత్త విధానాలు కానీ తీసుకోలేదని ఈ సందర్భంగా మనవి చేయడానికి నేను ఎంతో బాధపడుతున్నాను. అదే విధంగా ఇండస్ట్రియల్ రీకన్‌స్ట్రక్షన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఐ. ఆర్. బి. ఐ) కూడా ఏర్పాటు చేయబడింది. దానికి మరి కొన్ని కూడా అప్పగించడం జరిగింది. ఇన్ని సంవత్సరాల నుంచీ కూడా కేవలం బుట్ట దాఖలాగా ఎప్పుడో వారికి విశ్రాంతి, విరామంలో ఉన్నప్పుడు చూడడం తప్ప ఈనాడు కార్మికులు, శ్రామికులు చస్తున్నారే, ఈవిధమయిన బాధలు పడుతున్నారే — అన్నటు వంటి జాలి ఏమాత్రం లేకుండా, అనుకొన్న పరిధిలో వారి నిర్ణయం ఏమిటో తెలియ జరచకుండా, ఈ రాష్ట్ర ప్రభుత్వాలను అయోమయ స్థితిలో ఉంచుతున్నారని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించవలసిన ఈ బాధ్యతలన్నీ కూడ ఉమ్మడి జాబితాలో చేర్చడం. వారి పైత్తనం ఉంది కాబట్టి మేమే అధికారాలు నిర్వహించాలి. కేవలం రాష్ట్ర ప్రభుత్వాలంటే తోలుబొమ్మలుగా, ఆటబొమ్మలుగా చేయాలనుకోవడం దురదృష్టకరం. ప్రజాస్వామిక విధానం. కానీ రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ప్రజా ప్రాతినిధ్యం నుంచి వచ్చినవే—వారి మేలు వారినే చూసుకోనివ్వండి అన్న బాధ్యత అప్పగించడం జరగలేదని సవినయంగ మనవి చేస్తున్నాను. ఈనాడు ఉన్న విధానానికి ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధిని మరొకసారి వారందరికి తెలియజేస్తూ, ఈవాడు మీరు ఇచ్చిన సూచనలను పూర్తిగా ఆమోదించడం జరుగుతాయని నేను వ్యక్తిశేకించడం లేదని మనవి చేస్తున్నాను. పరిశ్రమలు కుంటువడితే ప్రభుత్వానిది, మన అందరిది — కాబట్టి ఈ విధంగా మీరు చెప్పింది. మరొకటి గాని మా బాధ్యత లేదని నేనుఅనను. బాధ్యత

**ల్పకాలిక చర్చ:**
**ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో ఆంధ్రా నిమెంటు కంపెనీ, చీరాలలో సహకార నూలుమిల్లు, గుంటూరులో భజరంగ్ జనపనారమిల్లు, డి.బి.ఆర్. మిల్లు మొదలైన కర్మాగారములను మూసి వేయుట గురించి.**

పూర్తిగా ప్రభుత్వానిదే కాబట్టి మా అసక్తతను మాత్రమే మీకు తెలియజేస్తున్నాను. ఉన్నంతలో ఏ విధంగా పొల్యూషన్ కంట్రోల్ గాని – మీకు మనవి చేస్తాను ఇది వరకే – ఆ గ్యాస్ ఇండస్ట్రీ ఆంధ్ర ప్రదేశ్‌కు వస్తే – చంపారు వాయనా భోపాల్‌లో ఉన్న లెక్క ప్రకారం 3500 మందిని. మేము కొంచెం జనాభానే – తక్కువ జనాభాగా ఉన్న రాష్ట్రం – మమ్మల్ని ఎందుకు చంపుతారని కూడా చెప్పడం జరిగింది. రానక్కరలేదని మేము నిష్కర్షగా చెప్పడం జరిగిందని ఈ సందర్భంలో మనవి చేస్తున్నాను. ఇదే రకంగా అన్ని రకాలయిన చర్యలూ తీసుకోవడం జరిగింది. ఈనాడు ఎన్నో ఇండస్ట్రీస్ పొల్యూట్ చేస్తున్న టువంటి కాలువలలో నీళ్ళు గొడ్లు కూడా త్రాగడం లేదు. పేపర్ మిల్స్ ద్వారా వచ్చే అపు లియన్స్, కెమికల్ ఇండస్ట్రీస్ వల్ల వచ్చే ఆపుల్యుషన్స్ – ఈనాడు మనం చెప్పాలంటే పరిస్థితి దుర్భలంగా తయారయింది. ఈనాడు మనం పీలుస్తున్న గాలి, తాగే నీరు స్వచ్ఛం కాదు. ఈ విధమయిన పద్ధతులలో మనం గడపగలుగుతున్నామంటే, డబ్బు ఏవిధమయిన ప్రాబల్యం ఇస్తున్నదో, అధికారం ఇస్తున్నదో, ఘనత ఇస్తున్నదో మనం గుర్తుచేసుకోవాలి. పరిశ్రమలంటే సామాజిక సంక్షేమానికి కానీ, డబ్బు సంపాదన కాదు. దేశాన్ని తాకట్టు పెట్టడానికి కాదు. శ్రామికుల కార్మికుల నెత్తురు త్రాగడం కాదని మాత్రం పూర్తిగా ప్రభుత్వం యొక్క అభిప్రాయాన్ని తమకు మనవి చేస్తూ, వారు ఇచ్చిన సూచనలన్నీ పూర్తిగా నేను తీసుకోవడం జరుగుతుందని చెబుతున్నాను. సరయిన బిల్లును లేబర్, వర్కర్స్‌కు సంబంధించి మేము ప్రవేశపెట్టబోతున్నాము. ఏమయినా సూచనలు చెప్పండి. ఎవరయినా సరే అత్యధికమంగా యాజమాన్య వర్గం, ఈనాడు ఎవరికీ చెప్పడం లేదు– తాళాలు వేసుకొని వెళ్లిపోతున్నారు బాధ్యత లేకుండా. ఏ విధమయిన తప్పుడు పద్ధతులు దేశాన్ని అనుసరించే పద్ధతులు ఇకముందు జరగకుండా కట్టుదిట్టం చేసే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందని వారికి సవినయంగా మనవి చేస్తూ, ఈనాడు మీ ఆలోచనలూ, మీ అభిప్రాయాలూ, మీ అనుభవాలూ అన్నీ కూడా ప్రభుత్వానికి దోహదకారులు కావాలని పూర్తిగా సరయిన విధానంలో శ్రామిక సంక్షేమం జరగాలనీ నేను హృదయపూర్వకంగా కోరుకుంటూ, మీ అందరికీ హార్దిక హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను. 6-40

శ్రీ పి. వెంకటపతి :– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు గంభీరమైన ఉపన్యాసం ఇచ్చారు. చాలా ఆనందంగా చెప్పారు, చాలా చెప్పారు, చాలా బాగా చెప్పారు కాని ఏమి చెప్పారన్నది మాత్రం వాకు అర్థం కాలేదు. దీనిలో వ్యంగ్యంలేదు. ఏ ఒక్క అంశాన్ని గురించి ఏ ఒక్క కమిట్‌మెంట్ లేకుండా గంభీరంగా మమ్మల్ని అలరింపజేశారు, కాని మేము బయటకు వెడితే మాత్రం కార్మికులు మమ్మల్ని తంతారు. ముఖ్యమంత్రిగారు ఈ రోజు ఈ చర్చలో పాల్గొనేటందుకు వచ్చి నందుకు సంతోషం. వారు ఓపిగ్గా కూర్చుని మేము చెప్పినది విన్నందుకు వారిని అభినందిస్తున్నాను. కాని వారు ఈ విషయంలో ఏదో చెబుతారని ఆశించాము. మేమే కాదు ఆ,

స్వల్పకాలిక చర్చ
ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో ఆంధ్రా నిమెంటు కంపెనీ, బీరాలలో సుమారు నూలుమిల్లు, గుంటూరులో భుజదండ్ జనపనారమిల్లు, డి.బి.ఆర్. మిల్లు మొదలైన కర్మాగారములను మూసి వేయుట గురించి

బయట ప్రజలు కూడా ఆశిస్తారు. కాని వారు ఫలానా ఫ్యాక్టరీ తెరిపిస్తామని గాని, ఫలానాది పని చేయిస్తామని కాని ఏమీ చెప్పలేదు. కనుక మాకు అర్థం అయ్యేటట్లు ఒక్క మాట చెబుతారని ఆశిస్తున్నాను.

శ్రీ పి. రామచంద్రారెడ్డి :– అధ్యక్షా, చాలా సంతోషం. ముఖ్యమంత్రిగారు హౌస్‌లో వుండి సమాధానం యిచ్చారు. ఇమోషనల్ స్పీచ్ ఏ మంత్రి చేసినా మంచిదే కాని ముఖ్యమంత్రిగారు ఇమోషనల్ స్పీచ్ చేయడం మంచిది కాదు. వారి డిపార్ట్‌మెంట్‌కు ఇన్ఫార్మల్ కన్సల్టేటివ్ కమిటీ వేశారు. ఒకసారి మీటింగుకు పిలిచారు. తర్వాత పిలవలేదు. అది సమీక్షిస్తే మేము సలహాలు ఇస్తాం. ఆ కమిటీని వేయండి. ఈ హౌస్‌లో ఇండస్ట్రీస్‌ను ఎలా రివైవ్ చేయాలనేది విపులంగా చెప్పటానికి వీల్లుండదు. ఆకమిటీ సమావేశంలో మాట్లాడుకోవచ్చు. మేము మీకు సహకరిస్తాము మార్గాలు చూపిస్తాము. వున్నని క్లోజు చేస్తామనే అర్థం వచ్చేటట్లు కాలుష్యం, గాలి ఇంటు ఏవో చెప్పారు. అట్లా కాకుండా ప్రివెన్షన్‌కు మార్గాలున్నాయి, పిక్ యూనిట్స్ రివైవ్ కావాలి, ఐ.డి.బి.ఐ. లోన్ ఇస్తుంది, ఐ.డి.సి. వారు సహాయం చేస్తారు. కమిటి వేయండి, మేము సహకరించి సలహాలు ఇస్తాం. వాటిని పాటించండి.

శ్రీ ఎన్. టి. రామారావు :– అందే మనవిచేశారు. మీరు అభ్యంతరం లేదు. కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుంది. ప్రభుత్వం తరఫున్నట్టిన బిల్లు కూడా వారి ముందు వుంచడం జరుగుతుంది. ప్రజా సంక్షేమానికి ఉపయోగపడే సూచనలు స్వీకరించడం, వాటిని అవలంభించడం జరుగుతుంది. మీ సూచనను గౌరవపూర్వకంగా ఆమోదిస్తూ కన్సల్టేటివ్ కమిటీ వేసి వారిలో చర్చిస్తామని మన్నవి చేస్తున్నాను.

శ్రీ నాయని నరసింహారెడ్డి :– గాలిలో స్వచ్ఛత లేదు, నీటిలో స్వచ్ఛత లేదు అంటూ స్వచ్ఛత లేని విధంగా ముఖ్యమంత్రిగారు మాట్లాడారు. కేంద్రం మీద ప్రజాస్వామ్యబద్ధంగా ఎటాక్ చేశారు. మేము కూడా కేంద్రానికి వ్యతిరేకమే కనుక అందుకు మేము సంతోషిస్తున్నాం. మూత పడిన ఇండస్ట్రీస్‌ను రివైవ్ చేసే వాటిలో ఒక్క ఇండస్ట్రీ పేరు వారు చెప్పలేదు. ఇండస్ట్రీస్ యొక్క మేనేజిమెంట్ వారిని పిలిచి మాట్లాడితే చాలా ఇండస్ట్రీస్ రివైవ్ అవుతాయి. ముఖ్యమంత్రిగారు ఈ రాష్ట్రానికి హెడ్. వారు స్వయంగా పిలిస్తే వారు తప్పకుండా వస్తారు. వీరు చెప్పింది వారు వినకపోతే పోలీసు ప్రొటెక్షన్ తీసేయండి. రెండు రోజుల్లో మీ దగ్గరకు మళ్ళీ వస్తారు. కేంద్రప్రభుత్వ బాధ్యతలవి తప్పుకోకండి. మూత పడిన ఇండస్ట్రీస్ యొక్క యాజమాన్యాన్ని వారం రోజుల్లోగా పిలిపించి ముఖ్యమంత్రిగారు మాట్లాడితే చాలా ఇండస్ట్రీస్ ఓపెన్ అవుతాయి. దయచేసి ముఖ్యమంత్రి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్యలో తీసుకురాకుండా ఈ ఇండస్ట్రీస్‌ను రివైవ్ చేయటానికి పూనుకోవాలని

శ్రీ యన్. టి. రామారావు :– నేను ముందే మనవిచేశాను సిక్ ఇండస్ట్రీస్ విషయంలో ఇండస్ట్రియల్ రీకన్‌స్ట్రక్షన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్ణయం తీసుకోవలసివుంది. వారు చేయవలసిందే గాని మేము చెయ్యటానికి వీలులేదు. They are in the concurrent list. Whatever the State Governments to do, we have to get the prior approval of the Government of India and their institutions. So, we are waiting for it from time to time. మీకు సంబంధించి కన్సల్టేటివ్ కమిటీ వేస్తానన్నాను. దానిలో మీ అభిప్రాయాలు చెప్పండి. వాటిని ఆచరించటానికి అభ్యంతరం లేదు. తమ సలహాలు తప్పనిసరిగా అందుబాటులో వుండవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎమ్. రామకృష్ణారావు:– ఎ. పి. కార్బైడ్స్‌లోని కార్మికులలో 50 పర్సంటేజ్ వర్కర్స్ తాము తీసుకుని నడిపించుకుంటామని వారు ఇచ్చారు. దాని విషయంలో ఏమి చర్యలు తీసుకుంటున్నారు.

శ్రీ ఎన్. టి. రామారావు :– ప్రతి శ్రామికునికి గాని, కార్మికునికి గాని పారిశ్రామిక వ్యవస్థలో భాగస్వామ్యం కలిగించాలి. దీనికి సంబంధించి చట్టం తీసుకు వస్తున్నాము. ఆ చట్టం మీ అందరి ముందుకు వస్తుంది. కన్సల్టేటివ్ కమిటీలో మీరిచ్చే సూచనలన్నింటిని గమనించడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :– కార్బైడ్స్ విషయంలో మేము నడిపించుకుంటామని కార్మికులు ముందుకు వచ్చారు కదా, వారికి కావలసిన సహాయం ప్రభుత్వం చేయవచ్చు, మీరెందుకు చర్య తీసుకోరు?

శ్రీ ఎన్. టి. రామారావు :– మీరు బాధ్యత వహించి ఏ ఫ్యాక్టరీలో కార్మికులు నడిపిస్తామని వస్తారో చెప్పండి...మీ సూచనలతో నేను ఏకీభవిస్తాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :– నేను బాధ్యత వహించడం ఏమిటండి?

శ్రీ ఎన్. టి. రామారావు :– మీరు అనుభవజ్ఞులు, రాజకీయ ప్రముఖులు. మీ అభిప్రాయం తెలుపవలసిందని సవినయంగా మనవి చేసుకుంటున్నాను.

శ్రీ కె. బాపిరాజు :– ముఖ్యమంత్రిగారి ఎనర్జీ గురించి నేను డవుట్‌చేయను గాని వారి డైరెక్షన్‌లోనే కొన్ని తప్పులు వున్నాయి. మన రాష్ట్రంలో మేజర్ గాని,స్మాల్ గాని మొత్తం ఎన్ని ఇండస్ట్రీస్ మూత పడి వున్నాయి, ఎందుకు మూత వడ్డాయి, అందువల్ల ఎంతమంది కార్మికులు నిరుద్యోగులు అయ్యారు, గవర్నమెంటు ఏ విధమైన చర్యలు తీసుకుంటే ఆ ఫ్యాక్టరీలు నడుస్తాయి, వీటికి సమాధానం చెప్పండి, ఒక సంవత్సరంలోగా చెప్పండి అని మూడు సంవత్సరాల క్రితం అప్పటి లేబర్ మినిస్టరు గారిని అడిగాము. ఇప్పటివరకూ సమాధానం రాలేదు. ఇప్పుడైనా ఈ మంత్రిగారు సమాధానం చెప్పండి.

శ్రీ ఎన్. టి. రామారావు :– అధ్యక్షా, వారికి యిందాక మనవి చేశాను. మేజర్ ఇండస్ట్రీస్ మొత్తం దేశములో 697 మూతపడితే మన రాష్ట్రంలో 44 అని తెలియజేశాను. సుమారు 3,243 కోట్ల రూపాయలు దేశవ్యాపితంగా ధనం –అక్కడ బ్లాక్ అయితే మనరాష్ట్రములో రు 126 కోట్లు అని చెప్పాను. అదే విధంగా చిన్న పరిశ్రమల విషయములో–దేశములో 1,37,388 పరిశ్రమలు మూత పడితే యీ రోజు మన రాష్ట్రములో 13,004 పరిశ్రమలు అని తెలియజేశాను. కాగా వివరాల ప్రసక్తి కాదు, ఎన్ని అయినా నష్టమే, ఒకటి అయినా నష్టమే. కాబట్టి మన యొక్క దృక్పథం అంతా కూడా–యీ నష్టపడే పరిశ్రమలను ఏ విధంగా ముందుకు లేవనెత్తాలి, ఏ విధంగా నడపాలి అనే భావంతో యీనాటి యీ సమావేశం ఏర్పడిందని నేను అర్థం చేసుకున్నాను. గౌరవ సభ్యులు సూచనలు యిస్తే వాటిని లు. చ. తప్పకుండా పరిశీలించడం, మీ అనుభవాన్ని మా చేతకు ఊతగా తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

Mr. Deputy Speaker :- The House is adjourned to meet again at 8-30 A.M. on 23-3-1989.

(The House then adjourned at 6-53 P.M. to meet at 8-30 A.M. on Thursday, the 23rd March 1989.)